TELUGU

Volume One

# THE VOICE OF TRUTH
# సత్యవాణి
# INTERNATIONAL


యేసును గూర్చి చెప్పగలమా?
పేజీ - ౨

మారు మనస్సు కఠినమైన ఆజ్ఞా?
పేజీ - 32

మట్టి మాట్లాడ గలిగితే..?
పేజీ - 58

స్త్రీ యొక్క విలువ
పేజీ - 75

శిశువు యొక్క సొగసు
పేజీ - 77






వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్
పోస్టు బాక్సు నెం. - 80, కాకినాడ, ఆం.ప్ర. - 533 001.

# THE VOICE OF TRUTH INTERNATIONAL

## A WORD...

Centuries ago God placed the stamp of His wisdom on the written word when He carved the Law on the tables of stone with His own finger. Time and time again He confirmed His judgment by commanding the prophets to speak and to write the words He gave them.

Obviously, men profit by being able to read, study, and meditate upon the revealed Mind of God in the form of the Bible, His written word.

We live on an age of marvels. No longer are we limited to a few scrolls, containing a small part of God's revelation. We are blessed with an abundance of " the printed page" ,during a time when computers, scanners, laser printers, and off-set printing make it possible for the message to be spread easily and inexpensively throughout the world. How thankful we are to be a part of this age, and to be able to devote our time and energies to supporting His truth.

It is our prayer that the pages of **THE VOICE OF TRUTH INTERNATIONAL** may prove to be a blessing of encouragement and Instruction to all who read it, both here in the U.S.A. and overseas, May God help us to be true to the commitment to uphold His name and His doctrine, exemplifying always the Spirit of Christ. Amen.

Sister magazines for which **The voice of Truth International** will serve as a feeder:

**The Bible Teacher,** English, New Delhi, India
**The Word of Truth,** Telugu, Kakinada, India
**The Way of Truth,** Tamil, Bangalore, India
**The Voice of Truth,** Tamil, Erode, India
**The Bible Truth,** Malayalam, Trivandrum, India
**The Voice Truth,** Angami Naga, Nagaland, India
**The Voice Truth,** English,Colombo, Sri Lanka
**The Voice Truth,** B. Indonesian, Jakarta, Indonesia
**The Evangelist,** English, Singapore for Sarawak


## STAFF:

Editor-In-Chief : **J.C. Choate**
Managing Editor : **Byron Nichols**
Layout Editor : **Betty Burton Choate**
Art Consultant : **Steven B. Choate**
Computer Consultant : **Bradley S. Choate**

## WRITERS:

George Akpabli
O.P. Baird
Leon Barnes
Wayne Barrier
Roy Beasley
Tom Blake
T. Pierce Brown
Ron Bryant
David Chadwell
Frank Chesser
Betty Burton Choate
Willard Collins
Sunny David
Hans Dederscheck
David Deffdnbaugh
Clarence Deloach,Jr.
Boddy G. Dockery
Garell L. Forehand
R. Gnanasundaram
Gary C. Hampton
Ray Hawk
Gordon Hogan
Wayne Jackson
Ancil Jenkins
Jerry Jenkins
Jimmy Jividen
Dayton Keesee
Tom Kelton
Dalton Key
Connie Lee Krute
Mack Lyon
Cecil May, Jr.
Bill Mcfarland
Hollis Miller
Tim Nichols
Don L. Norwood
Basil Overton
Frances Parr
Max Patterson
Harvey Porter
G.F. Raines
Rod Rutherford
Ken Tyler
Don L. Walker
steveWilliams
William Woodson

**The Voice of Truth International** is published by churches of Christ, under the non-profit **World Evangelism Foundation,** P.O.Box72, Winona, MS 38967, U.S.A.;Telephone(601) 283-1192; Fax: (601) 283-1192.

వాయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

*Telugu Edition*

*Managing Editor :* **Joshua Gootam**

P.O. Box - 80, **Kakinda**

A.P. - 533 001, India.


Requests for articles on particular subjects will be considered. Comments and suggestions regarding the content and appearance of the magazine will be appreciated. Our goal is to strive for excellence.

## విషయసూచిక

### దేవుడు


| | |
|---|---|
| యేసును గూర్చి ఖచ్చితంగా చెప్పగలమా? | 9 |
| యేసుక్రీస్తు దేవుని కుమారుడు | 11 |
| క్రీస్తు యొక్క పూర్వపు ఉనికి | 12 |
| ఆయన మరణ పునరుత్థానముల బలము | 13 |
| **ఋజువులు** | |
| ఆకాశముల సాక్ష్యము | 15 |
| **దేవుని వాక్యము** | |
| మనకు కనబడునట్టిది | 16 |
| నమ్ముటకు గల కారణములు | 17 |
| యేసు ఆయన బైబిలు | 18 |
| 5 విధములైన బైబిలు స్టడీ | 20 |
| మంచి విత్తనము | 21 |
| యేసు లేఖనములను నమ్మెను | 23 |
| **జీవన విధానము** | |
| క్రీస్తు యొక్క ఆకర్షణ శక్తి | 24 |
| ఆయన చిత్తమును జరిగించాలి | 26 |
| యేసు సిలువ | 27 |
| విశ్వాసము | 29 |
| విశ్వాసము, ప్రేమ | 30 |
| నేను పాపము చేసాను | 31 |
| మారుమనస్సు కఠినమైన ఆజ్ఞా? | 32 |
| బాప్తిస్మము యొక్క సౌందర్యము | 34 |
| ఇరుకు మార్గము | 36 |
| సత్యసంబంధులు ఎవరు? | 37 |
| కొందరే ఎందుకు రక్షింపబడ్డారు? | 38 |
| దేవుడు విధేయతను కోరుచున్నాడు | 39 |
| రక్షణ గొలుసు | 40 |
| కృపచేత రక్షింపబడుట | 41 |
| సిద్ధపరచబడిన గృహము | 43 |
| **సంఘము** | |
| పురాతన రాజమార్గము | 44 |
| విశ్వాసము | 46 |
| దేవుని సంఘపాలన పద్ధతి | 47 |
| సంఘనామములు | 48 |
| సంఘము యొక్క మొదటి ప్రేమ | 51 |
| దేవుని నాయకులెవరు? | 52 |
| సంఘప్రభుత్వము | 53 |

## క్రైస్తవ జీవితము


క్రైస్తవుడైన తండ్రి 56
హృదయము, పఠనము 57
మట్టి మాట్లాడ గలిగితే 58
క్రైస్తవులు క్రైస్తవులుగాయుంటే 59
అబద్ధ సాక్ష్యము 60
నిన్ను నీవే పరీక్షించుకో 61
సంతోషముగా యుండు 62
క్రైస్తవుడు కాక ముందు, తరువాత 63
శ్రమ వలన ఆశీర్వాదము 64
ఉన్నవాటినే వినియోగించు 65
సంతోషించువారితో సంతోషించు 66
ప్రోత్సాహం అందరికీ 67
నీవెవరి పక్షమున 69
పౌలు యొక్క ఆత్మవిశ్వాసము 71
యేసు మానేయలేదు 72
విశ్వాసుల యాజకత్వం 73


## క్రైస్తవ గృహము


స్త్రీ యొక్క విలువ 75
శిశువుయొక్క సొగసు 77
బాలుని క్రమ శిక్షణ 78
బిడ్డలు విధేయత 79


## క్రైస్తవ కృషి


మండుచున్న పొద 81
జన్మనిచ్చుటకు జన్మించాము 83
గొప్ప ఆజ్ఞ 84
సువార్తను గూర్చిన ఆసక్తి 85
దేవుని శక్తి, మానవ జ్ఞానము 86
సజీవ యాగములు 87
వాక్యపఠనము
బుద్ధిపూర్వక పాపమా? 89
దేవుని ఎందుకు ఆరాధించాలి?
యేసు ఏడ్చెను 91


## Poems & Features


Testimony 14
Do you have a Heavenly Father ? 16
Bible word Power 49
The Question 42
Puzzle on Mathews 54
Who Am I ? 55
Verse Search 80
Who Should read the Bible 92

# INTRODUCING



## The Voice Of Truth International

**J.C. Choate**

Editor - In - Chief

In 1962 my family and I went to Karachi, Pakistan to serve as missionaries. While there we became familiar with ***The Voice of America,*** listening to that Shortwave program for news from our country and also for news that was happening throughout the world.It occured to me that while that was a voice for America, why shouldn't there be a voice for Truth? We then began a monthly magazine and - you guessed it - we called it ***The Voice of Truth.***

Later, we began to broadcast the Gospel over Radio Srilanka in English and other languages, to serve India and also for several other countries in Asia and Africa. Most of the programs were given the name ***The Voice of Truth.*** We also began some magazines in India, Sri Lanka, Indonesia and in Singapore. Again, several of them continue to be published under the heading ***The Voice of Truth.***

As the years have gone by and we have seen, increasingly, the need for good Christian magazines both at home and abroad, we have decided to print a new magazine in the United States. Again we have turned to the name ***The Voice of Truth,*** but since this one will be more international than the others, it will be known as **The Voice of Truth International.**

Our purpose for the **The Voice of Truth International** is several-fold. **First,** we want to bring out a magazine of around 100 pages which will be filled with basic truths of the Bible. There will be no paid advertising to take up the space. While we may see fit to deal from time to time with various false teachings, our purpose will not be to publicly attack personalities, to give them and their opinions publicity, and to make martyrs of them. Rather, we prefer to teach God's will in such a way that when you pass the magazine on to a friend, you can do so with the full assurance that he or she will be taught the truth without the need of any apology. In other words, we will not use the magazine as a forum for debate and controversy. That is not to say there is no need for such magazines, but this will not be one of them.

**Second,** we believe that this magazine is needed here in the **India**, and it will be distributed here as widely as possible. **The Voice of Truth International** will be unique in its make-up, not a duplication of other publications.

**Third,** we hope to use this magazine as a feeder for our English magazines in other parts of the world. That is , the articles will be laid out in such a way that they can be offset directly, along with local articles and editorials. Using this method, the articles will already be typeset, proof-read, and ready to go. The content will also be carefully selected, according to the need in the countries where it is published. You might ask, "Then why not just send a supply of the magazine to those different countries?" If that were done, there would be the problem of shipping and probable duty on bulk quantities. Then, whether mailed from here or from there, individually, they would carry the U. S. A. address and indication as having been printed

n America. We feel that such literature makes a far better mpression for good if printed in individual countries where it s being used. Also, in this way, local editorials and articles can address specific needs.

**Fourth,** we will make this magazine available to World Bible School teachers to send to their English-speaking students hroughout the world. They can use it as supplementary and follow-up materials in their efforts to win their students to Christ.

Initially, we hope to print **The Voice of Truth International** at least on a quarterly basis, and then move up o a monthly publication. By not dating the magazine it will be relevant over a long period of time, but we will number the ssues so that the ones who receive them can keep up with hem and order them according to the issue number they need.

I will serve as Editor-in-Chief, and Bro.Byron Nichols, a faithful preacher of the Gospel and one of the elders of the North National Church of Christ in Springfield, Missouri, is he Magazine Editor. We will have a staff of writers who will make available to us articles on a regular basis to appear in its pages. Other writers will be added, as well as other staff positions, in time. We will welcome your comments and suggestions and your help with the circulation of this magazine.

We have dreamed about this magazine for a long time. It s now a dream come true, and the Lord willing, it will continue as a pillar and support for the Truth. We hope you will want to be a part of it, that you will help with the writing that you will contribute monetarily so we can send it to those who cannot afford it. We would like to use it as a tool for world evangelism, o supply it to local libraries, doctors'offices, and reading rooms

in general. Would you sponsor it in one or more of these places?

This magazine will be printed and circulated on a nonprofit basis. It will not be political and will not cater to the whims and wishes of man. *We believe there is one true and living God, the creator of man and woman and all things, that Jesus Christ is the only begotten Son of God, born of the virgin Mary, that He lived without sin,performed miracles,died on the cross to save man from sin, was buried and resurrected, and returned to the Father in Heaven to reign as King of Kings and Lord of lords, and that He will come one day to take His people to heaven to live there forevermore. We believe the Bible is the inerrant Word of God and completely furnishes us unto every good work, that Christ built His church, that He is the saviour of it, head of it, that He adds only the saved to it, and that one must be a faithful member of it to go to heaven. Concerning worship, the Christian life, marriage, moral purity, heaven and hell, and all other things that God would have us to do and to abstain from, we believe that these precepts are clearly stated in the Bible and that one day at the Judgment we will have to answer to God for all that we have done, or not done, based on the teaching of God's Holy Word.*

With the foregoing introduction in mind, we present to you **The Voice of Truth International**. May it be used to help teach God's Word - the Truth - to every nation, to every ethnic group, and to every person in all of the earth. This is our purpose for our writing, our publishing, and our lives. In everything, may God's will be done to the salvation of souls and to His glory forevermore.

**- J.C. Choate**
Winona, MS



# From The Associate Editor
## by
## Byron Nichols

As we begin this new magazine, perhaps my most solemn thoughts have to do with the great reponsibility that accompanies the selection of the title for the publication - **The Voice of Truth International.** What a serious undertaking it is to attempt to dispense the truth on any subject, but to try o do that with regard to **God's inspired Word, the Bible** - that is indeed a olemn endeavor! Add to that the idea of trying to do this on an international r worldwide basis, and you can see that this is not something to be taken ightly.

Some one has said, "A drop of ink may make a million think." What nore could we ask? It is our earnest intent to cause many to think - to think bout God, Jesus Christ, heaven, hell, and eternity.

Each issue of **The Voice of Truth International** will be un ashamedly evangelistic. All who are associated with this magazine are oncerned about helping folks to be saved eternally. We share the same ourden that the apostle Paul talked about in Romans 1:14-15. There he tated the responsibility that he felt in sharing the Gospel with **all people.** In he next verse he explained why he was so concerned about sharing the Gospel with them: "... *it is the power of God unto salvation...* " He makes it pparent that without the Gospel there will be no salvation.

The need for this new magazine is tremendous. Without exception, every worker involved in world evangelism that we have had opportunity to liscuss this with has wholeheartedly agreed that there is an enormous need. Not only is the need great, but the opportunities that now exist are also great. It appears that there are more people exhibiting an interest in God and he Bible than ever before. We just **must not** let these opportunities pass by. We **must** share with these millions of souls the wonderful news about Jesus Christ and His church.

I am so very proud of the excellent group of writers who have agreed, with no pay whatsoever, to share their wisdom and their knowledge of God and His inspired Word through these pages. These are people who truly care

about others. They want to make a difference in the world. I believe that they are already doing that, but I believe that they will now be able to do so to a larger extent than even they had hoped for.

Gratitude must be expressed to all who have already been a source of encouragement to us in this new undertaking. The uplifiting words, kind acts, and financial assistance have all helped to reassure us that this great effort is indeed worthwhile. This is not and can not be the project to just a few, but must be that of an ever-enlarging team of Christians conveying the love and compassion of Christ to the multitudes who desperately need to know of Him.


I have no hesitancy about asking our brethren, the church, to financially support this effort. There is absolutely no limit to what can be done through this means, but it obviously will require money for it to be accomplished. Surely those who are God's children will want to do what they can to assist in this mission effort.

To our readers who are not yet disciples of Jesus like we read about in the New Testament: We care about you, we are concerned about you, we want you to be saved from your sins and go to heaven when you die. By looking at and reading this first issue of our magazine, you are already showing that you realize the need to be thinking very seriously about eternity. In every issue we will be having articles that will help you to better understand how to become a Christian.

To our readers who are already Christians according to the teachings of the New Testament: We will be providing you with material in each issue that will help you to grow in Christ, to become a more knowledgeable student of the Bible, and to help and encourage you as you live the Christian life before others.

As you read this and each succeeding issue of **The Voice Of Truth International,** you'll become aware for the emphasis that is placed by this journal and its writers on the authority and essentiality of the Bible. The apostle Paul stated that the Word of God "... is able to build you up and give you an inheritance among all those who are sanctified " (Acts 20:32). Our motive for bringing this publication into existence is to help as many as possible to have that inheritance to which Paul referred, and that inheritance is made possible only through God's Word. Thus, an effort will always be made in these pages to direct men and women to that Word. Our fervent prayer is that you will allow His Word to direct your life.

**- Byron Nichols**



# వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

## జాషువా గూటం

### మేనేజింగ్ ఎడిటర్

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వోయిస్ ఆఫ్ ట్రూత్ ఇంటర్నేషనల్ మేగజైనును మీకు పరిచయం చేయడం నాకు చాల సంతోషముగా యున్నది.ఈ మేగజైను పలు దేశాలలో ఆయా భాషలలో ప్రచురితమవ్వ చుండగా, తెలుగు వారికి కూడా దీన్ని పరిచయం చేయడం మంచిదని తలచి దాని ప్రచురణార్ధం ప్రయత్నించడం జరిగింది. ఇంగ్లీషులో వ్రాయబడిన క్లుప్త వ్యాసములు తెలుగున కనువదించి లేఖకుల తలంపులను వ్నున్నది వ్నున్నట్లుగానే తెలియజేయబడినవి.

ఇందున్న వ్యాసములు చిన్నవిగానే మీకు కనబడినా, వాటిలో నిగూఢమైన సత్యం ఎంతో వ్నున్నది. ఆయా అంశాలపై యున్న వ్యాసములు భావగర్భితమైన గంభీర సత్యములను వెలికి తీసికొని వచ్చి చదువరుల ఆలోచన సరళికి పదును పెట్టునట్లున్నవి. వాటిని వ్రాసినవారు సత్యవాక్యము నుపదేశించుటలో నిష్ణాతులు, గొప్ప అనుభవజ్ఞులు.

ఆదిలో దేవుడు తన జ్ఞానమును రాతిపలకపై లిఖించి యిచ్చారు. తదుపరి ప్రవక్తల ద్వారా తన చిత్తాన్ని బయలుపరుస్తు వచ్చారు. వారి పలుకులు గ్రంథస్థం చేయిబడి ఇయ్యబడ్డాయి. లిఖించ బడిన దేవుని చిత్తాన్ని మానవుడు పఠించాలి, తెలిసికోవాలి, తద్వారా ఆత్మీయ లబ్ధిపొందాలని దేవుని కాంక్ష. లిఖిత పూర్వకమైన దేవుని వాక్యము ఉపదేశించుటకు, ఖండించుటకు తప్పుదిద్దుటకు నీతి యందు శిక్ష చేయుటకు ప్రయోజన కరమై యున్నది (2తిమోతి 3:16,17).

" కాబట్టి మీరు ఈసంగతులను తెలిసికొని మీరంగీకరించిన సత్యమునందు స్థిరపరచబడి యున్నను, వీటిని గూర్చి ఎల్లప్పుడును మీకు జ్ఞాపకము చేయుటకు

సిద్ధముగాయున్నాను... నేను ఈగుడారములో ఉన్నంత కాలము ఈ సంగతులను జ్ఞాపకము చేసి మిమ్మును రేపుట న్యాయమని యెంచుకొనుచున్నాను. నేను మృతిపొందిన తరువాత కూడ మీరు నిత్యము వీటిని జ్ఞాపకము చేసికొనునట్లు జాగ్రత్త చేతును" అని పేతురు వ్రాసాడు (2పేతురు 1:12-15).

కాగితం కనుగొనబడకముందు రాతి పలకల మీద, చర్మపు చుట్టల మీద వ్రాస్తూ యుండేవారు. ఆ ప్రయత్నము బహుకష్టమైనది, కాలాతీత మయ్యేది. అయినను దేవుని ప్రజలు లేఖనములయొక్క ప్రయోజనమును తెలిసికోవాలి. దేవుడు తన నోటితో పలికిన పలుకులో ఎంత శక్తి ఉన్నదో లిఖించబడిన ఆయన మాటలలో కూడా అంతే శక్తి ఉన్నది. " నామాట అగ్ని వంటిది కాదా ? బండను బద్దలుచేయు సుత్తెవంటిది కాదా?" ఇదే యెహోవా వాక్కు (యిర్మియా 23:29).

యేసు క్రీస్తు సువార్తలో శక్తి యున్నది. దానిని నమ్ము ప్రతివానిని, అతడెవరైనాసరే రక్షించుటకు అది దేవుని శక్తియై యున్నది. ఉన్నది ఉన్నట్లుగానే దేవుని వాక్యం ప్రకటించబడితే ఎంత బండ హృదయాన్నయినా అది మార్చగలదు. అందువలననే మనం లేఖనముల నతిక్రమించకూడదనే హెచ్చరిక ఈయబడింది ( I కొరింథీ 4:6 ). దేవుడు పరిశుద్ధాత్మావేశమువలన లిఖించి యిచ్చిన గ్రంథముకు మనం కలుపుటగాని దానినుండి తీసివేయుటగాని చేయకూడదు.

దేవుని వాక్యమును పదేపదే మనం చదువుకొను నట్లు ముద్రించ బడిన గ్రంథము మనకు తేలికగానే ఇప్పుడు లభించుచున్నది. దానిని చదువుటయందును బోధించుట యందును హెచ్చరించుట యందును మనం జాగ్రత్త వహించాలి ( 1తిమోతి 4:13) . గ్రంథస్థము చేయబడిన ప్రవచన వాక్యములు చదువువారును వాటిని విని అందులో వ్రాయబడిన సంగతులు గైకొనువారును ధన్యులు (ప్రక 1:3). సత్యవాక్యమును ప్రచురించుటలో దేవుడు మనకిచ్చిన ఈ తరుణమును సద్వినియోగంచేసి కొందుము గాక!

- జాషువా గూటం

# యేసును గూర్చి ఖచ్చితంగా చెప్పగలమా?
# (Can we be Certain about Jesus?)

**Richard L. Jones**

క్రొత్త నిబంధనలో నాలుగు సువార్తలు ప్రత్యేక ప్రయోజనం కొరకు వ్రాయబడెను. యూదయలో నివసించుచు మత్తయి వ్రాసెను. యూదా మత నెరవేర్పేయేసు అని యూదులకు చూపించుటకు అతడు వ్రాసెను.

మార్కు బహుశా రోమాలో యుంటూ రోమీయుల ప్రపంచానికి తన సువార్తను వ్రాసెను. యేసు దేవుని కుమారుడని, ఈ ప్రపంచ ప్రభువని తెలియ జేయుటకు అతడు వ్రాసెను. లూకా తన సువార్తను ప్రపంచమంతటికీ వ్రాయుసరికి గ్రీసులో యుండెను. క్రొత్త నిబంధనలో యున్న అతి శ్రేష్టమైన గ్రీకు భాషలో అతడు వ్రాసినట్లు విద్వాంసులు చెబుతారు.

యేసు క్రీస్తు దేవుని కుమారుడనే ఋజువులు అనేకములున్నను గత కొద్ది సంవత్సరాలలో ఆయనను గూర్చి సంశయములు పెరుగుచు యున్నవి. అపోహల వలన వారు క్రీస్తును గూర్చిన సత్యమును తెలిసికొన లేకున్నారు. తత్కాలపు వాదులు (Existentialists) వారి నైతిక జీవితానికి స్థిరత్వంలేకున్నారు. సౌఖ్యమే శ్రేష్టమైన పురుషార్థ మనువారు (Hedonists) ప్రస్తుతానికే జీవిస్తారు. తమ జీవన విధానాన్ని సమర్థించు కొంటారు. పరిణామ వాదులు (Evolutionists) సృష్టి కర్తను త్యజించి జీవం ఒక అకస్మిక సంఘటన అంటారు. లూకా సువార్త యేసు క్రీస్తు యొక్క చారిత్రక వాస్త వికతను ధృవపరచుచున్నది.

క్రీస్తే క్రైస్తవ్యము. వీరిద్దరు ఒక దానిపై మరొకరు ఆధారపడియున్నారు. క్రీస్తు యొక్క వ్యక్తిత్వము నుండి ఆయన బోధనలను వేరు చేయలేము. లూకాను గూర్చి మనం ఎరిగిన దానిని బట్టి క్రీస్తును గూర్చి మనం ఖచ్చితమైన నిర్ధారణను కలిగి యుండగలము. క్రైస్తవులలో అతడు రెండో తరమువాడు. క్రీస్తును ఎన్నడు చూడలేదు గాని తాను వినిన



సంగతులు నిశ్చయముగా జరిగినవని పరిష్కారముగా తెలిసికొన్నాడు.

అతడు అన్యుడు. మెస్సీయాను గూర్చిన పాత నిబంధన ప్రవచనముల నభ్యసించిన వాడు కాదు. యూదుల యెడల బహుశ సహజంగా వ్యతిరేక స్వభావం కలవాడు. అతడు దేవతార్చనలో నుండి నేరుగా క్రైస్తవ్యములోనికి మారినవాడు. సువార్త విషయంలో మొదట సందేహశీలుడై యుండ వచ్చును.

అపొస్తులుడైన పౌలు కుపరిచర్య చేసిన వైద్యుడు లూకా. నాటి కాలపు వైద్యము ప్రాచీన మైనదే అయినను, వారు కడు జాగ్రత్తతో వైద్యము చేయ బాధ్యులు. అందు వలన తానుగ్రహించిన సంగతు లకు శాస్త్రయుక్త ముగా పరిష్కారము కను గొనుటకు ప్రయత్నించాడు. క్రీస్తుయెుక్క అద్భుత జననమును ఒక వైద్యుడు తెలియజేయుట ఆశ్చర్య ము!

"ఘనత వహించిన థెయొఫిలా, ఆరంభము నుండి కన్నులార చూచి వాక్య సేవకులైన వారు మనకు అప్ప గించిన ప్రకారము మనమధ్యను నెరవేరిన కార్యములను గూర్చి వివరముగ వ్రాయుటకు అనేకులు పూనుకొన్నారు. గనుక నీకు ఉపదే శింపబడిన సంగతులు నిశ్చయముగా జరిగినవని నీవు తెలిసికొనుటకు వాటినన్నిటిని మొదట నుంచి తరచి పరిష్కారముగా తెలిసికొని యున్న నేనును నీపేరట వాటిని గూర్చి వరుసగా రచించుట యుక్తమని తలంచితిని" (లూకా 1:1-14)

లూకా తన సాక్షులను క్షుణ్ణంగా పరీక్షించి,ఖచ్చితముగా వాస్తవములను లిఖించెను. అన్ని టికంటే పైగా తన సువార్తను వ్రాయుటలో దైవిక బయల్పాటు వలన నడిపించబడెను. యేసును గూర్చి లూకా వ్రాసిన ఉద్దేశ్యమును బట్టి అతని రికార్డు ఖచ్చితం. స్వకీయ లాభము కొరకు అతడు వ్రాయలేదు. అట్లయిన సంశయానికి తావుండును. అతడు బహుశ రోమా ప్రభుత్వాధికారియైన థెయొఫిలా కొరకు దానిని వ్రాసెను. యేసు యెుక్క క్రమ బద్ధమైన జీవిత చరిత్రను అతని కొరకు పొందు పరచెను. లూకా సువార్తను మనం చదువుచుండగా, యేసు దేవుని కుమారుడనే ఖచ్చితమైన నిర్ధారణకురాగలం. ఆయన ప్రభువని రక్షకుడని మనము ఆయన నంగీకరించాలి. మన జీవితాలపై సార్వభౌమ్యాన్ని కలవాడు ఆయనొక్కడే. నీజీవితంపై ఆయనకున్న అధికారమును గూర్చి ఎన్నడైనాఆలోచించావా? ఆయనను దేవుని కుమారుడని అంగీకరించడమే గాక,పాప క్షమాపణ నిమి త్తం బాప్తిస్మం పొందాలి.

క్రైస్తవ్యం వివిధ భావాల పై ఆధారపడి నదికాదు. నజ రేయుడైనయేసు ను గూర్చిన చరిత్రాత్మక సంఘటనలపై అది ఆధారపడి యున్నది. ఆయన దేవుని ఏకైక కుమారుడు.

- రిచార్డ్ ఎల్. జోన్స్

# యేసుక్రీస్తు దేవుని కుమారుడు
## (Jesus Christ, The Son of God)

**Basil Overton**

యేసు క్రీస్తు సత్పురుషుడేగాని దేవుని కుమారుడుకాదని కొందరన్నారు. ఆయన సత్పురుషుడని వారేల చెబుతారు? క్రొత్తనిబంధన ఆయనను గూర్చి ఏమి చెప్పుచున్నదో దానిని బట్టి వారట్లంటారు. అయన పరలోకము నుండి వచ్చినట్లును తాను దేవుని కుమారుడయినట్లును యేసు చెప్పినట్లు అదే క్రొత్త నిబంధన చెప్పుచున్నది. తనను గూర్చి ఆయన చెప్పు కొనినది యదార్థం కాకపోతే ఆయన మంచి వాడెట్లవు తాడు? మంచి వాడెప్పుడు తననుగూర్చి బొంకడుకదా!

**JESUS CHRIST THE SON OF GOD**

**యేసుక్రీసు దేవుని కుమారుడు**

క్రైస్తవులు దేవుని వాక్యమువలన జనింప జేయబడిన వారు కనుక దేవుని పిల్లలు (యాకోబు 1:18). గాని యేసు ఒక్కడే దేవుని వలన జన్మించినవాడు. పరిశుద్ధాత్మని శక్తివలన ఆయన తల్లి కన్యయైన మరియు గర్భముధరించి ఆయనకు జననము నిచ్చింది.

యేసు క్రీస్తు దేవుని కుమారుడు, మానవుల రక్షకుడు మానవులందరి రక్షణ కొరకు ఆయన రోమీయుల సిలువ పై మరణించెను. మూడు దినముల అనంతరం ఆయన తండ్రియైన దేవుడు మన సమాధా నార్థము ఆయనను మృతులలో నుండి లేపెను (రోమా 4:24,లూకా24:46-47,1కొరింథీ15:1-3). యేసు మానవులందరి కొరకు మరణించెను కనుక అందరు రక్షింపబడుదు రని మనంతలంచ నక్కర్లేదు. యేసునందునమ్మిక కలవారు మాత్రమే రక్షింప బడుదురు. ఆయన యందు నమ్మిక యుంచుట అంటే ఆయన సువార్తను విశ్వసించుట, నీ పాపము ల విషయమై మారు మనసు పొందుట ఆయన యందున్న నీ విశ్వాస మును ఒప్పు కొనుట, మరియు పాప క్షమాపణ నిమిత్తము నీటిలో ముంచ బడి తిరిగి లేచుటయగును (యోహాను 8:21-24;రోమా 10:9-10; 6:3-4; కొలస్సీ 2:12).

తనను గూర్చిన సువార్తనునమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడునని యేసు చెప్పెను (మార్కు 16:15-16). క్రీస్తు నందలి విశ్వాసులు మారుమనసు పొంది పాప క్షమాపణ నిమిత్తము క్రీస్తునామమున బాప్తిస్మము పొందవలెనని పేతురు హెచ్చరించెను (అపొ.కా. 2:38). అట్లు చేయువారిని ప్రభువు తన సంఘముతో చేర్చు కొనును (అపొ.కా. 2:47). ఈ విషయంలో సహాయం కొరకు మీకు సమీపముగానున్న క్రీస్తు సంఘమును దర్శించండి.

బేసిల్ ఓవర్టన్

# క్రీస్తుయొక్క పూర్వపు ఉనికి
## (The Preexistence of Christ)

- Steve Williams

క్రీస్తు ఈ లోకమునకు మానవా కారములో రాక ముందునుండే నిత్యము ఉనికి కల్గి యుండె నని క్రైస్తవులు నమ్ముదురు. క్రీస్తును గూర్చిన ఈ వాస్తవమును నిరూపించుట కొరకు అనేక లేఖానాధా రములు మనం ఇయ్యవచ్చును.

1. బాప్తిస్మం యిచ్చు యోహాను జననమునకు 6మాసముల తరువాత యేసుజన్మించి నను ఆయన అతనికంటే ముందున్న వాడు (యోహాను 1:30).
2. దావీదు వంశావళుడైనను యేసుక్రీస్తు దావీదు కంటేముందున్నవాడు. అందు వలన దావీదు ఆయనను ప్రభువని సంభో ధించెను(మత్తయి 22:41-45).
3. యేసు క్రీస్తు అబ్రాహాము వంశా వళుడైనను,అబ్రాహాముకంటే ముందు న్నవాడు (యోహాను 8:58).
4. బైబిలులో, దేవుడు తన కుమారుని పంపె నను మాటలు క్రీస్తు ఈ లోకమునకు మునుపేయున్నాడని సూచించుచున్నవి (యోహాను 6:44; గలతీ 4:4; 1యోహాను 4:9).
5. క్రీస్తు దేవుని నుండి వచ్చెను పరలోకము నుండి దిగివచ్చెనను మాటలు ఆయన పూర్వపుఉనికిని సూచించు చున్నవి (యోహాను 3:13;6:32,42,50-51,13:3; 1 కొరింథి 15:47).
6. యేసు ఈలోకమునకు రాకమునుపున్న స్థితిని వర్ణించు సందర్భములు ఆయన పూర్వపు ఉనికిని సూచించుచున్నవి. యేసు ధనవంతుడైయుండియు "మన నిమిత్తము దరిద్రు డాయెను"(2 కొరింథి 8:9). ఆయన దేవుని స్వరూపము కల్గియుండియు దాసుని స్వరూపము ధరించుకొనెను (ఫిలిప్పి 2:6-7).
7. సమస్తమును క్రీస్తు ద్వారా సృష్టింప బడెను గనుక, ఆయన సృష్టి జరుగకముందు నుండే యున్నట్టి వాడు (యోహాను 1:3; కొలస్సీ 1:16; హెబ్రీ 1:2). "ఆయన అన్నింటికంటె ముందున్న వాడు" (కొలస్స 1:17). ఈ లోకము పుట్టకమునుపేఆయన దేవుని యొద్ద యున్నవాడు (యోహాను 17:5). అందు వలననే యేసు అల్ఫాఅని పిలువ బడెను (ప్రకటన 1:17; 3:14; 21:6; 22:13). అల్ఫా అనునది గ్రీకు బాషలో మొదటి అక్షరం. అందువలననే యేసును అల్ఫా అని సంబోధించడం జరిగింది. ఆయనఆదినుండి యున్న వాడు, అన్నింటి కంటే ముందున్న వాడు.తండ్రితో నిత్యము యున్నవాడు, నిజంగా "ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము (క్రీస్తు),దేవుడై యుండెను" (యోహాను 1:1).

- స్టీవ్ విలియమ్స్



# ఆయన మరణ పునరుత్థానముల బలము

## (The Power of His Death and Resurrection)

**Ron Bryant**

మానవాలోచనకతీతంగా క్రీస్తు యొక్క మరణానికి మానవుని పాపక్షమాపణకు గొప్ప సంబంధమున్నది. పాత నిబంధన యొక్క ఊతమే అది (యెషయా 53:1-4 చూడుము). మత్తయి సువార్త యొక్క వర్తమానముతో అది ఏకీభవించుచున్నది (1 కొరింథి 15:1-4). యేసు "మన పాపముల కొరకు (నిజానికి మన పాపముల వలన) చనిపోయెను." ఇదొక మానవ కల్పిత విశ్వాస ప్రమాణము కాదు గాని ఒక చారిత్రాత్మక వాస్తవం. సంభవించిన ఈసంఘటన నిర్వివాద చారిత్రక సత్యం. అది లేఖనాల్లో ముందు గానే ప్రవచింపబడెను (లూకా 23:37; 24:25-27,44-46; అపో.కా. 2:25-27; 3:35; 13:34-35; 17:3; 18:28).

మన పాపముల నిమిత్తము క్రీస్తు యొక్క మరణం ఆయన పునరుత్థాన బలముతో ప్రాముఖ్యముగా ముడివడియున్నది. మరణం లోను, సమాధిలోను మన స్థాయికి ఆయన దిగివచ్చి క్షమ కొరకు పవిత్రత కొరకువున్న మన అవుసరములను తీర్చెను. పునరుత్థానములో ఆయన మనలను తన స్థాయికి లేవనెత్తెను. ఆయన సిలువపై మరణించి పాప పరిహారాన్ని అన్ని కాలాలకు ఒక్కసారిగా చెల్లించెను. ఆయన మృతులలోనుండి లేచి, లేచిన వానిగానే సజీవుడై యున్నాడు. ఆయన మరణంలో

పాపమును జయించెను.

పునరుత్థానములో మరణాన్ని జయించెను. క్రీస్తు మృతులలోనుండి లేచెను; యిదికూడా చారిత్రక వాస్తవమే. మృతులలోనుండి లేపబడే వారందరికీ ప్రథమ ఫలముగా క్రీస్తు లేపబడెను. క్రీస్తు గనుక లేపబడితే, యితరులును లేప బడుదురు. నిజానికి మానవాళితో ఆయనకు గల సంబంధమును బట్టి, ఆయన వలెనే యితరులును లేపబడుదురు. యిదొక గొప్ప నిర్ధారణ.

నిలువపై క్రీస్తు మరణము, సమాధినుండి ఆయన పునరుత్థానము ఆమోదయోగ్యమైన వాస్తవములను మాత్రమే గాక, అవి విశ్వాసికి వ్యక్తిగత విమోచనకు, పురుత్థానమును ప్రసాదించు దైవిక శక్తియని అంగీకరించాలి. ఆయన తన్ను గూర్చి చెప్పుకొనిన దంతయు సత్యమని, ఆయన వాక్యములో శక్తి యున్నదని, తాను వాగ్దానము చేసిన దంతయు నెరవేరునని ఆయన పునరుత్థానము ధృవీకరించు చున్నది. సమాధి యనంతరము ఆయన మనకు జీవమును సంపాదించెను. ఏలయనగా ఆయనే జీవమై యున్నారు (రోమా 5:1-11; ఫిలిప్పీ 3:10;కొలస్స 3:1). శుభవార్త యేమంటే క్రీస్తు మనపాపముల నిమిత్తము చనిపోయెను, సమాధి చేయబడెను, మృతులలోనుండి తిరిగి లేచెను. ఇదంతయు ముందుగానే లేఖములలో ప్రవచింపబడెను.

- రాన్ బ్రాయెంట్.

# Testimony

Is it not ironic that every man in the whole world pays tribute every day to the existence of Jesus Christ and His supremacy among men by the very acknowledgement of the date we live by!

Except by the power of God, how could it be that the One who claimed so much, and was hated so passionately for His claims that He was crucified two thousand years ago, has today conquered the world to the point that everything we do is dated from His birth?


Betty Burton Choate

"నాకియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని, అదేమనగా, లేఖనముల ప్రకారము మనపాపముల నిమిత్తము క్రీస్తు మృతిబొందెను, సమాధి చేయబడెను, లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను"

(1 కొరింథీ 15:3-4).

# ఆకాశముల సాక్ష్యము
## (The Testimony of the Heavens)

- Wayne Jackson



"ఆకాశములు దేవుని మహిమను వివరించు చున్నవి. అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచుర పరుచుచున్నది"యని అలనాడెప్పుడో హెబ్రీ జాతి గొర్రెల కాపరి వ్రాసాడు. (కీర్తన 19:1). గంభీరమైన ఆకాశ విశాలమును ఒకడు పరికించునపుడు, దానికి దేవుడే కారణభూతుడని తెలిజేసే కారణాలు కొన్ని ఉన్నాయి.

మొదటిగా, ఈ విశ్వంలో యున్న క్రమం అంతా ఒక క్రమ బద్ధమైన వానిని సూచించు చున్నది. 1969 జూలైలో శాస్త్రజ్ఞులు చంద్రుని పైకి ఒక ఉపగ్రహాన్ని పంపించి నప్పుడు అదిప్రయాణించుట మూడు దినములలోను చంద్రుడు 1,65,000 మైళ్ళు ముందుకు పోవునని వారెరుగుదురు. గనుక ఆ ఉప గ్రహము నిర్ధిష్టమైనగమనాన్ని చేరు కోవాలంటే అది చంద్రుని కంటే ఎంతో ముందుగా పయనించ వలసి యుండెను. ఈ విశ్వం అంతా ఖచ్చితమైన గణితసూత్రముల చొప్పునచలింప జేయబడు చున్నదిగనుక ఆ యంతరిక్షనౌక నిర్దేశించిన ప్రదేశములోనే దిగగల్గెను. భూమిపైనుండి శాస్త్రజ్ఞులు ఆ ఉపగ్రహాన్ని ప్రయోగించిన మూడు దినముల తరువాత చంద్రుడు ఖచ్చితంగా ఎక్కడ వుండునో వారెరుగుదురు.

రెండవదిగా, ఈ విశ్వము యొక్క అనంత వైశాల్యము మొదటి కారణాన్ని(First Cause) సూచించుచున్నది. ఈ విశ్వం 20 వేల కోట్ల కాంతి సంవత్సరములంత యున్నదని అంచనా వేయ బడెను. వెలుగు సెకనుకు 1,86,000 మైళ్ళు చొప్పున 20 వేల కోట్ల సంవత్సరాలలో ఎంత దూరం వెళ్ళునో అది అంతదూరం అన్నమాట! ఇదంతా అంచనా మాత్రమే. ఏమానవుడు ఈ విశ్వానికి కొలత వేయలేదు, దాని అంచులను పరికించి యుండలేదు. అంత గంభీర విశాల విశ్వాన్ని సృజించిన సృష్టికర్త ఇంకెతగంభీరుడు? నిశ్చయముగా ఆయన సర్వశక్తుడైన దేవుడే (ఆది కా. 17:1)

మూడవదిగా, ఈ విశ్వము యొక్క మర్మములు సృష్టికర్తయొక్కగొప్పజ్ఞానమును బయలు పరచుచున్నవి. ఖగోళశాస్త్రజ్ఞులు ఆకాశ విశాలమును ఎంతఎక్కువ పరిశోధించి నను, వారెరిగినది బహుస్వల్పమేయని తలంచుదురు. ఈ విశ్వారంభాన్ని గూర్చిన సిద్ధాంతములు అనేకములు వస్తాయి, పోతాయి. శతాబ్దముల తరబడి చేసిన పరిశోధనల యనంతరం ఈ విశ్వము యొక్క మర్మములను ఛేదించడానికి మానవుడు ఏమంత సమీపముగాలేదు. నిజానికి పౌలు చెప్పినట్లు దేవుని మర్మములెంతో అగమ్యములు (రోమా 11:33).

- వేయిన్ జాక్సన్

# మనకు కనబడునట్టిది

## (The Way we See it)

- Jim Sheerer

బైబిలు ప్రపంచములో అతిప్రాముఖ్యమైన గ్రంథముగా మనకు కనబడుచున్నది. అది దేవుని వాక్యము. దేవుని నుండి కలిగిన వేరొక గ్రంథము ఇంకేదీలేదు.

దేవుడెట్లుంటారో బైబిలు చెప్పుచున్నది. యేసుక్రీస్తు, పరిశుద్ధాత్ముడు ఎట్లుంటారో అది చెప్పుచున్నది. దేవునితో సత్సంబంధము నెట్లు కలిగి యుండాలో బైబిలు మనకు నేర్పుచున్నది. మనం రక్షింపబడుట ఎట్లో ఈ గ్రంథము మనకు తెలియజేయుచున్నది. శోధనలు జయించుటకును, రోగము రుగ్మత నిరుత్సాహము మొదలగు వాటిని ఎదుర్కొనుటకును అది మనలను సిద్ధపరచును. ప్రార్థించుట ఎట్లో అది మనకు తెలియవలసి నదంతా అది నేర్పుచున్నది. పరలోము, నరకము ఖచ్చితంగా యున్నవని అది మనకు నిర్ధారణ నిచ్చుచున్నది. ఇంకోమాటలోరక్షణపొంది పరలోక మునకు వెళ్ళుటకు మనం తెలిసికొనవలసినదంతా బైబిలు మనకు తెలియజేయుచున్నది.

ప్రతి వ్యక్తి ఈ గ్రంథమును తన గృహంలో ఉంచుకోవాలి. యిది ప్రాముఖ్యమైన గ్రంథము. దానిని అనుదినం మనం చదవాలి. దాని ధననిధిని మనం వెదకాలి, రాత్రింబవళ్ళు మనం చదవాలి దానిని ధ్యానించాలి. ఇట్లు చేయాలని మేము మిమ్మును హెచ్చరించుచున్నాము; దైవాశీస్సులు మీసొంతం!!

- జిమ్ షీయరర్

### Do you have a heavenly Father?

There are many concepts of God. These range from 'the Force' (an impersonal Energy from which all things have sprung), to lifeless idols, to the worship of man himself as the embodiment of the eternal Spirit of God.

The Bible teaches, "God is Spirit...." (John 4:24) But He is neither *an impersonal Force*, nor an indifferent and *unconcerned Being* who is aloof from the affairs of men. Psalm 103:13 explains: "As a *father* pitieth his children, so the Lord pities those who fear Him...."

God promises: "I will dwell in them and walk among them. I will be their God, and they shall be My people...I will be a Father to you, and you shall be My sons and daughters, says the Lord Almighty." (2 Corinthians 6:16,17)

"Behold what manner of love the Father has bestowed on us, that we should be called children of God!" (1 John 3:1) As humans, we can obey God's teachings and be owned as His children.

# నమ్ముటకు గల కారణములు
## ( REASONS FOR BELIEVING )

Alan E. Highers



మనం నమ్ముచున్నదానిని, దానిని నమ్ముటకు గల కారణాలను ఎరిగి యుండాలి. విశ్వాసం ఏదో ఒకరి అభిప్రాయం కాకూడదు. సంశయం అంతకుముందే కాదు. ఋజువులపై ఆధారపడిన నమ్మిక అది.

"మీలో ఉన్న నిరీక్షణను గూర్చి మిమ్మును హేతువు అడుగు ప్రతి వానికి సాత్వికముతోను భయముతోను సమాధానము చెప్పుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండుడి" అని అపొ॥ పేతురు హెచ్చరించాడు (1 పేతురు 3:15). మన నిరీక్షణకు గల హేతువును మనం ఎరిగి యుండాలి. మన విశ్వాసాన్ని గూర్చి యితరులకు జవాబియ్య గలిగియుండాలి. మనం దేవుని యందును, బైబిలునందునువిశ్వాసముంచుట ఎంత ప్రాముఖ్యమో, ఆ విశ్వాసానికి గలకారణాలను యితరులకు తెలియజేయగలిగి యుండాలి. క్రైస్తవ జీవితం ఉపదేశముపై ఆధారపడియున్నది. సర్వసృష్టికి సువార్త ప్రకటించాలని యేసు మనల నాజ్ఞాపించారు (మార్కు 16:15-16).

అపొ॥ పౌలు తిమోతికి ఇట్లు వ్రాసాడు: "నీవు అనేకసాక్షుల యెదుట నావలన వినిన సంగతులను ఇతరులకు బోధించుటకు సామర్థ్యముగల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము" (2 తిమో 2:2). తరతరాలకు దేవుని సత్యము అందించబడే విధానము యిది. మనుష్యులు దేవుని సత్యాన్ని సామర్థ్యముగల నమ్మకమైన వారికి అప్పగిస్తారు. పైకి మాత్రమే విశ్వాసము గల వారు నేడు ఎక్కువ యున్నారు. అనేకులు ఆయా అంశాలపై అభిప్రాయములను వెల్లబుచ్చుతారు గాని ప్రగాఢమైన విశ్వాసము గలవారు కారు.

దేవుని వాక్యపఠనము ఆత్మకు ఆహారము. ఆత్మీయాహారము లేకుండ మనం అభివృద్ధి జెందలేము. "నీతికొరకు ఆకలిదప్పులు గల వారు ధన్యులు" అని యేసు ప్రభువు చెప్పారు (మత్త 5:6). మనం నిర్మలమైన వాక్యమను పాలను అపేక్షించాలని పేతురు హెచ్చరించాడు (1 పేతురు 2:2). హెబ్రీ క్రైస్తవులు దేవుని వాక్య జ్ఞానములో ఎదుగ వలసిన రీతిగ ఎదుగక దేవోక్తులలో మొదటి మూల పాఠములను ఒకడు వారికి మరల బోధింపవలసి వచ్చి నందుకు నిందించబడిరి (హెబ్రీ 5:2).

''కాగా వినుట వలన విశ్వాసము కలుగును; వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును'' (రోమా 10:17). మనం ఎంతఎక్కువ చదివి నేర్చుకో గలిగితే, విశ్వాసము అంత ఎక్కువ యగును.

దేవుని ప్రజలుగాను, క్రీస్తును వెంబడించు వారిగను, గ్రంథములకు గ్రంథమైన బైబిలుకు శిష్యులుగాను యుండుటకు ప్రయత్నించుదుము గాక.

-అలెన్ హయర్స్

# యేసు ఆయన బైబిలు

## (Jesus and His Bible)

**- Grady Miller**

యేసు ఎవరిని గూర్చియైనా, దేనిని గూర్చియైనా ఏమి అనుకొన్నారో, లేక చెప్పారో తెలిసికొనుట చాలా ముఖ్యము మన రక్షకుడు దేవుని మాట యొక్క శక్తిని ప్రగాఢంగా గౌరవించినట్లు క్రొత్త నిబంధనలోని రికార్డు మనకు తెలిజేయుచున్నది. దైవ గ్రంథమును గూర్చి ప్రభువు యొక్క తలంపులను దిగువ గమనించుము;


ఒకని ధ్యానము కొరకు, ఉపదేశము కొరకు లేఖనములు అవుసరమని యేసు తలంచెను. "మీరు లేఖనములను గాని దేవుని శక్తిని గాని ఎరుగక పొరబడుచున్నారని" ఆయన తన కాలపు మత గురువులకు హెచ్చరిక చేసెను (మత్తయి 22:29). ఆయన పండ్రెండేండ్ల ప్రాయముగల వాడైనప్పుడే పరిశుద్ధలేఖనములను గూర్చిన తన ప్రజ్ఞను బట్టి నాటికాలపు మత గురువులను విస్మయపరచెను (లూకా 2:46-47).

• అరణ్యములో అపవాదిని ఎదుర్కొన్నప్పుడు యేసు లేఖనముల నాధారము చేసికొనెను (మత్తయి 4). అపవాది శోధనను ఆయన ముమ్మారు ఎదుర్కొనెను. ప్రతిసారి లేఖనములలో వ్రాయబడిన దానినుపయోగించెను. యేసు తన యొక్క విరోధులను గద్దించుటకు, బుద్ధిచెప్పుటకు లేఖనములనెత్తి చూపించెను. "మీరు చదువలేదా?" (మత్త 12:3,5) "లేఖనములలో మీరుఎన్నడు చుదువలేదా?" (మత్త 21:42) "మీధర్మశాస్త్రములో వ్రాయబడి యుండలేదా?" (మత్త 19:5) యని ప్రశ్నిస్తు ఆయన తన శత్రువుల నోరు తరుచు మూయించెను.

ప్రవచనాత్మకమైన పాత నిబంధన ప్రవక్తల మాటలు ఆత్మావేశమైనవనియు, అవి నెరవేర్చ బడవలెననియు యేసు తలంచెను. ఇస్కరి యోతు యూదా ఆయనను బంధించు టకు జనసమూహముతో ఆయన యొద్దకు వచ్చిన ప్పుడు పేతురు తన కత్తిని ఒరలో యుంచ వలెనని ఆయన ఆజ్ఞాపించెను (మత్త26: 52-54). అవుసరమయితే ఆయన అడిగితే అనేక వేల దూతల సైన్యముపంపబడు ననియు చెబుతు, అలాగైతే ఈలాగు జరుగ వలెనను లేఖనము ఏలాగు నెరవేరునని అతనితో చెప్పెను (మత్తయి 26:52-54).

ఆయన సిలువ వేయబడి, సమాధి చేయబడి పునరుత్థానుడైన తరువాత పరమునకు ఆరోహణుడు కాకముందు తన శిష్యులకు మరికొన్నిసంగతులు తెలియ జెప్పెను; "అంతట ఆయన - మోషే ధర్మ శాస్త్రములోను ప్రవక్తల గ్రంథములలోను, కీర్తనలలోను నన్నుగూర్చి వ్రాయబడిన వన్నియు నెరవేరవలెనని నేను మీ యొద్ద ఉండినప్పుడు నేను మీతో చెప్పిన మాటలు నెరవేరినవని వారితో చెప్పెను" (లూకా 24:44). ఆయన లేఖనముల శక్తిని నొక్కి వక్కాణించెను. అందువలన "లేఖనము నిరర్థకము కానేరదని" ఆయన బోధించెను (యోహాను 10:35).

లేఖనములలో చారిత్రాత్మకమైన సంఘటనలనెత్తిచూపుటలోఅవి యదార్థమైనవని యేసు తలంచెను. దిగువ సంఘటనలను ప్రభువు బలముగా సమర్థించెను: పురుషునిగాను స్త్రీగాను సృజింపబడుట (మత్త 19:4), జల ప్రళయము (మత్త 24:38). సొదొమ నాశనము లోతు భార్య యొక్క కథనము (లూకా 17). పాత నిబంధన వ్యక్తుల యొక్క చారిత్రక వాస్తవాన్ని ఆయన విశ్వసించెను. ఉదా : అబ్రాహాము (యోహా 7:56) దావీదు (మార్కు 2:23-28), సొలోమోను (మత్త 6:29) ఎలీషా మరియు ఏలియా (లూకా 4:25-27), మోషే (యోహా 3:14)




మరియు యోనా (లూకా 11:29-32). అట్టి సంఘటనలు, వ్యక్తులు కేవలం పౌరాణికములే అయితే 1. యేసుకు సత్యము తెలియదు గనుక ఆయన బోధకులకు బోధకుడు కాదు 2. యేసుకు వాస్తవం తెలును గాని దాన్ని బోధించుటకు వెనుకాడెను గనుక ఆయన సత్యవంతుడు కాదు. అయితే ఆయనకు నిజం తెలుసు గనుకనే నిజాన్నే బోధించెను.

- గ్రేడీ మిల్లర్

# 5 విధములైన బైబిలు స్టడీ
## *(5 Approaches to Bible Study)*

**Clarence DeLoach, Jr.**




పెక్కు మంది బైబిలు విద్యార్థులవుసరం! మంచి బైబిలు విద్యార్థులవుసరం! బైబిలు జ్ఞానం లేక సంఘములు వ్యధనొందుచున్నవి. బోధకులు, పెద్దలు కూడా గొప్ప బైబిలు విద్యార్థులు కావాలి. తల్లిదండ్రులు విద్యార్థులై తమ బిడ్డలను కూడా మంచి బైబిలు విద్యార్థులుగా తయారుచేయాలి. మంచి విద్యార్థి కాగలుగుటకు 5విధములుగ బైబిలు చదువవలెను;

1. బైబిలును అనుఫలితమైన (Consecutively) విధముగ పఠించాలి. ఆది కాండమునుండి ప్రకటన గ్రంధము వరకు చదవాలి. మొదట్లో ప్రారంభించి అంతము వరకు చదువ వలెను. జ్ఞానం అంతా దానికి ముందు సేకరించిన సమాచారంపై ఆధారపడియుంటాది. మొదటనుండీ చదువు కొంటూ వెళితే బైబిలు యొక్క ఏకత్వము, సమతాళము గ్రహింపవును.

2. యుగముల వారీగ బైబిలును పఠించాలి. ఈ రీతిగ చదివే విద్యార్థికి బైబిలులో అతడెక్కడ వున్నాడో సులభముగా గ్రాహ్యమగు ను. అతడు ధర్మ శాస్త్రమునకు సువార్తకును, బంధకములకు స్వాతంత్ర్య మునకు, సబ్బాతుకు ప్రభువు దినము నకు గల వ్యత్యాసాన్ని తెలిసికో గలడు. సత్యవాక్యమును సరిగ విభజింపక పోవుట వలన ఎక్కువ గందర గోళం ఉత్పన్న మయినది (2 తిమో 2:15).

3. బైబిలును ఉదాహరణ పూర్వకంగా కూడా చదవాలి. పాతనిబంధనలో ఎక్కువ భాగము ఛాయ రూపకమే. దాని నిజ స్వరూపము క్రొత్త నిబంధనలో యుంటాది. ఛాయ రూపకమైన పాత నిబంధన సంగతులు రాబోవు మేలుల యొక్క దృశ్యాన్ని కొంతమట్టుకు ఇస్తాయి. ఇవన్నీ ఒక పజిలులోని భాగములై క్రొత్త నిబంధనలో దాని సంపూర్ణ చిత్రాన్ని మనకు వర్ణించును.

4. బైబిలు ప్రేరణకొరకు భక్తి పూర్వకముగా చదవాలి. ఈ రీతిగా చదువువాడు "యెహోవా ధర్మశాస్త్రము నందు ఆనందించ గల్గును" (కీర్తన1). గ్రంథం గుండా అతడు చదువు కుంటు పోవుటకంటె గ్రంధమే అతని గుండా పోవును. అట్టి పఠనము ఆత్మకు బలము చేకూర్చును.

5. సిద్ధాంతపరంగా కూడా బైబిలును చదవాలి. యిది నిన్ను స్థిరపరచును. వివిధ సిద్ధాంత ములు వీస్తూనే యున్నాయి. (ఎఫెసీ 4:14). నీవు సత్యము నెరిగియుంటే, అసత్య సిద్ధాంతముల ధ్వనిని యిట్టే పసిగట్టగలవు. సత్యము నెరుగకపోతే అసత్యాన్ని గుర్తించలేవు.

నీవు మంచి బైబిలు విద్యార్థిగా యుండాలని నా కోరిక!

- క్లేరెన్స్ డిలోచ్.

# మంచి విత్తనము
## (The Good Seed)

O.P. Baird

కొన్ని సంవత్సరముల క్రితం వార్తా పత్రికలు ఒక బటానీతోట యొక్క చిత్రాన్ని ప్రచురించాయి. ఆ బటానీలు ఎక్కడనుండి వచ్చాయెో కూడా ప్రచురించాయి. అదేమంటే- ఈజిప్టు దేశంలో పురాతన సమాధులలో కొన్ని బటానీలు లభించాయి. అవి రెండువేల సంవత్సరముల నుండి ఆ సమాధులలో ఉండి పోయాయి. అవి మొలకెత్తునో లేదో చూచుటకు వాటిని నాటి సాగు చేసారు. ఆరకమైన బటానీలు ఇప్పుడు ప్రపంచములో ఎక్కడా లభించుటలేదు కూడా. అయితే వాటిని పాతి పెట్టి నప్పుడవి పెరిగి రెండువేల క్రితం ఉన్నా బటానీలనే ఉత్పత్తి చేసాయి. యిదొక ఆశ్చర్య కరమైన సంగతి!

యేసు విత్తనములను గూర్చిన ఉపమానాన్ని చెప్పారు. ఒకడు విత్తనము విత్తుచుండగా అవి నాలుగు రకములైన నేలలలో పడినవి. వాటిలో కొన్ని ఫలాల నిచ్చాయి. కొన్ని ఇయ్యలేదు. "విత్తనము దేవుని వాక్యమని"ఆయన వివరించారు (లూకా 8:11). వివిధ రకములైన నేలలేమిటో కూడా ఆయన చెప్పారు. మంచినేలను గూర్చిచెబుతు ఆయన ఇట్లన్నారు; "మంచి నేలను పడిన (విత్తనమును పోలిన) వారెవరనగా యోగ్యమైన మంచి మనస్సుతో వాక్యము విని దానిని అవలంబించి ఓపికతో ఫలించు వారు "(లూకా 8:15).

క్రైస్తవులమని చెప్పుకొను వారిలో రకరకాలైన నమ్మకములు కలవారు నేడున్నారు. రకరకాలైన మొక్కలున్నప్పుడు అవి రకరకాలైన విత్తనముల నుండి కలిగినవని మనం ఎరుగుదుము. అలాగే వివిధములైన 'విశ్వాసము'లున్నప్పుడు అవి కూడా వివిధములైన బోధనుండి ఉద్భవించెనని మనం ఎరుగుదుము. దేవుని వాక్యమే సరియైన విత్తనం. ఏ బోధయైనా బైబిలునందు కనబడకపోతే అది కానిఫలమును ఫలించును.

మంచి విత్తనాన్ని ప్రజలు తమ హృదయం లోనికి ఆహ్వానించినప్పుడు ఎట్టి ఫలితము నిచ్చును? అది క్రైస్తవులకును ఫలించును. అది ప్రజలను దేవుని యందును ఆయన



కుమారుడైన క్రీస్తునందును విశ్వాసులుగ చేయును. వారు దేవుని ప్రేమించి ఆయన ఆజ్ఞలను వెంబడించు వారిగ చేయును. ప్రజలు దేవుని వాక్యమును మాత్రమే వెండించిన యెడల మొదటి శతాబ్ధములో వారివలే క్రైస్తవులుగా మాత్రమే వారుందురు.

క్రైస్తవులనగా తిరిగి జన్మించిన ప్రజలు, యేసు నీకొదేముతో "ఒకడు క్రొత్తగా జన్మించితేనే గాని అతడు దేవుని రాజ్యమును చూడలేడని నీతో నిశ్చయముగా చెప్పుచు న్నాననెను". మీరు క్షయ బీజమునుండి కాక, శాశ్వతమగు జీవము గల దేవుని వాక్యమూలముగా అక్షయ బీజము నుండి పుట్టింపబడినవారు".

సంఘమే మంచి విత్తనము యొక్క ఫలము కూడా. ఒకడు విశ్వాసముతో వాక్యము నంగీక రించి విధేయుడైతే అతడు క్రైస్తవుడవు తాడు. యితరులు కూడా అట్లే చేస్తే వారు కూడ క్రైస్తవులవుతారు. అట్టి క్రైస్తవుల సమూహమే క్రీస్తు సంఘం. క్రైస్తవులు సంఘంముగా దేవుని ఆరాధిస్తు సేవ చేయుదురు. దేవుడు తన వాక్యములోసంఘమునకు హెచ్చరికల నిచ్చారు. క్రైస్తవులు ఆరాధిస్తూ, క్రైస్తవ జీవితాన్ని జీవిస్తు క్రీస్తును గూర్చి యితరులకు చెప్పాలని ఆయన కోరుచున్నారు. ఈ రీతిగ సంఘము తనపని చేయాలని ఆయన కోరుచున్నారు.

విత్తనము కాని విత్తనము విత్తబడు ననియు అది కాని ఫలముల నిచ్చుననియు పౌలు హెచ్చరించాడు. అతడు ఎఫెసులోని సంఘ పెద్దలకిట్లు చెప్పాడు: "నేను వెళ్లిపో యిన తరువాత క్రూరమైన తోడేళ్ళు మీలో ప్రవేశించు నని నాకు తెలియును; వారు మందను కనికంరిపరు, మరియు శిష్యులను తమ వెంట ఈడ్చుకొని పోవలెనని వంకర మాటలు పలుకు మనుష్యులు మీలోనే బయలు దేరుదురు" (అపొ.కా. 20:29-30).

"మీరు నా వాక్యమందు నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులైయుందురని" యేసు చెప్పెను (యోహాను 8:31). యేసు ఈ లోకమందుండగా చెప్పిన మాటలు ఆయన మాటలే. ఆయన పరమునకు తిరిగి వెళ్ళి తన అపొస్తలులను, యితరులను ఆయన వాక్యములో నడిపించుటకు పరిశుద్ధాత్మని పంపెను. పరిశుద్ధాత్ముడు వారికిచ్చిన మాటలు కూడా క్రీస్తు మాటలే. పరిశుద్ధాత్మని వాగ్దానము చేసినప్పుడు, "ఆయన నా వాటిలోనివి తీసికొని మీకు తెలియజేయును గనుక నన్ను మహిమ పరుచును. తండ్రికి కలిగిన వన్నియు నావి. అందుచేత ఆయన నావాటిలోనివి తీసికొని మీకు తెలియ జేయునని నేను చెప్పితిననెను" (యోహాను 16:14-15).

దేవుని పవిత్రవాక్యమును మన హృదయములలోనికి ఆహ్వానిద్దాం. దానిని నేర్చుకొంటూ, దాని ప్రకారం జీవిస్తూ కొనసాగుదాం. ఆయన వాక్యంలో లేని బోధను తిరస్కరించుదాం. చివరకు దేవుని మహిమలో, రక్షింపబడిన వారందరితోను నిత్యజీవితం మన ఫలం!!

-ఓ.పి. బెయర్డ్

# యేసు లేఖనములను నమ్మెను
## (Jesus Trusted Scripture)

William Woodson

క్రీస్తుయొక్క మాదిరి అందరికీ, ముఖ్యంగా క్రైస్తవులకు ధన్యకరమైనది. ఒకని ప్రవర్తన విషయంలో అతని సంభాషణ, క్రియ ప్రతిక్రియ మొదలగునవి పరిగణించబడతాయి. అయితే యేసు లేఖనములనెట్లుపయోగించారో, వాటి నెట్లు గౌరవించారో కూడా ఒక మాదిరి మన కున్నది.

ఆయన శోధన నెదుర్కొనుటకు లేఖనముల నుపయోగించెను: "అని వ్రాయబడియున్నది" అనే మాటను ఆయన ఉపయోగించెను (మత్తయి 4:4). మానవ పారంపర్యము నిమిత్తము దేవుని వాక్యమును నిరర్థకము చేయకూడదని ఆయన హెచ్చరించెను (మార్కు 7:9).

లేఖనములు దేవుని వాక్యమని నమ్మవలెనని యేసు మాటలోను మాదిరిలోను బోధించెను. ఆత్మావేశ లేఖకుడేవ్వైతే లిఖించాడో అది దేవుని వాక్యమని గ్రహించాలి. "లేఖనము నిరర్థకము కానేరదు" అని యేసు చెప్పెను (యోహాను 10:35). లేఖనములలో ఏమి చెప్ప బడితే అలాగే జరుగునని యేసు ఉద్ఘాటించెను (మత్త 26:54).

యేసు మాదిరిని బట్టి లేఖనములను విశ్వసించవలసిన ప్రాధాన్యతను లేఖకు డొకడు ఇట్లు వర్ణించాడు; "మన ప్రభువు దృక్పథంలో లేఖనములన్నియు ఒక్కటే. దానిలోని ప్రతి భాగములోను దైవిక సత్యము దేవుని వాక్యమై యున్నది. అందులో అసత్యమేమియు లేదు. యేసు బైబిలు యదార్థమని, అది దేవుని వాక్యమని నమ్మెను. ఆయన శిష్యులు దాని యందు విశ్వాసముంచి, దానికిలోబడవలెనని ఆజ్ఞాపించెను. దానిని నిర్లక్ష్యము చేయువారిని, తప్పుడు భావార్థము చెప్పువారిని ఆయన గద్దించెను.

నేడు మన యెదుటనున్న అసలైన సమస్యయేమంటే యేసు మన ప్రభువా, కాదా? దీనికి మనం జవాబిచ్చినప్పుడు దాని తదుపరి ప్రశ్నకు జవాబీయగలం: బైబిలు దోషరహితమైన దేవుని వాక్యమా, కాదా? మన ఆలోచనలకు, ప్రవర్తనకు అధికారయుక్తమైన మార్గదర్శా కాదా? ఈ రెండవ దానికి జవాబుగా మనం విశ్వసించి, విధేయత చూపించి, మన ప్రభువుకు ప్రయోజన కరమైన శిష్యులుగా యుండుటలో తేటపడును" (కెన్నత్ కేన్‌జర్).

-విలియం వుడ్సన్

# క్రీస్తు యొక్క ఆకర్షణ శక్తి

## (The Drawing Power of Christ)

- Roy Beasley, Jr.

యేసు క్రీస్తు అనే వ్యక్తి ఎన్నడు ఉద్భవించలేదని కొందరు విమర్శకులు ఈ లోకాన్ని నమ్మించబోయారు. ఆయన కేవలం పౌరాణికంగా కల్పించబడినవాడేయని వారు చెప్ప ప్రయత్నించారు. అయితే క్రీస్తు యొక్క ఉనికిని యూదుల 'తల్మాదు' గ్రంధము సహితము ఒప్పుకొనుచున్నది. యూదుల చరిత్ర కారుడైన జోసిఫస్ కూడ ఆయనను గూర్చి వ్రాసా డు. రోమీయుల చరిత్ర కారుడైన టేసిటస్ యేసును గూర్చి చెబుతు పిలాతు ఆయనకు తీర్పు తీర్చిన సందర్భాన్ని గూర్చి కూడ వ్రాసాడు.

యేసు 'కల్పించబడిన'వ్యక్తికాదు, ఆయన నిజంగా ఉన్నవాడే. ఆయన బెత్లెహేములో జన్మించి నజరేతులో పెరిగెను. ఆయన 33$^1$/$_2$ సంవత్సరములు మాత్రమే భూమిపై జీవించారు. సరిగదా ఈ భూమిపై ఒక మారుమూలలో జీవించినట్లు జీవించారు. అయితే చరిత్రకు ఆధారభూతునిగ ఆయన జీవితం, ఆయనబోధలు అన్ని కాలాలలోనికి వ్యాపించాయి, అన్ని స్థలాలలోనికి అందరి మానవహృదయాల్లోనికి వ్యాపించాయి.

మానవజాతిపై ఏ మానవునికి ఎన్నడు లేనంత ప్రభావము క్రీస్తుకున్నది. అరవైతరాలు గతించినా వందలాది కోట్ల ప్రజలు ఆయన శిష్యులమని, క్రైస్తవులమని చెప్పుకొనుటకు ఆశపడుచున్నారు. బైబిలు అంతటిలో గమనించదగిన ఒక వాక్యము యోహాను 12:32లో కనబడుచున్నది; "నేను భూమి మీదనుండి పైకెత్తబడిన యెడల అందరిని నాయొద్దకు ఆకర్షించుకొందునని" ఆయన చెప్పెను. యేసు ఈ మాటలు చెప్పగానే అది జరుగుట కారంభించెను. ఆయన సిలువ మీద పైకెత్తబడెను. ఆయన సమాధిలో నుండి పైకెత్తబడెను; అటుపిమ్మట ఆయన పరలోకము లోనికి ఎత్తబడెను.

శతాబ్దముల తరబడి మానవునికున్న అనుభవమును బట్టి క్రీస్తు రోమీయుల సిలువపై మరణించగానే క్రైస్తవ ఉద్యమము నాశనమైయుండాలి. దాని నాయకుడు వెడలిపోయినందువలన అది గడియారపు ముల్లువలె క్రిందికి దిగజారిపోయియుండాలి. అయితే శతాబ్దాలుగడిచేకొలది అది మరింత ప్రజ్వరిల్లు చున్నది. క్రీస్తు యొక్క ఆకర్షణ శక్తి క్షీణించిపోయి మృతమైనదగుటకు బదులు అది మరింత గొప్పగా పెరిగిపోయింది. ఆయన జీవిత కాలంలో ఆయన యొద్దకు ఆకర్షింప బడిన

వారిని గమనించుము. మగ్దలేనిమరియ, జక్కయ్య, యూదా, మత్తయి, పేతురు, యాకోబు, యోహాను మొదలగువారు తమ కుటుంబములను, వృత్తితో సహా ఆయన కొరకు కోల్పోవునంత మట్టుకు ఆయన ప్రజలను తన యొద్దకు ఆకర్షించుకొన్నారు. మరణించిన తరువాత సయితము ఆయన ప్రజలను ఆకర్షిస్తూనే యున్నారు. రోమా శతాధిపతియైన కొర్నేలి, ఫిలిప్పుయి చెరసాల అధిపతి, ఐతియోపీయ నపుంసకుడు మొదలగువారు ఆ జాబితాలోనివారే.

20 శతాబ్దాలయిపోయిన తరువాత కూడ క్రీస్తు ఇంకా ప్రజల్ని ఆకర్షిస్తూనే యున్నారు. ఆయన యుగ యుగములకు ఆకర్షణీయుడే! విచారమేమంటే, అనేకులు క్రీస్తుయొక్క ఆకర్షణ శక్తిని ఎదురాడు చున్నారు. వారు యేసే క్రీస్తని మనుష్యుల యెదుట ఒప్పుకొనుటలేదు. వారాయన యందు విశ్వాసముంచవచ్చును. రహస్యంగా ఆయనను ఒప్పుకొనుచుండ వచ్చును. అయితే వారిదైనందిన జీవితల్లో దీనిని బహిరంగముగా తెలియపర్చుటకు వెనుకాడు చున్నారు. ఆయనతో లెక్కింపబడుటకు వారికి ధైర్యము లేకపోయింది.

క్రీస్తుయొక్క ఈ మాటలను నీవు విన్నావా? "ప్రయాసపడి భారము మోసికొను చున్న సమస్త జనులారా నాయొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును. నేను సాత్వికుడను దీనమనసుగలవాడను గనుక మీమీద నాకాడి ఎత్తుకొని నాయొద్ద నేర్చుకొనుడి; అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరుకును. ఏలయనగా నాకాడి సుళువుగాను, నాభారము తేలికగాను వున్నవి"(మత్త 11:28-30). ఆయన పిలుపును నీవు విన్నావా? మనుష్యుల యెదుట ఆయనను నీవు ఒప్పుకొన్నావా? నీ పాపముల విషయమై మారుమనస్సు పొందావా? బాప్తిస్మములో నీ ప్రభువుతో నీవు ఏకమయ్యావా?

- రాయ్ బీస్లే



# ఆయన చిత్తము జరిగించుటకు ఇష్టపడాలి

## *(Willing to do His will)*

**Leon Barnes**

సత్యమును గూర్చి నీకు నిజమైన ఆకలి యున్నదా? దేవుని వాక్యమును అర్థము చేసికొన డానికి నిజమైన తృష్ణ నీకున్నదా? నీజవాబు'అవునని' యుంటే చాలామంచిది.

యేసుచెప్పుమాటవినుః "ఎవడైనను ఆయన చిత్తము చొప్పున చేయ నిశ్చ యించు కొనిన యెడల ఆబోధ దేవుని వలన కలిగినదో లేక నాయంతట నేనే బోధించు చున్నానో వాడు తెలిసి కొనును" (యోహాను 7:17). దేవుని చిత్తాన్ని గ్రహించుకొనదానికి ఏదైనా ఒక సూత్రం ఉండియుంటే, యిదే అది. ఆయన చిత్తమును జరిగించుటకు ఇచ్ఛయించుకొనుటయే ముఖ్యమైనది.

'మీరు బైబిలునుండి యేమి చూపించినా ప్రయోజనం యేమీవుండదు, నేను మారను" అని కొందరు చెబుతారు. "మా కుటుంబము ఎప్పట్నించో ఈ విశ్వాసంలో యున్నది. నేనూ దానినే నమ్ముతాను" అని మరికొందరంటారు. యిట్టివారి మాటలు విన్నపుడు నేను గజిబిజి అయిపోను,దేవుని వాక్యములోని కనీస ప్రాథ మిక సత్యాలను వారు గ్రహించలేక పోవుచు న్నారని తలస్తాను. గ్రహించు కొనడంలో హృదయం, మేధస్సుకూడ ఇమిడియున్నవి.

దేవుని వాక్యం మనకిష్టమొచ్చినప్పుడు చూచుకొని మిగతా సమయాల్లో దాన్ని ముట్టుకోకుండ యుండడానికి ఒక రిఫరెన్సు పుస్తకం కాదు. అది జీవితం గూర్చి యున్నది. మన దైనందిన జీవితాన్ని నడిపించుటకది ఉద్దేశించబడినది. బైబిలు చేయుబోధ సూక్ష్మమైనది. దాని బోధకు లోబడువాని జీవితాన్ని అది పూర్తిగ మార్చును. దేవుని చిత్తాన్ని జరిగించుట కిష్టపడువాడు, బైబిలు దేవుని వాక్యమని పూర్తిగా నమ్మును. దాని ప్రకారము జీవించుటకిష్టపడును.


-లియోన్ బార్న్స్

**"ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నాతండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును. ఆ దినమందు అనేకులు నన్నుచూచి - ప్రభువా, ప్రభువా మేము నీ నామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్ళగొట్టలేదా? అని చెప్ప దురు. అప్పుడు నేను మిమ్మును ఎన్నడును ఎరుగను; అక్రమము చేయువారలారా, నాయొద్ద నుండి పొండని వారితో చెప్పుదును.**

మత్తయి 7:21-23

# యేసు సిలువ
## (Jusus and the Cross)

**- Willard Collins**



విశ్వవ్యాప్తము గా నశించిన మానవుల రక్షణ యేసు ప్రభువు, ఆయన సిలుపై కేంద్రీకృతమై యున్నది. 2000 సంవత్సరముల మట్టుకు ఆయన బలియాగము మానవులను దేవుని యొద్దకు చేర్చి యున్నది. సిలువ వేయబడక ముందు ఆయన హీనముగాహింసింపబడెను. రక్షకుని ఆయన శత్రువులు కొరడాలతోకొట్టిరి, వస్త్ర హీనుని చేసి గుద్దిరి, హేళన చేసిరి, ఆయన ముఖము మీద ఉమ్మిరి, అప్పుడాయనను సిలువవేసిరి. ఆ సిలువ సందర్భాన్ని మత్తయి ఇట్లు వ్రాసాడు; "వారు ఆయనను సిలువ వేసిన పిమ్మట చీట్లు వేసి ఆయన వస్త్రములు పంచుకొనిరి, అంతట వారక్కడ కూర్చుండి ఆయనకు కావలి యుండిరి" (మత్తయి 27:35-36). అనేక గంటల ఘోర బాధ నొంది గొల్గోతాపై యేసు మరణించెను.

### సిలువ ఒక గుర్తు

క్రైస్తవ్యము యొక్క గొప్ప సత్యములను సిలువ చూపించు చున్నది. మొదటిగా, సిలువ పాపపు అధోగతిని చూపించు చున్నది. ముక్కలైన గృహముల యందు జాతి, కుల ద్వేషములందు, అట్టి అనేక విషయాల్లో పాపపు గుర్తులను మనం కనుగొనవచ్చును. మానవునికి పాపపు నిజస్థితిని తెలియ జేయుటలో దేవుడు చేసిన గొప్ప ప్రయత్నమే క్రీస్తు యొక్క సిలువ.

దేవుని కుమారుని మరణానికి పాపానిదే బాధ్యత. లియో బోల్స్‌అను ప్రఖ్యాత సువార్తికుడు " క్రీస్తును సిలువ వేసిన పాపమును" గూర్చి బోధించగా నేను విన్నాను. ఆయన అజ్ఞానం అనే పాపమునుండి మొదలిడి, ద్వేషము, అసూయ, అబద్ధము, ధనాశ, నైతిక బలహీనత అను వాటిని గూర్చి బోధించారు. నైతిక బలహీనతను గూర్చి చెబుతు, "పిలాతు యేమి చేయవలెనో దానిని చేయడానికి నైతికంగా బహు బలహీనుడు. అతడు ధైర్యముగా ప్రవర్తింపలసి యుండెను గాని గౌరవప్రదమైన సూత్రములను విడనాడి నైతిక పిరికితనమును ప్రదర్శించెనని" చెప్పెను.

### కృపా బాహుళ్యత

క్రీస్తుయొక్క సిలువ దేవుని కృపా బాహుళ్య తను సూచించుచున్నది. సిలువపై యేసు చిందించిన రక్తము యొక్క శక్తి అందరికీ లభించును. దౌష్ట్యము శిక్షింప

బడాలని న్యాయము కోరుచుండగా క్రీస్తు మరణమువలన పాపమానవులకు దేవుడు కృపనను గ్రహించుచున్నాడు. పాపి శిక్షను పొందుటకు బదులు క్షమాపణను పొందుచున్నాడు.

మాదీయుల, పారశీకులనుండి దిగువ కథనము సేకరించబడినది: మాదీయ పారశీకుల శాసనములను ఎవడును మార్చవీలులేదు. వాటి శిక్షనుకూడా ఎవడు తప్పించుకోలేడు. కంటికి కన్ను, పంటికి పన్ను అవి విధించే శిక్ష. అయితే యువకుడొకడు వేరొకని కండ్లు పెరికి వేసెను గనుక అతని కండ్లు కూడ ఊడదీయబడాలి.

ఆ నేరస్థుడు న్యాయాధిపతి యొద్దకు కొనితేబడెను. అయితే ఆనేరస్థుని తండ్రియే ఆనాటి న్యాయాధిపతియై యుండెను. తండ్రియొక్క మెదడులో న్యాయము, కృప అను రెండు పరస్పర విరుద్ధ భావాలు పెనుగులాడ మొదలిడెను. అతడు తన కుమారుని ప్రేమించెను, అయితే న్యాయాన్ని కూడా ప్రేమించెను. అపరాధి క్షమింపబడాలిగాని ప్రేమ కృపకు మార్గము కనుగొనాలి.

దీర్ఘముగా ఆలోచించిన తరువాత, న్యాయాధిపతి తనకుమారునితో ఇట్లనెను: " నీ న్యాయాధిపతిగా శాసనమును నేను అమలు పరచాలి. దాని ప్రకారము నీవు ఊడబెరికిన రెండు కండ్లకు బదులుగా రెండు కళ్లు తీసి వేయబడాలి. నేను శాసనమును అమలు పరచకుండా యుండలేను. అయితే నీ తండ్రిగా, నా కండ్లలో ఒక దాన్ని నేను యిస్తాను. తద్వారా శాసనము అమలు చేయబడ్డాది". యిట్టి కృపను గూర్చి చెబుతు పౌలు ఇట్లన్నాడు. "అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడి పరచు చున్నాడు; ఎట్లనగా మన మింకను పాపులమై యుండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెను" (రోమా 5:8). క్రీస్తు సిలువ మానవుని యెడల దేవుని ప్రేమను కృపను ప్రకటించుచున్నది.

## రక్షణ శక్తి

క్రీస్తు సిలువ మానవ రక్షణ శక్తిని సూచించు చున్నది. "సిలువను గూర్చిన వార్త నశించుచున్న వారికి వెర్రితనముగాని రక్షింపబడుచున్న మనకు దేవుని శక్తి"యని పౌలు చెప్పెను (1 కొరింథీ 1:18). సిలువపై నున్న క్రీస్తు ద్వారా మానవుడు దేవునితో సమాధాన పరచబడును.

గొల్గొతా దగ్గర దేవుని కుమారుడు ఒక చేతితో పరలోక దేవుని, మరొక చేతితో మానవుని హృదయాన్ని కలిపారు. సిలువపైనున్న క్రీస్తు మానవుని దేవునితో కలుపుచున్నారు. మన రక్షకుడు కేవలం ఒక కొయ్యపై వ్రేలాడుట మాత్రమేకాదు, దానిపై ఆయన తన ప్రేమను మానవునికి కుమ్మరించెను. సిలువనుధ్యానించు నప్పుడు దేవుని ప్రేమను కృపను గమనించుము. దానిని యోహాను ఇట్లు పొందుపరచెను: "దేవుడులోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను" (యోహాను 3:16)

-విల్లార్డ్ కొలిన్స్

# విశ్వాసము (Faith)

-Hans J.Dederscheck



విశ్వాసమనునది నమ్మకము, రాజభక్తి మొదలగు వాటికి సంబంధించినది. యేసు క్రీస్తులో ప్రేమవలన విశ్వాసము కార్య సాధక మగునని పౌలు చెప్పెను (గలతీ 5:6). విశ్వాసము లేకుండా దేవునికిష్టుడై యుండుట అసాధ్యము (హెబ్రీ 11:6). అయితే ప్రేమలేని విశ్వాసము నిష్ప్రయోజనము (1 కొరింథీ 13). క్రియలులేని విశ్వాసము మృతము (యాకోబు 2:26). అందువలన మానవ జీవితంలో విశ్వాసము ఒక జీవనది వంటిది: విశ్వాసము రక్షించును,హెచ్చరించును, ఖండించును, తప్పు దిద్దును, విశ్వాసులను క్రీస్తులో పరిపూర్ణులుగా చేయును.

దేవుని విశ్వాసము వలన మానవ హృదయం పవిత్రపరచబడును (అపొ.కా. 15:9). విశ్వాసము వలన ప్రజలు తమ పాపముల విషయమై మారు మనస్సునొంది పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మము పొందిరి (అపొ.కా. 2:38). విశ్వాసము వలన మానవులు పరిశుద్ధ పరచబడుదురు (అపొ.కా. 26:18). ప్రపంచ జనాంగము లన్నియు విశ్వాసమునకు విధేయు లగునట్లు సువార్త ప్రకటింప బడుచున్నది. (రోమా 1:5). విశ్వాసమూలమున నీతి మంతులుగా తీర్చబడిన తరువాత మనకు దేవునితో సమాధాన మేర్పడును (రోమా 5:1).

ఒకే ఒక్క విశ్వాసమున్నది (ఎఫెసీ 4:5). ఆ విశ్వాసము పరిరక్షింపబడాలి. క్రైస్తవులు విశ్వాసమను డాలుతో తమ్మును తాము సంరక్షించుకోవాలి (ఎఫెసీ 6:16). క్రైస్తవులు విశ్వాసమునందు అభివృద్ధిజెందాలి (ఫిలిప్పీ 1:25). పౌలు ఇట్లు చెప్పుచున్నాడు: "పునాది మీద కట్టబడిన వారై స్థిరముగా ఉండి, మీరు విన్నట్టియు, ఆకాశము క్రింద ఉన్న సమస్త సృష్టికి ప్రకటింపబడినట్టియు ఈ సువార్త వలన కలుగు నిరీక్షణ నుండి తొలగిపోక విశ్వాసమందు నిలిచి యుండిన యెడల ఇది మీకు కలుగును" (కొలస్స 1:23). క్రైస్తవులు స్థిర విశ్వాసమును కనుబరతురు (కొలస్స 2:5). థెస్సలోనికయలో యున్న సహోదరుల విశ్వాసముతో కూడిన పనిని, ప్రేమతో కూడిన పరిచర్యను పౌలు జ్ఞాపకం చేసికొనెను (1 థెస్స 1:3). క్రైస్తవుని విశ్వాసము పరిరక్షింపబడాలి. అందువలన అపవాది తంత్రములను ఎదిరించునట్లు మనం దేవుని సర్వాంగ కవచమును ధరించుకొనాలని చెప్పబడింది. సత్యము, నీతి, శాంతి సువార్త, విశ్వాసము, రక్షణ, దేవుని వాక్యము, ప్రార్థన - యివి అపవాదిపై మనం ఉపయోగింప వలసిన అస్త్రములు. వాటిని మనం ఎల్లవేలళా ఉపయోగిస్తూనే యుండాలి. (ఎఫెసీ 6:10-18).

-హన్స్ జె. డేర్‌షెక్.

# విశ్వాసము - ప్రేమ
**(Faith .... Love)**

Dan Winkler

"యేసు క్రీస్తునందుండువారికి సున్నతి పొందుటయందేమియులేదు పొందక పోవుట యందేమియు లేదు గాని ప్రేమ వలన కార్యసాధక మగు విశ్వాసవేు ప్రయోజన కరమగును" (గలతీ 5:6).

ఊపిరిని మనం పీలుస్తాము, వదిలేస్తాము. యేసునందలి సమృద్ధి జీవంలోకూడా అట్లే, విశ్వాసము ద్వారా మనం యేసు యొక్క వాక్యము నంగీ కరిస్తాయి. ఆయన చెప్పింది నమ్ముతాము, లోబడ్తాము, ప్రేమ ద్వారా మన విశ్వాసాన్ని సంతోషంతో ప్రకటిస్తాము.

విశ్వాసము వివిధ సైజులలోను, పరిమాణా లలోను లభించును;

**1. అల్పవిశ్వాసము :** "అల్పవిశ్వాసు లారా"యని యేసు అన్నారు. ఆందోళనను గూర్చి (మత్త 6:30-31), భయాన్ని గూర్చి (మత్త 14:31) మరియు మానవ తలంపులను గూర్చి ఆయన ఆ పదాన్ని ప్రయోగించారు.

**3. వెనుదీయు విశ్వాసము :** మనము నశించుటకు వెను తీయువారము కాక ఆత్మను రక్షించుకొను విశ్వాసము కలగిన వారమై యుండాలి (హెబ్రీ 10:39).

**4. బలమైన విశ్వాసము :** ఒక శతాధిపతియు కనాను స్త్రీయు ప్రదర్శించిన బలమైన, గొప్ప విశ్వాసము మనకు ప్రోత్సాహకరం (మత్త 8:10; 15:28).

విశ్వాసము వివిధ సైజులలో కూడా యుంటాది; ప్రేమ అయితే వివిధ రీతులుగ వ్యక్తమవుతాది :

1. మనం దేవుని ప్రేమించి విధేయత చూపుతాము. నిజమైన ప్రేమ విధేయత చూపునని ఆయన మనకు చెప్పారు. (1 యోహా 5:2).

2. మంచిని మనం ప్రేమిస్తాము. సజ్జన ద్వేషులకు మనం బలి కాకూడదు. జాగ్రత్త పడాలి (2 తిమోతి 2:3).

3. మంచివారిని, దేవునికి చెందిన వారిని మనం ప్రేమింతుము. మనం యేసువారమని దీనిని బట్టియే లోకము మనలను గుర్తించును (యోహాను 13:34-35).

4. దేవుడు లేని వారిని ప్రేమించి వారికి మనం సత్యం బోధింతుము. ఈ లోకస్థులు క్రీస్తులేని వారును దేవుడులేని వారునై యున్నారు (ఎఫెసీ 2:12). వారికి యేసు యొక్క మహిమలను, విశ్వాసము యొక్క ఆశీర్వాదములను మనం సంతోషముతో పంచుకొంటాము (మార్కు 16:16).

ఏది ప్రయోజనం? "ప్రేమ ద్వారా కార్యసాధకమగు విశ్వాసమే ప్రయోజనం"!

-డేన్ వింక్లర్

# నేను పాపము చేసాను
## (I have Sinned)


Ron Stough

"నే పాపము చేసాను" అనే మూడు
ాటలు చెప్పడానికి మానవునికి చాలా
ష్టమ వుతాది. లేఖనాల్లో వందలాది
జలను గూర్చి చెప్పబడినా, వారిలో 11
ంది మాత్రమే ఈ మాటలను చెప్ప
లిగారు.

మానవుడు ఏదో ఒక కారణంవలన తన
ప్పిదముల నొప్పుకొనుటకు వెనుకాడు
న్నాడు. అయితే దేవుడతనిని అంగీకరింప
ీక్షిస్తే మట్టుకు అతడు పాపినని అంగీక
ంచుటకు సిద్ధపడాలి. 1 యోహాను 1:8,9
ట్లు చెప్పుచున్నది : "మనము పాపములేని
ారమని చెప్పుకొనిన యెడల, మనలను
నమే మోసపుచ్చుకొందుము; మరియు
నలో సత్యముండదు. మన పాపములను
నము ఒప్పుకొనిన యెడల ఆయన
మ్మదగిన వాడును నీతిమంతుడును గనుక
యన మన పాపములను క్షమించి సమస్త
ర్నీతి నుండి మనలను పవిత్రులనుగా
యును."

ఆధునిక ప్రపంచంలో 'పాపము' అనే
ాట వాడదగినది కాదు! పాపమును
ర్ణించుటకు ప్రజలు రకరకాల పదాలను
ాడతారు గాని పాపమును పాపమని
లుకరు. అయితే పాపము యదార్థమని
బిలు బోధించు చున్నది. మరియు
పియైన వానిని దేవుడంగీకరించదని అది
ధించుచున్నది. మన పాపములను మనం
ప్పుకొనకముందు దీనిని గ్రహించాలి.

పాపం యదార్థమని మానవుడు గ్రహిం



చుట యేగాక పాపము వ్యక్తి గతమైనదని
గ్రహించాలి. అందరును పాపము చేసితిరని
లేఖనములు బోధించుచున్నవి (రోమా
3:23). అయితే మన పాపములను గాక
యితరుల పాపములను గూర్చి చెప్పడానికి
మనం అనేకసార్లు ఆతురుత పడుచు
యుంటాము!

పాపము తనకేమి చేసిందో తప్పిపోయిన
కుమారునివలె గ్రహిస్తేనే గాని, మానవునికి
"బుద్ధిరాదు" (లూకా 15 :17). పాపియైన
ఈ యౌవనస్థునికి బుద్ధి వచ్చినప్పుదతడు
పందుల కొంపలో యున్నట్లును, పాపము
వలన అతడ క్కడ యున్నట్లును గ్రహింప
యినది. పాపము మనలను పందుల
సహవా సములోనికి నడిపించునని గ్రహించి
నప్పుడు మనము మారు మనస్సుపొంది ఆ
రొంపులో నుండి బయటపడ ప్రయత్ని
స్తాము. పాపముల విషయమై మారు
మనస్సు పొంది దేవునికి లోబడ్తాము.

-రాన్ స్టౌ

# మారు మనస్సు కఠినమైన ఆజ్ఞా?

## (Repentance : The hardest Command?)

David W. Chadwell

బైబిలు చేయు బోధలలో, పాపముల విషయమై మారుమనస్సును గూర్చిన మన బాధ్యతను చాల తక్కువ గ్రహించుకొనుచున్నాము. బైబిలు దిగువ సంగతులను ప్రకటించుచున్నది : 1. మానవ జీవనంలో పాపం ఒక వాస్తవం 2. ప్రతివాడు మారు మనస్సు పొందాలి. ఆదాము హవ్వల నుండి ఇశ్రాయేలీయులు నేర్చుకోవలసిన మొదటి పాఠం అది (ఆది.కా. 2,3). మానవ చరిత్ర అంతటిలోను ఆది నుండి అంతము వరకు పాపముల విషయమైన మారుమనస్సును గూర్చి బైబిలు చెప్పుచున్నది. పాపులు మారుమనస్సు పొందవలెనని ఆజ్ఞాపించుచున్నది మరియు ప్రజలు మారు మనస్సుపొంద బాధ్యులని ప్రకటించుచున్నది.

మానవుడు మారుమనస్సు పొందగా దేవుని పై దాని ప్రభావమును లేఖనములు తెలియ జేయుచున్నవి. ఒకని జీవితంలో యున్న పాపములు క్షమింపబడుటకు మారు మనస్సు అత్యవసరం (అపో.కా. 2:38). ఒకని పాపములు తుడిచి వేయబడాలన్నా, ప్రభువు సముఖమున విశ్రాంతి పొందాలన్నా అతడు మారుమనస్సు పొందాలి (అపో.కా. 3:19).

మారుమనస్సు అనగా యేమిటో తెలిసికోకుండా ఒకడు మారుమనస్సు ఎట్లు పొందుతాడు? యేసు ప్రభువు, అపొస్తలులు, క్రొత్త నిబంధన లేఖనములు బోధించిన మారుమనస్సును గూర్చి తెలిసికోకుండా ఒకడు మారు మనస్సు ఎట్లు పొందుతాడు! మారు మనస్సును అర్థం చేసికోవాలి! మారుమనస్సు లేకుండా విశ్వాసము బాప్తిస్మము అనునవి వ్యర్థమే, అవి క్రీస్తులో క్రొత్త జీవితాన్ని కలుగజేయనేరవు.

మారుమనస్సు అనగా నీ జీవితమును మార్చుకొనుట. నీ జీవితాన్ని పాపమునుండి మళ్లించి దేవుని వైపుకు త్రిప్పుటయని అర్థము. మారుమనస్సు నీ హృదయ పరిస్థితిని మార్చు టకు నడిపించునట్లు మనస్సును మార్చు కొనుట. అది నీ జీవితాన్ని మార్చుటకు సహ కరించుటలో నీ ప్రవర్తనను మార్చుటయని ఒకరు చెప్పారు. ఇందంతయు సత్యమే. అయితేనీ దైనందిన చర్యలలో దాని అర్థము నెరుగుదువా?

తప్పిపోయిన కుమారుని ఉపమానములో యేసు మారుమనస్సు యొక్క అర్థాన్ని వివరించారు (లూకా 15:11-24). ఒక మనుష్యుని చిన్న కుమారుడు తనకు వయసు రాగానే, తనతండ్రి యొక్కయు అన్నయొక్కయు అధీనమునుండి తప్పుకోవాలను కొన్నాడు. అతని యువక వయస్సు, అహంభావము అట్లు నడి పించాయి. ఆస్థిలో తనకు వచ్చు భాగమునడిగి దానిని పొంది అతడు దూర దేశమునకు పోయాడు. అతడు తన ఆస్థి నంతటిని దుర్వ్యాపారము వలన పాడు చేసి కొనెను. అదంతయు ఖర్చు అయి పోయిన తరువాత ఆదేశములో గొప్ప కరవు సంభవింపగా అతనికి తినుటకు ఎవడును ఏమియు ఇయ్యకపోయెను. అతడు

యూదుడై యిుండియు హేయంమైన పందులు మేపు ఉద్యోగమునకు కుదిరెను లేవీ 11:2, 4,7,8,). ఆకలికి తట్టు కొనలేక అతడు పందులు తినుపొట్టుతో తన కడుపును నింపు కొనగోరెను.

అట్టి అత్యవసరపరిస్థితిలో అతడు బుద్ధి తెచ్చుకొన్నాడు. తన కంటే తన తండ్రి సేవకులు మంచి స్థితిలో యున్నారని అతడు గ్రహించుకొనెను. అతడు తన తప్పులను గూర్చితానే బాధ్యుడనని గ్రహించుకొనెను. ఆ క్షణంలోనే అతడు దేవునికిని తన తండ్రికిని విరోధముగా పాపము చేసెనని గ్రహించుకొనెను. దాని నుండి బయట పడడానికి నిశ్చయించు కొనెను.

అది కఠినమైన నిర్ణయం! అతడులేచి తండ్రియొద్దకు వెళ్లి తన పాపము నొప్పుకొని, సేవకులలో ఒకనిగా చేర్చు కొనుమని అడుగుటకు నిశ్చయించు కొనెను. అట్టి విన్నపము చేయుటకు అతనికి హక్కేమియు లేదు. కుమారునిగా యుండే అర్హత అతడు కోల్పోయాడు. అయితే అతడు తిరుగు ప్రయాణం మొదలెట్టాడు. అది సుదీర్ఘ ప్రయాణం, అతని తండ్రి అతనిని అంగీక రిస్తాడా? అతని ఆకలి తీరునా? తండ్రి అతని గూర్చి సిగ్గు పడునా? సేవకులలో ఒకనిగానైనా చేర్చు కొనునా? ఫలితమేలాగున్న నుసరే, అతడు లేచి తిరిగి వెళ్లాడు.

మారుమనస్సుయొక్క శక్తివంతమైన వర్ణనయిది. మారుమనస్సును ఈ కథనము చక్కగా చిత్రీకరించుచున్నది. అతడు తన్నతాను మోసగించు కొనుట ముగించుకొని తన జీవిత నిజపరిస్థితిని సరిగా అంచనా వేసుకొన్నాడు, తన పాపమును, అపజయమును, పొరబాట్లను గ్రహించుకొన్నాడు, తన నిర్ణయాలను బట్టే తన జీవితంలో పాపము ప్రవేశించిందనే సత్యాన్ని అంగీకరించాడు. తన ప్రవర్తన విషయమైన తన భాధ్యతను పూర్తిగా అంగీకరించాడు. తన దుష్క్రియవలన తన తండ్రికి, దేవునికి వేదన కలిగించానని అంగీకరించాడు. అతని పనికిమాలిన ప్రవర్తనను మార్చుకొన్నాడు. పందుల పాకలో నుండి బయట పడ్డాడు. యింటికి చేరుకొన్నాడు, తననుగూర్చిన సత్యాన్ని ఒప్పుకొన్నాడు.

మనలను క్షమించే దేవుని తత్వాన్ని తండ్రిలో మనకు ప్రగాఢంగా హత్తుకొనేలాగ వర్ణించబడింది. చిన్న కుమారుడు యింటిని విడిచి వెళ్లిన నాటినుండి తండ్రి అతని కొరకు అనుదినం కనిపెట్టుచూనే యున్నాడు. దూరమున చింపిరి గుడ్డలతో అతడు కనబడగానే, తండ్రి అతన్ని గుర్తుపట్టాడు, అతడు పరుగెత్తికొని వెళ్లాడు, ప్రేమతో అతని మెడమీద పడి ముద్దుపెట్టుకొన్నాడు కౌగిలించుకొన్నాడు. కుమారుడు చేస్తున్న పాపపుటొప్పుకోలును సరిగ్గా విన్నాడో లేదో తెలియదు గాని కుమారుని మారుమనస్సు యదార్థం అని అతడెరుగును! అతన్ని కుమారునివలె అంగీకరించాడు, కుమారత్వాన్ని మరల ప్రతిష్ఠించాడు. గొప్ప విందు చేయించాడు. ఏలయనగా చనిపోయిన అతని కుమారుడు మరల బ్రదికాడు!

అదీ మారుమనస్సు. మన మారుమనస్సు యొక్క ప్రభావం దేవుని మీద అంత ఉంటాది. అది నీ జీవితంలో కూడ సంభవిస్తాది – నీవు మారు మనస్సు పొందినప్పుడు !!

-డేవిడ్ భాస్వెల్

# బాప్తిస్మము యొక్క సౌందర్యము
## (The Beauty of Baptism)

**DOCTRINE TO LIVE BY** - Mack Lyon



బైబిలు చదువువారు బాప్తిస్మమును గూర్చి అందు ఎక్కువ చెప్పబడినట్లు గమనించగలరు. క్రొత్త నిబంధ నలో దానిని గూర్చి వంద మారుల కంటే ఎక్కువ చెప్ప బడినది. క్రైస్తవ మత శాఖల వారు 'బాప్తిస్మమును' రకరకాలుగా జరిగిస్తారు. అయితే రక్షణను వెదకువాడు బాప్తిస్మమును గూర్చి తెలిసికొనాలి. దాన్ని సంశయించ కూడదు.

మత శాఖలవారు ఏదో ఒక రకమైన బాప్తిస్మాన్ని యిస్తారు. దానికే ఆ సభ్యులు కూడ లోబడ్తారు. వారికి బాప్తిస్మము యొక్క అర్థం తెలియదు. బాప్తిస్మం వారికొక సంఘ సంస్కారం, సంఘ ఆజ్ఞ, లేక ఆచారం, పట్టించుకోవలసిన పెద్ద సంగతేమీ కాదు.

కొందరు బాప్తిస్మము యొక్క భావాన్నే నిరాకరిస్తారు. క్రీస్తులో యున్న రక్షణకు దానికి సంబంధం లేదంటారు. పాపి దేవుని కృపవలన రక్షింప బడ్తాడు గనుక (ఎఫెసీ 2:8-10), బాప్తిస్మము పాపక్షమాపణ కొరకేలాగవుతాదని వారు తలస్తారు (అపో.కా. 2:38). లేఖనము లెప్పుడు స్వవిరుద్ధంగా యుండవు గనుక, పొరబాటు మనదేయని గ్రహించుకోవాలి. అందువలన బాప్తిస్మమనగా యేమిటో మనం తెలిసికొనుట చాల ప్రాము ఖ్యము.

అపొస్తలుడైన పేతురు ద్వారా పరిశుద్ధాత్ముడు లిఖించినమాట లలో మనకు సహాయం దొర కును. నోవహు కాలమునాటి జల ప్రళయ మును గూర్చి చెబుతు, "ఆ

ఓడలో కొందరు అనగా ఎనిమిది మంది నీటి ద్వారా రక్షణ పొందిరి. దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది; అదేదనగా శరీర మాలిన్యము తీసివేయుట కాదుగాని యేసుక్రీస్తు పునరుత్థాన మూలముగా దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షినిచ్చు ప్రత్యుత్తరమే" (1 పేతురు 3:20-21).

"బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది" యను మాటను చదువరి గ్రహించాలి. యేసు క్రీస్తు పునరుత్థాన మూలమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది యని చదువగలిగితే ఇంకా మంచిది. బాప్తిస్మము పొందుటలో ఒకడు సంఘ నియమానికి లోబడుట కాదు, ఒక ఆచారానికి కట్టుబడుట కాదు గాని అతడు క్రీస్తు యొక్క మరణ సమాధి పునరుత్థానములను సజీవముగా మరల చిత్రీకరించును, అట్లు చేయుటలో అతడు రక్షింపబడును (రోమా 6:3-4).

దానిని బలపర్చుచు పేతురుద్వారా పరిశుద్ధాత్ముడు, "అది శరీరమాలిన్యమును తీసివేయుటకు కాదు" అని చెప్పెను. అది మురికిని పోగొట్టుకొనుటకు చేసే స్నానము కాదు. బాప్తిస్మపు క్రియను చూచు అవిశ్వాసికి అది స్నానమువలె కన్పించ వచ్చును, గాని అది నీటిలో ముంచడము బాప్తిస్మము.

బాప్తిస్మము స్నానం కాకపోతే, అదేమిటి? అది దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షి నిచ్చు ప్రత్యుత్తరమే. అంటే బాప్తిస్మము పొందితే దేవుని యెదుట మన మనస్సాక్షి నిర్మలంగా యుండునన్నమాట! సరిగ్గా అర్థం చేసుకొంటే, రక్షణ మానవుని దాన ధర్మ క్రియల వలన గాక, యేసు క్రీస్తు యొక్క మరణ సమాధి పునరుత్థానముల మూలముననేయని బాప్తిస్మం వక్కాణించు చున్నది. యేసు క్రీస్తు యొక్క రక్తములో ఒకడు తన పాపములను కడిగివేసుకొను సమయాన్ని బాప్తిస్మము సూచించును (ప్రక 1:5).

- మేక్ లేయన్

> **" క్రీస్తు యేసు లోనికి బాప్తిస్మము పొందిన మన మందరము ఆయన మరణము లోనికి బాప్తిస్మము పొందితి మని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో ఆలాగే మనమును నూతన జీవము పొందిన వారమై నడుచు కొనునట్లు మనము బాప్తిస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడ పాతి పెట్ట బడితిమి. "**
>
> **రోమా 6:3-4.**

# ఇరుకు మార్గము

## (The Narrow Way)

**Bobby Dockery**

జీవితం అనేక నిశ్చయతలతో కూడినదని యేసు బోధించారు. జీవితంలో ప్రాథమికంగా విశాల మార్గమునో లేక ఇరుకు మార్గమునో ఎంచుకోవలసి వస్తాది. యేసు ఇట్లు చెప్పారు: "ఇరుకు ద్వారమున ప్రవేశించుడి; నాశన మునకు పోవు ద్వారము వెడల్పును, ఆదారి విశాలమునైయున్నది; దాని ద్వారా ప్రవేశించు వారు అనేకులు. జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆదారి సంకుచితమునై యున్నది; దాని కనుగొనువారు కొందరే" (మత్తయి 7:13-14).

శిష్యత్వపు మార్గము సులువైనదని, బాధ రహితమైనదని యేసు నటించలేదు. ఆయన కష్టాన్ని గూర్చి బాధలను గూర్చి బోధించారు. అయితే సులభమైన మార్గమొకటున్నది. అది మరణానికి, నాశనానికీ, దేవుని నుండి నిత్యము వేరైపోడానికి నడిపిస్తాది; క్రైస్తవ మార్గము ఇరుకు మార్గమని యేసు ఎందుకు చిత్రీ కరించారు? ఏయలయనగా;

**1. శిష్యత్వపు షరతులు ఇరుకైనవి:** మత్తయి 7:21; 16:24. ఒకడు హిందువుగా, బౌద్ధునిగా, ముస్లిముగా జన్మించ వచ్చునుగాని, క్రైస్తవుడుగా జన్మించలేడు. ఒకడు తిరిగి జన్మించాలి! (యోహాను 3:3-5). అంటే ఒకడు స్వతహాగా నిశ్చయించుకోవాలి, నిర్ణయించు కోవాలి; ప్రయత్నం అవుసరం. యేసు క్రీస్తు పరిపూర్ణవిధేయతను కోరుచున్నారు (లూకా 6:46; హెబ్రీ 5:8-9).

**2. సత్యము సంకుచితమైనది ;** (యోహాను 8:32). సత్యములో అసత్యాన్ని ఇనుమడింప జేయడానికి దాన్ని మనం విశాల పరచలేము! ప్రతివాని ఆలోచనలకు సరి పడునట్లుగా సత్యం సాగేదికాదు. గణితజ్ఞుడు ఒక గణిత సూత్రమునకు జవాబును కనుగొన్న ప్పుడు దానిని మార్చలేము. దాని జవాబు సంకుచితం. ఔషధములు తయారు చేయువారు ఆయా సూత్రములను సంకుచితంగా పాటిం చాలి. దాని తత్వాన్ని బట్టి సత్యం సంకు చితం! "క్రీస్తు బోధ యందు నిలిచి యుండక దానిని విడిచి ముందునకు సాగు ప్రతివాడును దేవుని అంగీకరింపని వాడు; ఆ బోధయందు నిలిచి యుండువాడు తండ్రిని కుమారుని అంగీక రించువాడు" (2యోహాను : 9).

**3. సిలువ శిక్షణ సంకుచితమైనది ;** యేసు గెత్సెమనేలో ప్రార్థించినప్పుడు ఆయన ఎంచుకోవలసినవి సంకుచితంచేయబడినవి. తండ్రియైన దేవుని చిత్తాన్ని జరిగించడానికి ఆయన సిలువను ఎంచుకోవలసినదే. క్రైస్తవ జీవితం మననుండి కూడా క్రమశిక్షణను ఆదేశించుచున్నది ( తీతు 2:12).

మనం విశాల మార్గమును గాని, ఇరుకు మార్గమును గాని ఎంచుకోవాలి. విశాల మార్గము సులభంగా, తేలికగా, ఆకర్షణీయంగా కనబడవచ్చు. ఇరుకుమార్గం కష్టతరంగా, శ్రమతో కూడిన దానిగాకనబడ వచ్చు. అయితే చివరకు విశాల మార్గము నాశనమును, ఇరుకు మార్గము జీవమును ప్రసాదించును.

-బాబి డోక్రీ

# సత్య సంబంధులు ఎవరు?
## (Who is of the Truth?)

Jerry Jenkins



"నేను సత్యమును అనుసరించు చున్నానా? యని భక్తి పరులైనవారు తరుచు ఆలోచిస్తారు. సత్యమును వెండింబచుట అత్యవసరం. సత్యమును వెండింపక పోతే ప్రభు వుతో సహవాసమును కోల్పోయినట్లే. "ఆయనతో కూడ సహవాసముగలవారమని చెప్పు కొని చీకటిలో నడిచిన యెడల మనమబద్ధ మాడుచు సత్యమును జరిగింప కుందుము" (1 యోహాను 1:6). అంతే గాక, సత్యము క్రియాజనకమైనది, క్రియతో కూడినట్టిది. మనము వెలుగులో నడవాలి. సత్యమును జరిగించాలి.

మనం సత్యసంబంధులమని ఎట్లు ఎరుగుదుము? అట్టిది అసాధ్యమని కొంద రంటారు. మరి కొందరేమో మన మనో భావ ములను బట్టి తెలిసికో గలమంటారు, లేదా దేవుడే నేరుగా తెలియజేస్తాడంటారు, అయితే ప్రశ్నయేమంటే, నేను సత్యసంబంధు డనని ఎట్లు నిర్ధారించుకోగలను?

సరియైన జవాబుకొరకు ప్రభువునొద్దకు వెళ్ళుదము: "అందుకు పిలాతు నీవు రాజువా అని ఆయనను అడుగగా యేసు - నీవన్నట్టు నేను రాజునే; సత్యమును గూర్చి సాక్ష్యమిచ్చుటకు నేను పుట్టితిని; ఇందు నిమిత్తమే యీలోకమునకు వచ్చితిని, సత్య సంధియైన ప్రతివాదును నామాట వినున నెను. అందుకు పిలాతు సత్యమనగా యేమిటి? అని ఆయన నడిగెను (యోహాను 18:37). నీవు సత్యసంబంధివైతే యేసు మాటలను దిగువ విషయాల్లో వింటావు :

1. బాప్తిస్మమును గూర్చి ఆయన మాటను విన్నావా? "నమ్మిబాప్తిస్మము పొందిన వాడు రక్షించబడును; నమ్మనివానికి శిక్ష విధించబడును" అని ఆయన చెప్పెను (మార్కు 16:16).
2. ఆత్మలను సంపాదించువిషయంలో ఆయన స్వరము విన్నావా? నన్ను వెంబ డించు, మిమ్మును మనుష్యులను పట్టుజాలరులుగా చేతునని ఆయన చెప్పారు (మత్తయి 4:19).
3. ఇచ్చుటను గూర్చి ఆయన మాట విన్నావా? "పుచ్చుకొనుటకంటే ఇచ్చుట ధన్యమైనదని" ఆయన చెప్పారు (అపో. కా. 20:35).
4. ప్రార్థనను గూర్చి ఆయన స్వరము విన్నావా? ''వారు విసుగక నిత్యము ప్రార్థన చేయుచుండవలెనని వారికొక ఉపమానము చెప్పెను" (లూకా 18:1).
5. విధేయతను గూర్చిఆయన స్వరము విన్నావా? "నేను చెప్పు మాటల ప్రకారము మీరు చేయక ప్రభువా ప్రభువా అని నన్ను పిలుచుట ఎందుకు? (లూకా 6:46). "ప్రభువా ప్రభువా అని నన్ను పిలుచు ప్రతివాదును పరలోక రాజ్యములో ప్రవేశింపడుగాని పరలోక మందున్న నా తండ్రి చిత్తము ప్రకారము జరిగించువాడే ప్రవేశించును" (మత్త 7:21).

-జెర్రీ జెంకిన్స్

# కొందరే ఎందుకు రక్షింపబడ్తారు?
# (Why are few Saved?)

Kenneth McClain

"ప్రభువా రక్షణ పొందువారు కొద్ది మందేనా? అని ఒకడు యేసును అడిగాడు (లూకా 13:23). మానవ జాతిలో ఎక్కువ మంది నశింతురని మత్తయి 7:13,14; 22:14లో యేసు వక్కాణించారు. మరియు రక్షింపబడువారు కొందరే అని ఆయన చెప్పారు. కొందరే అనగా ఎందరు?

యోహాను ఇట్లు వ్రాసాడు; "అటు తరువాత నేను చూడగా, ఇదిగో ప్రతి జనము లో నుండియు ప్రతివంశములో నుండియు వచ్చి, యెవడును లెక్కింపజాలని యొక గొప్ప సమూహము కనబడెను. వారు తెల్లని వస్త్రములు ధరించుకొనిన వారై ఖర్జూరపు మట్టలు చేతబట్టుకొని సింహాసనము ఎదుటను, గొర్రెపిల్ల ఎదుటను నిలబడిరి... " (ప్రకటన 7:9). అవును భూమి మీద ఉద్భవించిన, జీవించుచుండిన జనాభాతో చూస్తే రక్షింపబడు వారు కొద్ది మందియే. ఈ లోకం లో జీవించిన వారందరి సంఖ్యతో పోల్చితే కోటానుకోట్లు రక్షింపబడినా వారు కొద్ది మందే కదా?

అందరు రక్షింపబడాలని దేవుడు కోరుట లేదా? 2పేతురు 3:9 ఇట్లు చెప్పుచున్నది: " కొందరు ఆలస్యమని ఎంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాదు గాని ఎవడును నశింపవలెనని యిచ్ఛయింపక అందరు మారు మనస్సు పొందవలెనని కోరుచు మీ యెడల దీర్ఘశాంతము గల వాడై యున్నాడు." అందరు రక్షింపబడ వలెనని దేవుడు కోరుచున్నారు. వారు రక్షింపబడునట్లు సువార్తను నమ్మకముగా చాటించే బాధ్యత మనది. రక్షింపబడువారు కొద్దిమందే ఎందువలన? అనునది ప్రశ్న.

1. అనేకులు తేలిక మార్గమును ఎంచుకొందురు గనుక కొద్దిమందే రక్షింపబడ్తారు (మత్త 7:7,8; 13,14). దేవుని కటాక్షము కొరకు మనం వెదకాలి, తట్టాలి, అడగాలియని యేసుబోధించారు.
2. అనేకులు సువార్తను వినరు గనుక రక్షింపబడువారు కొందరే. మత్తయి 22:1-13 లో అనేకులు పరలోక సంబంధమైన విషయాల్లో గాక ఈ లోక సంబంధ విషయాల్లో ఆసక్తి గలవారై యున్నట్లు ఆయన ఒక ఉపమానాన్ని చెప్పారు. నేడాసంగతి ఎంత సత్యమో!
3. అనేకులు చివరి ఘడియవరకు కనిపెట్టుదురుగనుక రక్షింపబడువారు కొందరే. లూకా 13:22-28లో రక్షణను అనేకులు ఆఖరి గడియలో వెదుకుతారని ఆయన చెప్పారు. తీర్పు దినాన్న రక్షణను వెదికితే అప్పటికేచాల ఆలస్యం.

ప్రతి తరములోను యున్న ప్రతివారిలోను ఒక్కడు తప్ప అందరూ రక్షింపబడితే దేవుని దృష్టిలో రక్షింపబడిన వారు కొందరే! కొందరే ఎందుకు రక్షింపబడతారో మన ప్రభువు బోధించారు. రక్షణను మనం శ్రద్ధగా వెదకాలి. ప్రభువునెదుర్కొనుటకు భక్తితో సిద్ధపడాలి.

-కెన్నెత్ మెక్క్లెయిన్

# దేవుడు విధేయతను కోరుచున్నాడు
## (God Requires Obedience)

- D.R. Boggs

"బలులు అర్పించుట కంటె ఆజ్ఞను గైకొనుటయు పొట్టేళ్ళ క్రొవ్వు అర్పించుట కంటె మాట వినుటయు శ్రేష్టము"(1 సమూ 15:22).

రాజైన సౌలు అమాలేకీయులను హత మార్చిన తరువాత పై మాటలను ప్రవక్తయైన సమూయేలు అతనితో చెప్పాడు. అమాలేకీయు లను వారి సమస్తాన్ని నాశనం చేయుమని దేవుడు సౌలుకు ఆజ్ఞాపించెను. సౌలు అమాలేకీ యుల రాజగు అగగును, గొర్రెలలోను, ఎడ్లలోను క్రొవ్విన వాటిని నిర్మూలము చేయక తీసికొని వచ్చెను. ఆ జంతువులను. దేవునికి బలియిచ్చుటకు తీసికొని వచ్చెను. ఆ జంతువులను దేవునికి బలియిచ్చుటకు తీసికొని వచ్చితినని సౌలు ఒక సాకు చెప్ప బలికెను. అమాలేకీయుల నందరినీ, వారి సమస్తాన్ని నాశనం చేయకుండా సౌలు విఫలుడయ్యెను.

నాడు దేవుడెట్లు యోచించెనో, ఈ నాడును అంతే. దేవునికి మనం బలి ఇయ్యాలని యేమి ఎంచుకొన్నా దానికంటే ఆయన విధేయతను ఎక్కువ కోరుచున్నారు. బలిపీఠముముల మీద ఈనాడు బలులర్పించము, నిజమే. అయితే దేవునికి మనం ఇంకా సంపూర్ణ విధేయతను చూప ప్రయత్నిస్తాము. మనం ఒక్కోసారి అబ్రాహాము సంతానము వారివలె, దేవుని కిష్టమై నదిగాక మనకేది యిష్టమోదానికే చేయ ప్రయత్నిస్తాము.

మన అభీష్టమునకు వ్యతిరేకముగా యున్న లేఖనముల దగ్గరకు వచ్చుసరికి, వాటికి వేర్వేరు భావార్థాలు చెప్పబూను కొంటాము, మన ప్రియులు మిత్రులు కొందరు దేవుని వాక్యానికి వ్యతిరేకముగా జీవించుచుండ వచ్చును. అయితే దేవుడు వారి చేష్టలను పట్టించుకోడని తలస్తాము. దేవుని కనుకూలంగా జీవించడానికి ప్రయత్నించము.

దేవుని ఆలయములో బంగారము, వెండి ఎంత సేకరించగలమోయను దానిని బట్టి దేవుడు సంతోషించరు. ఎంత అందమైన, ఖరీదైన ఆలయములో ఆయన నారాధించు చున్నామోయను దానిని బట్టి ఆయన సంతోషించరు సరిగదా ఆయన మన హృదయపు పరిస్థితి తన్నుతాను తగ్గించు కొనునట్టిదో కాదోయను దానిని బట్టి సంతోషించును. ప్రభువా, నీ చిత్తమే సిద్ధించును గాకయని చెప్పిదాన్ని జరిగించా లి. దేవునికామోద యోగ్యులైన వారు, తాము అర్పించేది దేవునికి బదులు తామే నిర్ణయించుకోరు. వారు విధేయతతో తగ్గించుకొనిన పవిత్రహృదయాన్ని దేవునికి అర్పిస్తారు. వారు దేవుని నిత్య వాక్యాన్ని నేర్చుకొంటూ దాని ప్రకారము జరిగిస్తారు.

- డి.ఆర్. బాగ్స్

# రక్షణ గొలుసు

## (THE CHAIN OF SALVATION)

**Johnny Ramsey**

ఒక గొలుసులో యున్న ప్రతి లింకు చాలా ప్రాముఖ్యం. ఏదో ఒక లింకు తెగిపోయినా, విడిపోయినా ఆగొలుసు విలువ యేమీ వుండదు. ఈ సూత్రం బైబిలులో మనకు విశదంగా కన్పడతాది. మనల్ని రక్షించ దానికి అనేక సంగతులు అవసరం. క్రీస్తు మనలను రక్షించును. మనం తెలిసి కోవలసినదంతా అంతే అని కొందరంటారు! అయితే లేఖనముల ప్రకారము రక్షణ అనేక సంగతు లతో ముడివడి యున్నది.

ఉదాహరణకు రోమా 8:24లో మనము నిరీక్షణవలన రక్షింపబడితి మని చెప్పబడెను. అయితే ఎఫెసీ 2:8 లోమీరు విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడి యున్నారని చెప్పబడెను. రోమా 5:10లో క్రీస్తు జీవించుట వలన రక్షింపబడి యున్నామని పౌలు చెప్పెను. ఎఫెసీ 1:7లో క్రీస్తు రక్తము ద్వారా విమోచనము కలుగునని చెప్పబడెను. యోహాను 3:16లో విశ్వాసము ఆ రక్షణలో మరి యొక లింకు అని చెప్పబడెను. 2 కొరింథీ 7:10లో "దైవచిత్తానుసారమైన దుఃఖము రక్షణార్థమైన మారు మనస్సును కలుగజేయునని చెప్పబడెను. ఇంకా, యేసే క్రీస్తని ఒప్పుకొనడం కూడా రక్షణ మార్గములో భాగమని రోమా 10:9-10లో పౌలు వక్కాణించెను.

ఆపాయింట్ వరకు మత శాఖల వారందరు అంగీకరిస్తారు. బైబిలు ఎంతోవిపులముగా బోధించు చున్నప్పుడు దానికి వ్యతిరేకముగా ఇంకోదానిని ఏలాగు నమ్మగలము? ఇప్పుడు రక్షణగొలుసులో రెండు ప్రాముఖ్యలింకుల దగ్గరకు వచ్చాము. 1పేతురు 3: 21లో ఇట్లున్నది: "దానికి సాదృశ్యమైన బాప్తిస్మము ఇప్పుడు మిమ్మును రక్షించుచున్నది. అదేదనగా శరీరమాలిన్యమును తీసివేయుట కాదుగాని యేసు క్రీస్తు పునరుత్థానమూలముగా దేవుని విషయము నిర్మలమైన మనస్సాక్షి నిచ్చు ప్రత్యుత్తరమే". "నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడునని యేసు చెప్పెను (మార్కు 16:16).


ఈ రక్షణ గొలుసులో యున్న మరి యొక లింకు మత్తయి 10:22లో యున్నది. "అంతము వరకును సహించిన వాడు రక్షింపబడును". అవును దేవుని బిడ్డయైన వాడు ఓర్చుకోవాలి. లేని యెడల నశించి పోవును.

రక్షణ విషయంలో ఇద్దరు పాత్రధారు లున్నారు. దేవుడొక పాత్రను, మానవుడు మరి యొక పాత్రను నిర్వహించాలి. దేవుడు తన పాత్రను నిర్వహించేసారు. అయితే మనం మన పాత్రను నిర్వహించామా? ఆయన ఆజ్ఞలకు లోబడక పోతే నిర్వహించలేము. రక్షణ గొలుసులో ఏ ఒక్కలింకు వీడిపోకుండా జాగ్రత్తపడుదము. నీవు ఆ గొలుసును తెంపేసావా?

- జానీ రామ్సే

# కృపచేత రక్షింపబడుట
## (Saved by Grace)

- Cleon Lyles



"మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడి యున్నారు. ఇది మీవలన కలిగి నది కాదు. దేవుని వరమే అది క్రియల వలన కలిగినదికాదు గనుక ఎవడును అతిశయ పడవీలులేదు" (ఎఫెసీ 2:8-9).

బైబిలులో అతితేలికయైన మాటలు కొన్నిసార్లు అర్థం చేసికొనడం కష్టమని పిస్తాది. వీటి విషయమై ఎక్కువ గందర గోళం జనింప జేయబడుట వలన అట్లనిపిస్తాది. మానవ కల్పిత సిద్ధాంత ములను తొలగించి పరిశుద్ధాత్మని పవిత్ర మైన బోధనెరుగుట అవసరం.

కృప అనగా అనుగ్రహం. మనం దేవుని కృపవలన రక్షింపబడితే అది దేవుని అను గ్రహమే. మనల్నిరక్షించాలని దేవుడుకోరు చున్నారు. రక్షణ దిశగా ఆయన గైకొనిన ప్రతి చర్యకూడ ఆయన అనుగ్రహపూర్వక మైనదే. ఆయన అనుగ్రహానికి మనం పాత్రు లము కాము. అందువలన అయోగ్యుని యెడల చూపిన అనుగ్రహమే కృప యన బడును.

మనలను మనమే రక్షించుకో జాలము. దేవుని యెదుట మనం చేసేది దేవునికి ఆమోద ముగా ఎంత వున్నా, మనమింకను కృపద్వారానే రక్షింప బడుదుము.

అట్లని మనం చేయవలసినది యేమీ వుండదని దీనియర్థము కాదు. దేవుని యొక్క కృపను అంగీకరిచడంతో ఆయనే చిత్తానికి విధేయత చూపుట అవసరం. యిదిమన జీవితకాలమంతయు సత్యం. అయినను ఆజ్ఞా పింపబడిన దంతయు చేసినను కూడా మనం నిష్ప్రయోజకులమైన దాసులమే. అందు వలన మనకాజ్ఞాపింపబడిన వాటిని చేయుట వలన రక్షణను సంపాదించు కొన్నామని చెప్పలేము!

మన హృదయం సరిగాయుంటే, అంతా బాగానే యుంటాది. మనం కోరబడిన దానిని తప్పక చేస్తాం. అయితే మనం దేవుని కృపను మరచిపోయి మన దానధర్మక్రియల వలన రక్షింపబడితిమని తలంచునప్పుడా హృదయ స్థితి సరిగా లేదని అర్థము.

మనము విశ్వాసము ద్వారా కృపచేతనే రక్షింపబడితిమి యను వచనమును గమ నించు ము. విశ్వాసము క్రియాజన కమైనది. కోరినట్లు చేసిన తరువాత ఆయన కృపపై ఆధారపడి యుందుము. మన హృదయం సరిగా యున్నందున ఆయన మనలను అంగీ కరించును. మరియు ఆయన ఆజ్ఞలకు చూపు విధేయత మన విశ్వాస మును పరిపూర్ణము చేయును. ఈ రీతిగా మనం ఆయన యందు విశ్వాసముంచి విధేయత చూపునప్పుడు కృప చేత రక్షింపబడు దుము. రక్షణను మనకు మనమే సంపాదించు కోలేము. గాని విశ్వాసషరతులకు లోబడిన వారమవుతాము.

- క్లియన్ లైల్స్

# The Question

Betty Burton Choate

Do you ever, in reflection,
Ask the question of yourself:
What am I, without the trappings?
With the trimmings gone, what's left?

Do I stand secure in proppings,
Bolstered up with what I own,
Finding strength in my possessions,
Daring not to stand alone?

Do my clothes hide inner weakness?
Is my house a crutch to me?
Is the shine of gold and silver
All the sparkle others see?


If my clothes were rags and tatters,
If my house were but a shell,
If I had no proud possessions
Would I fare then quite so well?

If I stood alone, with nothing,
Having neither wealth nor debt,
Could I still by strength of merit
Gain the hearts of those I met?

Even greater is the question
(I must search my very soul)
If I stood bereft and barren,
Would I, myself, feel whole?

# సిద్ధపరచబడిన గృహము
## (A HOME PREPARED)

- Tony Lalli



మన వాడుక భాషలో కొన్ని పదాలు విచారాన్ని కలిగిస్తాయి. అందులో ఏకాకి అనేది అనాథ అను పదం జాలిని పుట్టిస్తాది. ఏదైనా విపత్తు సంభవిస్తే అనాథలైన వారిని గూర్చి ప్రచారసాధనాలు తెలియజేస్తాయి. ఆ విపత్తులో వారు తమ గృహములను కోల్పోయి నిరాశ్రయులయ్యారని, అనాథలయ్యారని కొందరిని గూర్చి తెలియజేస్తాయి. యిది విచారకరం. అయితే అంతకంటే విచారకరమైన దేమంటే సిద్ధపరచబడిన ఒక గృహమున్నది. అది ఎవరికి కావాలో వారు దాన్ని గూర్చి ఎరుగరు, తెలిసికోడానికి ప్రయత్నించరు.

సిద్ధపరచబడిన కొన్ని గృహాలను గూర్చి బైబిలు చెప్పుచున్నది. ఏదెను వనం మానవుని మొదటి గృహంగా దేవునిచే సిద్ధపరచబడెను (ఆది. 2:8-17). "ఆదాము యొక్క గృహము పరదైసు. అతని సంతతిలో మంచివారికి గృహమే పరదైసు" అని ఒకాయన చెప్పారు. తప్పిపోయిన కుమారుడు కూడ సిద్ధపరచబడిన గృహంలోయుండేవాడు, గాని అతడు దాన్ని విడిచి పెట్టేసాడు (లూకా 15:11-32). "తన కవుసరమైన దానిని వెదుకుచు మానవుడు లోకమంతా ప్రయాణం చేయును. గాని యింటికి చేరుకొని దాని కనుగొనునని" జార్జిమూర్ అను గ్రంథకర్త వ్రాసాడు.


సిద్ధపరచబడిన మరియొక గృహాన్ని గూర్చి యేసు ప్రభువు చెప్పారు. మనం ఆయనతో కలిసి జీవించాలని ఆయన ఆహ్వానించు చున్నారు. "నా తండ్రి యింట అనేక నివాస ములు కలవు" (యోహాను 14:2). మన కొరకు దేవుడొక గొప్ప గృహాన్ని సిద్ధపరచి యుంచారు. మనం "ప్రభువునొద్ద నివసించు టకు ఇష్టపడు చున్నామని" అపో.పౌలు పలికాడు (2 కొరింథీ 5:1-9). మానవుడు తన నిత్యమైన ఉనికి పట్టుకు పోవుచున్నాడని ప్రసంగి 12:5 చెప్పుచున్నది. మనకొక గృహాము సిద్ధపరచబడి యున్నదని తెలిసికొనుట గొప్ప సంగతికాదా?

చివరిగా, మన కొరకు సిద్ధపరచబడిన ఈ గృహంలో యుండుటకు మనం సిద్ధపడాలని యేసు చెప్పెను. మన జీవితాలను స్థిరమైన బండయను పునాదిపై నిర్మించాలని మత్తయి 7:24-27లో ఆయన చెప్పెను. ఆయనే ఆ పునాది. నీ జీవిత గృహాన్ని ఎట్టిపునాదిపై నిర్మించు చున్నావు?

-టోనీ లల్లీ

# పురాతన రాజమార్గము
## (The Ancient Road)

- Tim Nichols




పూర్వం రోమీయులు తమ సామ్రాజ్యమంతటిలోను చక్కటి రాజమార్గములను నిర్మించారు. అవి శతాబ్దముల తరబడి వాడుకలో యున్నాయి. యూరపులోని కొన్ని రాజమార్గముల దిగువ రోమీయులు వేసిన రాజమార్గపు పునాదులుంటాయి. వారు వేసిన పురాతన రోడ్లమీదనే నేటి ఆధునిక రోడ్లు వేయబడ్డాయి. యూరపులో టూరిస్టులు ఆ పురాతన రోడ్లమీద వెళ్లి ఒక ప్రత్యేక అనుభూతిని పొందుతారు.

యేసు "నేనే మార్గమును, సత్యమును, జీవమునని" పల్కెను (యోహాను 14:6). కొందరు " నీతి మార్గమును అనుభవ పూర్వకముగా తెలిసికొని, తమకు అప్పగింప బడిన పరిశుద్ధమైన ఆజ్ఞనుండి తొలగిపోవుట కంటె, ఆ మార్గము అనుభవ పూర్వకముగా తెలియక యుండుటయే వారికి మేలు" అని పేతురు వ్రాసాడు (2 పేతురు 2:21). ప్రిస్కిల్ల అకుల

యనువారు అపొల్లో అనుయూదుని "చేర్చుకొని దేవుని మార్గము మరి పూర్తిగా అతనికి విశదపరచిరి (అపో.కా. 18:26). అబద్ధ ప్రవక్తలు పోకిరి చేష్టలననుసరించి నడుతురని, వారిని బట్టి సత్యమార్గము దూషింపబడునని పేతురు చెప్పెను (2పేతురు 2:2).

పరమునకు నడిపించు మార్గము యేసు క్రీస్తే. క్రొత్త నిబంధన మన మార్గదర్శి. శతాబ్దముల తరబడి మానవులు పురాతన మార్గమును కప్పి పెట్టుటకు ప్రయత్నించుచుండిన ఆదిమ రాచబాట మాత్రము మారలేదు, నాశనముకాలేదు. ఈ మార్గము సత్యముపైనను, దేవుని ఆలోచన చొప్పునను నిర్మించబడినది గనుక, కాలాన్ని బట్టి అది క్షీణించిపోయేది కాదు. అది నిత్యము నిలుచును (1పేతు 1:25). అది ఇరుకును సంకుచితమై యున్నది. అది జీవమునకు పోవు మార్గము (మత్త 7:13-14). అది సమాధాన మార్గము (లూకా 1:79; రోమా 13:17). ప్రేమ మార్గము (1 కొరింథీ 12:1), సత్య మార్గము (2పేతు 2:2) మరియు రక్షణ మార్గము (అపొ.కా. 16:17). ఒక్కోసారి అందున్న వారు హింసింపబడుదురు (అపొ.కా. 9:2)గాని ఆ మార్గము విడిచిన వానికి కఠిన శిక్ష కలుగును (సామె 15:10). గాని అదే తిన్నని మార్గము (2 పేతు 2:15).

ఈ మార్గములో నడువడానికి నీవు నిరాకరించిన యెడల అనేకులు వెంబడించు మార్గములోనే యుంటావు. ఆ దారి విశాలమును వెడల్పైయున్నది (మత్తయి 7:13-14). ఆ మార్గములో నీవు నడువకూడదని దేవుడు కోరుచున్నారు (కీర్త 1:1; 119:101). దేవుడుదానిని అసహ్యించుకొనును (కీర్తన 119:104, 128). సత్యమార్గములో నడుచుకొందాం. నిత్య జీవంలో ప్రవేశించుదాం.

-టిమ్ నికల్స్

**" యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు - మార్గములలో నిలిచి చూడుడి, పురాతన మార్గములను గూర్చి విచారించుడి, మేలు కలుగు మార్గమేది యని అడిగి అందులో నడుచుకొనుడి. అప్పుడు మీకు నెమ్మది కలుగును. "**

**యిర్మియా 6:16**

**" ఒకని యెదుట సరియైనదిగా కనబడు మార్గము కలదు. అయితే తుదకు అది మరణమునకు త్రోవ తీయును. " సామెతలు 14 : 12.**

# విశ్వాసము

## (THE FAITH)

- MAXIE B. BOREN

“ పరిశుద్ధులకు ఒక్క సారే అప్పగింపబడిన బోధ నిమిత్తము పోరాడవలెనని” భక్తుడైన యూదా క్రైస్తవులను హెచ్చరించాడు (యూదా :3). అట్టి హెచ్చరిక చేయుటలో అతడు అయా వ్యక్తుల వ్యక్తిగతవిశ్వాసమును గూర్చి చెప్ప లేదు. క్రీస్తు యేసు ఈ లోకమునకు అందించిన విశ్వాస మార్గమును గూర్చి చెప్పాడు. క్రీస్తు ‘మతము’ మార్గమని క్రొత్తనిబంధనలో తరుచు పిలువబడింది. ఒకేఒక్క మార్గమున్నదని లేఖనములు విశదముగా బోధించుచు న్నందున, విశ్వాసము కూడా ‘ఒక్కటే’ యున్న దని గ్రహించు కొనవలెను. యేసు నేనే మార్గమునని చెప్పారు (యోహాను 14:6). విశ్వాసము ఒక్కటే యని పౌలు చెప్పాడు (ఎఫెసీ 4:5).

అందువలన అనేక విశ్వాసములున్నాయని తలంచు ప్రజలు తప్పులో యున్నారు. ప్రజల యొక్క సంభాషణలో యిట్టి తలంపులు బయటపడుతూయుంటాయి. కొందరు మీరు ఏవిశ్వాసములో యున్నారు? అని ప్రశ్నిస్తారు. నిజానికి ‘ఏసంఘములో యున్నారు? అనేది వారి ఉద్దేశ్యం. అనేక సంఘాలున్నాయని ప్రజలు తలంచుట చేత ఆరీతిగ ప్రజలు మాట్లాడుతారు. అనేక విశ్వాసాలున్నాయి గనుక అనేక సంఘాలున్నాయి. అన్ని సంఘాలు ఒకటే ఎందులో ఉన్నా పరవాలేదని వారు తలస్తారు.

శరీరము ఒక్కటేయని బైబిలు బోధించుచున్నది. సంఘమే ఆ శరీరమని కూడ అది చెప్పుచున్నది (కొలస్స 1:18; ఎఫెసీ 4:4). ఈనాడు మనకు రకరకాల సంఘాలు కనబడుచున్నా, క్రీస్తు ఒకే ఒక్క సంఘమును స్థాపించెనను వాస్తవం మాత్రం మార్పు లేనిది. “నా సంఘమును నేను కట్టు దును, పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవు” అని యేసు చెప్పెను (మత్త 16:18). దానిని ఆయన తన స్వరక్త మిచ్చి సంపాదించెను (అపో.కా. 20:28; ఎఫెసీ 5:25). అది ఆయన సంఘము. దానికి దేవుడే ఆయనను శిరస్సుగా నియమించెను (ఎఫెసీ 1:20-23).


ఒకడు క్రీస్తు సువార్తను విని, విశ్వసించి, మారు మనస్సు పొంది బాప్తిస్మము ద్వారా క్రీస్తు సువార్తకు విధేయత చూపించిన యెడల అతడు సంఘములో ప్రవేశించును. అతడు క్రైస్తవుడగును, ప్రభువు సంఘ సభ్యుడగును. సంఘములో యుండుట అనగా మార్గములో యుండుటయే. విశ్వాసమునంగీకరించి, దేవుని బిడ్డయై, పరలోక రాజ్యపౌరుడగుటయే.

- మేక్స్ బోరెన్

# దేవుడు సంఘపాలన పద్ధతిని ఏర్పాటు చేసెను

## (GOD ORGANISED THE CHURCH)

- GARY C. HAMPTON



దేవుడు క్రీస్తును సంఘమునకు శిరస్సుగా నియమించెను (ఎఫెసీ 1:20-23). ఇహ పరములయందు యేసుకు సమస్తాధికారము ఈయబడెను (మత్త 28 : 18). మనం ఆయధికారానికి లోబడాలి.

రక్షింపబడిన వారిని ప్రభువు తన సంఘముతో చేర్చును (అపొ.కా. 2:47). ఎన్నిక ద్వారా మనుషులు క్రీస్తు సంఘ సభ్యులు కాజాలరు. ప్రపంచములో యున్న అన్ని జనాంగముల వారు క్రీస్తు సంఘసభ్యులు కావచ్చును (మార్కు 16:15-16; రోమా 1:16). సార్వజనిక సంఘ పాలన పద్ధతి క్రొత్త నిబంధనలో లేదుగాని అది స్థానిక సంఘపాలన పద్ధతిని గూర్చి చెప్పుచున్నది. యెరూష లేములోను యూదయలోనున్న సంఘములపై క్రీస్తు యధికారము క్రింద అపొస్తలులు పనిచేయు చుండినట్లు గ్రాహనమగుచున్నది (అపొ.కా 6:1-4). అటు పిమ్మట కొంత కాలానికి పెద్దలను గూర్చి చెప్పబడినది (అపొ.కా. 11:27-30). పౌలు, బర్నబాలు వారి మొదటి సువార్త యాత్ర అంతములో ప్రతి స్థానిక సంఘములోను పెద్దలను ఏర్పాటు చేసిరి. ప్రతి పట్టణములోను పెద్దలను నియమించవలెనని పౌలు తీతును హెచ్చరించాడు (అపొ.కా. 14:23; తీతు -1:5). అట్టి స్థానములో నియమింపబడువాని యొక్క అర్హతలను గూర్చికూడ అతడు చెప్పాడు (తీతు 1:6-9; 1తిమోతి 3:1-7).

పెద్దలు సంఘసభ్యుల (మంద) యొక్క కాపరులు (అపొ.కా. 20:28). యేసే ప్రధాన కాపరియని పేతురు వారికి జ్ఞాపకం చేసాడు (1పేతురు 5:1-4). పెద్దలు వారి ఆత్మల కాపరులని సభ్యులు కూడ గుర్తించాలి. ఏలయనగా ఆత్మలకు లెక్క అప్పగించ వలసిన వారు సంఘపెద్దలే (హెబ్రీ 13:17).

పరిచారకులను గూర్చి స్వల్పముగానే చెప్పబడినది. అయినను వారిని గూర్చి కొన్ని ప్రాముఖ్యసంగతులను సేకరించవచ్చును. 1తిమోతి 3:8-13లో పౌలు వారి యొక్క అర్హతలను గూర్చి చెప్పియున్నాడు. ఈపనికి అపొస్తలుల పర్యవేక్షణలో మొదటిగా నియమింపబడిన వారు అపొ.కా. 6:1-8లో చెప్పబడిన ఆ ఏడుగురు కావచ్చును. వారికొక ప్రత్యేక పని అప్పగింపబడెను. దానిని సక్రమముగా నిర్వర్తించుట వలన దేవుని వాక్యము ప్రబలమై శిష్యుల సంఖ్య విస్తరించెను.

క్రొత్త నిబంధన సువార్తికులను గూర్చి కూడ చెప్పుచున్నది. సువార్త ప్రకటించుచు యేగాని సంఘకాపుదల వారి విధికాదు (2 తిమో 4:1-5). వారు క్రీస్తును ప్రకటించాలి, దేవుని సంకల్పము నంతటిని ప్రకటించాలి. (1 కొరింథీ 2:1-2; అపొ.కా. 4:12; 20:25-27).

- గేరి హంప్‌టన్

# సంఘమునకీయబడిన నామకరణములు
## (TERMS BY WHICH THE CHURCH OF OUR LORD IS DESIGNATED)

- **Bill Nicks**

క్రొత్త నిబంధనలో క్రీస్తు సంఘము తరచు 'సంఘము'అని పిలువబడింది. (అపో.కా. 19:32) ఒక అల్లరి గుంపు సభ అని పిలువ బడింది. అపో.కా. 7:38లో ఇశ్రాయేలీ యులను గూర్చి చెబుతూ అరణ్యములో యున్న సంఘము అని చెప్పబడింది.

సంఘమనగా ప్రత్యేకమైన ప్రజలేగాని ఎన్నడు ఒక ఆలయము కాదు. సంఘమనగా చీకటిలోనుండి వెలుగులోనికి పిలువబడినవారు (1 పేతురు 2:9). వారు అంధకార సంబంధమైన అధికారములో నుండి విడుదల చేయబడి దేవుని కుమారుని యొక్క రాజ్య నివాసులుగా చేయబడిన వారు (కొలస్స 1:3). వారొక ఉపదేశక్రమమునకు లోబడినవారు (రోమా 6:17). ఒకడు సువార్తకు లోబడిన తరువాత సంఘముతో ప్రభువుచే చేర్చబడును(అపో.కా. 2:38 -47). పాపములు క్షమించ బడినందున మనము దేవుని సేవించడానికి ఆరాధించడానికి ప్రతిష్టించుకోవాలి. దైనందిన జీవితం లోను, ఆరాధన చేయుటలోను దేవుని మహిమపరచాలి.

క్రీస్తుసంఘమునకు శిరస్సైయున్నందున మనం సంఘమునుండి వేరు కాలేము (కొలస్స 1:18). మనం సంఘానికి యేమి చేయాలను కున్నా, చేయకూడదనుకున్నా అది క్రీస్తుకు కూడా వర్తిస్తాది (మత్త 25: 40, 45; అపో.కా. 9:1-5).

సంఘము "నాసంఘము"దేవుని కుటుంబమని కూడ పిలువ బడినది (1 తిమో 3:15). దేవుడు మన తండ్రియని, మనం ఆయన బిడ్డలమని ఒకరికొకరు సోదర సోదరీలమని దీనియర్థం. ఆకుటుంబములో సహోదర ప్రేమ యుండును (2కొరింథీ 6:18; గలతీ 3:2; రోమా 12:9; 2పేతు 1:5-7).


సంఘము క్రీస్తు శరీరమని కూడా పిలువబడినది (కొలస్స 1:18,24; ఎఫెసీ 1:10-23). క్రీస్తు శిరస్సుగనుక, సభ్యులు ఆయనకు లోబడాలి. అందరు పరిపూర్ణ ఐక్యతకలిగి ఒకే శరీరములోని అవయవముల వలె పనిచేయాలి (1కొరింథీ 12:12-31). శరీరములో నుండి ఏ అవయవమైనా తొలగించబడితే అది సరిగా పనిచేయలేదు.

క్రీస్తునామమును ధరించి ఆయన శరీరముగా యున్నవారు ఆయనను ప్రభువుగా ఘనపరచడం అత్యవుసరం.

- బిల్‌నిక్స్

## It Helps to Enrich Your

# BIBLE WORD POWER




By Fenter Northern

Are you sure you are understanding the richest meaning of the Bible? Test your comprehension of the following words used in the beatitudes found in Matthew 5:1-12. After making your choices, turn the page for the correct answers.

1. **blessed** *adj.*—A: a prayer or benediction. B: to make holy or hallowed. C: happy. D: Sacred.
2. **poor** *adj.*—A: having difficulty paying bills. B: destitute. C: owning no home. D. Without a job
3. **spirit** *n.*—A: breath or wind. B: angel. C: vivacious. D: ghost or apparition.
4. **mourn** *v.*—A: hopeless. B: sob or weep. C: sympathy. D: deep sorrow over personal sins.
5. **kingdom of heaven** *n.*—A: God's rule in the heart. B: Christ's rule in Jerusalem. C: God's rule over the angels. D: The Garden of Eden.
6. **comforted** *v.*—A: to be strengthened or braced B: to remove all pain. C: to have your prayer answered. D: tranquilized in soul.
7. **meek** *adj.*—A: timid. B: under control. C: quiet. D: cowardly.
8. **hungering and thirsting** *v.*—A: slightly desiring a snack break. B: desiring a piece of bread and a cup of tea. C: avid desire for the whole meal. D: experiencing a fast
9. **righteousness** *n.*—A: being religious. B: doing good deeds. C: being right with man. D: being right with God.
10. **be filled** *v*—A: to close cracks or crevasses. B: to be inflated. C: being sufficiently supplied. D: to want no more.
11. **merciful** *adj.*—A: part of an expression or byword. B: utter a kind word. C: help a friend in need. D: to forgive those who sin against you.
12. **pure** *adj.*—A: Uncontaminated. B: pious. C: true. D. penitent.
13. **heart** *n.*—A: the center or seat of all emotions. B: the muscle that circulates the blood. C: the center of any thing. D: a figure on a valentine.
14. **peacemakers** *n.*—A: live and let live. B: love the quiet. C: carry a gun. D. actively promoting harmony.
15. **persecuted** *v.*—A: be talked about. C: be disloyal to. C: to pursue for the purpose of hurt. D: to be arrested by the police.

## *Answers to*

## "It helps to Enrich Your Bible Word Power"

1. **blessed** (Gk. makarios) C: happy. A joy that endures suffering (Cp. John 16:22).
2. **poor** (Gk. ptochos) absolute poverty. D: destitute, therefore placing oneself completely in God's hands.
3. **spirit** (Gk. pneumati) wind; breath (of life); hence, life's rational emotions. A: breath or wind; ("poor in spirit" as opposite to pride, therefore one whose spirit is humbly open to God's instruction).
4. **mourn** (Gk. pentho) D: deep sorrow; penitently grieve over personal sins and regret sadly the sins of the world)
5. **Kingdom of heaven** (Gk. basileia) A: God's rule in the heart. (See Lu. 17:20); dominion or rule; i.e. , as God rules in heaven, even so on earth in the territory of the believer's heart under Jesus the King.
6. **Comforted** (Gk. parakaleo) A: to be strengthened or braced; to summon to ones side for assistance in time of need (as an attorney), Jesus as an advocate (I John 2:1) will come to our aid against the accusations of Satan.
7. **meek** (Gk. praus) B: under control, one who has surrendered his will to God, *e.g.* to break an untamed animal for a master's service.
8. **hunger and thirst** ( Gk. peinao; dipsao) C: an avid desire for the whole meal (in the context, a craving to feast upon all the righteousness of God. The Greek tense of the sentence indicates a desire for the whole of righteousness. Nothing short of all God's spiritual bread will suffice.
9. **righteousness** (Gk. dikaiosune) D: being right with God; state obtained through obedient faith as Abraham in Gen. 15:6. (See also Romans 5:1)
10. **be filled** (Gk. chortazo) C: being sufficiently supplied; to supply bountifully, as one would fatten a stalled animal; to eat until fully satisfied.
11. **merciful** (Gk. 'eleos) D: to ease pain by forgiveness when one is hurting at having sinned against you; to place oneself in a suffering person's shoes and extend help because you share his pain.
12. **pure** (Gk. katharos) A: uncontaminated; to have all impurities removed as dross from precious metals, hence, to remove all sin from the heart, to harbor no uncleanness and thereby be acceptable to come into the presence of God in worship and service.
13. **heart** (Gk. kardia) A: the center or seat of all emotions; not in this context the physical heart, here it is the center of the mental powers where decisions are made—all from a basis of right motives.
14. **peacemakers** (Gk. eireneuo) D: actively promoting harmony; not just peacelovers, but to actively pursue accord where there is discord.
15. **Persecute** (Gk. diako) C: to pursue for the purpose of hurt; to burn (with desire to harm).

---

**Vocabulary Scale**

7—10 correct..............................good
11—13 correct................Bible Student
14—15 correct................Bible Scholar

# సంఘము యొక్క మొదటి ప్రేమ
## ( The First Love of the Church)

- Don L. Norwood

ప్రకటన 2:1-7లో ఎఫెసీ సంఘ మునకు ప్రభువు వర్తమానము పంపిన సమయంలో ఆ సంఘమును గూర్చి ప్రశసంశాత్మకంగా చెప్పబడినది : 1) వారు సహనముతో పని చేసిరి 2) దుష్టులను సహింపలేదు 3) అపొస్తులులమనుకొన్నవారిని పరీక్షించిరి 4) క్రీస్తు నామము నిమిత్తము వారు అలయలేదు 5) నికోలాయితుల క్రియలు ద్వేషించిరి (నికొలాయితులు సత్యమును గూర్చి జారీ పడుచు, అవినీతికూడ సహించువారు). అయినను ఎఫెస్సులో యున్న సంఘస్థులు తమ మొదటి ప్రేమను వదిలిపెట్టిరి.

వారు తమ మొదటిప్రేమను వదలితిరని ప్రభువుదేనిని గూర్చి చెప్పియుండవచ్చును? ఒకడు సత్యమును గూర్చి సరిగనేయుండవచ్చును ఆసక్తికలిగి యుండివచ్చును గాని అతని హృదయంలో ప్రేమలేకపోతే అది వ్యర్థము (1కొరింది13;1యోహాను 4:12-13;5:1-2). ఎఫెసీయులు ప్రభువు యెడల, ఆయన పని యెడల ఆసక్తి గలిగి యుండిరి గాని వారు నశించిన వారియెడల ప్రేమను కోల్పోయిరి. శ్రమ లలో యున్న విశ్వాసుల యెడల తగిన ప్రేమను కనుబరచలేక పోయిరి.

మనం సిద్ధాంత రీత్య సరిగానే యుండవచ్చును. అవిశ్వాసిని పాపములో యున్న సహోదరుని ద్వేషింపవచ్చును. ప్రభువుతో సరియైన సంబంధం కలిగి యుండాలంటే మనం అట్లు చేయరాదు. ప్రకటన గ్రంధము మొదటి అధ్యాయములో ప్రభువు ఏడు నక్షత్రములను చేతబట్టుకొని ఏడు సువర్ణ దీపస్థంభముల మధ్య సంచరించుచు యోహానుకు కన బడెను (ప్రక 1:12-13,20). ఆ ఏడు దీప స్థంభములు ఏడు సంఘములు, ఏడు నక్షత్ర ములు ఆ సంఘముల దూతలు (వార్త వాహు లు). వారు మారుమనసుబొంది తమ మొదట ప్రేమను తిరిగి తెచ్చుకొంటే సరి, లేనియెడల వారియొద్దనుండి ఆ దీప స్థంభము తీసివేయ బడును (ప్రక 2:5). అంటే వారు నిత్య నాశ నము నొందుదురు.

క్రైస్తవుడు "మూఢుల వితర్కములు జగడములను పుట్టించునని యెరిగి వాటిని విసర్జించాలి. సత్యవిషయమైన అనుభవ జ్ఞానము వారికి కలుగుటకు దేవుడొక వేళ ఎదురాడు వారికి మారుమనస్సు దయ చేయును; అందు వలన సాతాను తన యిష్టము చొప్పున చెరపట్టిన వీరు వారి యురిలోనుండి తప్పించు కొని మేలు కొనెదరేమో అని ప్రభువుయొక్క దాసుడు అట్టి వారిని సాత్వికముతో శిక్షించుచు, జగడ మాడక అందరి యెడల సాధువుగాను బోధింప సమ ర్థుడు గాను, కీడును సహించు వాడుగాను ఉండ వలెనని" అపొ. పౌలు బోధించాడు. (2 తిమో 2:24-26).

-డాన్ నార్‌వుడ్

# దేవుని నాయకులెవరు?
## (WHO ARE GOD'S LEADERS?)

DAN R. OWEN

విశ్వాసుల సమాజములో దేవుని నాయకులను గుర్తింప వచ్చును. సంఘ పెద్దలు బోధకులు దేవుని ప్రముఖ నాయకులు. దేవుని పనిలో ఆయా రీతులుగ కృషి చేయు స్త్రీ పురుషులు కూడా నాయకులే. క్రీస్తు యొక్క పనిని సాధించడానికి ఇట్టివారనేకులు మనకు అవసరం. అట్టి నాయకుల లక్షణాలను బైబిలు నుండి గమనించుము.

దేవుని పరిశుద్ధులకు పరిచర్య చేయు నిమిత్తము తమ్మును తాము ఏర్పరచుకొన్నవారు దేవుని నాయకులు. స్తెఫను ఇంటివారు పరిశుద్ధులకు పరిచర్య చేయుటకు తమ్మును తాము అప్పగించుకొనినవారు. అట్టివారికిని పనిలో సహాయము చేయుచు ప్రయాసపడుచు ఉండు వారికందరికిని విధేయులై యుండవలెనని సంఘమంతటికి పౌలు హెచ్చరిక చేసెను (1కొరింథీ 16:16). దేవుని నాయకులు ఆత్మీయ ప్రజలు. దేవుని వాక్యము వలన వారి జీవన దృక్పథము ఏర్పరచబడి యుంటాది. తప్పులోయున్నవారిని సరి జేయుటకును ఒకరి భారములను ఒకరు భరించుటకును, ఇష్టపడువారు దేవుని నాయకులు (గలతీ 6:1-3).

దేవుని నాయకులు ఐక్యతను కాపాడుట యందు శ్రద్ధగలిగిన వారు. కోరహువలెను దియొత్రెఫే వలెను వారు స్వార్థపరులు కారు. సంఘాన్ని చీల్చువారు కారు. బర్నబావలె వారు ప్రోత్సాహ పుత్రులు. తార్సువాడైన పౌలును అంగీకరించవలెనని యెరూషలేము సంఘాన్ని బర్నబా ప్రోత్సాహించాడు. అతడు అంతి యొకయ సంఘాన్ని నెలకొల్పాడు. విశ్వాసము తోను పరిశుద్ధాత్మతోను నిండుకొనిన మంచి వాడతడని ప్రజలు ఎరుగుదురు. మార్కు నందు అతనికి కలిగిన విశ్వాసమును బట్టి అతన్ని ప్రోత్సహించాడు. దేవుని నాయకులు ఇట్టివారే.

దేవునికి నాయకులుగా యుండవలెనని మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇక్కడ వర్ణించబడిన నాయకులకు లోబడాలని మిమ్మును ప్రేరేపించుచున్నాను. దేవుని నాయకులు ఐక్యతను శ్రద్ధగా కాపాడు ఆత్మీయ ప్రోత్సాహకులు. దేవుని పరిశుద్ధులకు పరిచర్య చేయుటకు నిశ్చయించుకొనినవారు. నీవుకూడా దేవుని నాయకుడవు కాగలవు.

- డేన్ ఓవెన్.



# దేవునిసంఘ ప్రభుత్వము
## (The Government of God's Church)

Rod Rutherford

సంఘ ప్రభుత్వము విషయములో క్రీస్తు
ంఘములు క్రొత్త నిబంధన మాదిరి
నుసరిస్తాయి. ప్రతి స్థానిక సంఘము పెద్ద
తో నడిపింపబడతాది. వారిని పెద్దలు
ధ్యక్షులు, కాపరులు (Elders, Bishops,
hepherds or Pastors) అని క్రొత్త నిబంధన
లుచుచున్నది. ఈ మాటలన్నీ ఒకే
దవికి వర్తించును.

ప్రతి స్థానిక సంఘములోను పెద్దలు
ర్పాటు ఏయబడాలని దేవుని చిత్తమైయు
న్నది. దేవుడు ఏర్పాటు చేసిన అర్హతలు
లిగిన వారు సంఘములో యున్నయెడల
ంటనే వారిని పెద్దలుగా నియ మించాలి.
అపొ.కా. 14:23, 1తిమో 3:1-7, తీతు
:5-9). ఈ పెద్దలు తాము ఏర్పాటు
ేయబడిన స్థానిక సంఘములో మాత్రమే
ాయకులు (1 పేతురు 5:2). స్థానిక
ంఘములో ఒకే ఒక్కడు పెద్దగా యున్నట్లు
క్కడా క్రొత్తనిబంధనలో కనపడదు. ఇద్దరు
ేక అంతకంటే ఎక్కువమంది అట్టివారు
స్థానిక సంఘములో ఏర్పాటు చేయబడాలి
అపొ.కా. 14:23; ఫిలిప్పీ 1:1). దేవుని
ాక్యము చొప్పున వారు నడిపించబడుచు
పెద్దలు స్థానిక సంఘాన్ని పర్యవేక్షించుదురు
(అపొ.కా. 20:28; హెబ్రీ 13:17).

పరిచారకులు పెద్దల పర్యవేక్షణలో
పరిచర్య చేతురు (ఫిలిప్పీ 1:1). పరిచర్యలో
పాల్గొన కముందు దేవుడు వారికి నిర్దే
శించిన అర్హతలను కలిగి యుండాలి.
(1తిమో 3:8-13).

సువార్తికులు సువార్తను బోధించువారు. పెద్దలవలె సంఘపర్యవేక్షణవారి బాధ్యత కాదు. దేవుని వాక్యాన్ని బోధించి, ఉపదేశించు సేవ కులు వారు. వారు స్థానిక సంఘ పెద్దల పర్యవేక్ష ణలో ఒకచోటపని చేయవచ్చును లేదా క్రొత్త స్థలాలలో సువార్త బోధించుటకు పంపబడ వచ్చును (2తిమో 4:1-5; అపొ.కా. 21:8; 8:5-40).

క్రీస్తు సంఘములు క్రొత్తనిబంధనమాదిరి ననుసరించుదురు గనుక భూమిమీద ఎవడును క్రీస్తు సంఘ శిరస్సు కాదు. క్రీస్తు సంఘమునకు క్రీస్తు ఒక్కడు మాత్రమే శిరస్సు (కొలస్స 1:18; ఎఫెసీ 1:22-23). సంఘములో యేసు క్రీస్తు కు సర్వాధికారమున్నది (మత్త 28:18). క్రొత్త నిబంధనలో దేవుడిచ్చిన నమూనా చొప్పున క్రీస్తు సంఘానికి శిరస్సుగా పోపుగాని, ప్రసి డెండుగాని, చెయిర్మన్ గాని, మరింకెవడైనా గాని లేనే లేదు. ఈ స్థానం క్రీస్తుకు మాత్రమే చెందును!

దేవుని సంఘ ప్రభుత్వనమూనాలో ఏమాత్రం మార్పు జరిగించినా అది పాపమే (2 యోహాను: 9:1-11; ప్రకటన 22:18,19). దేవుని శాసనములను మార్పుచేయడానికి ఏమానవు నికి అధికారము లేదు. యేసు ప్రభువు తన సంఘానికిచ్చిన నమూనాను వెంబడిస్తూ ఆయ నకు నమ్మకముగా యుందము! అట్లు చేయుట వలన మాత్రమే మనం దీవించబడ్తాము.

- రాడ్ రూథర్‌ఫర్డ్

# The Book of Matthew for adults

## Sermon on the Mount -Matthew 5:1-7:29



E A T S W I N E B R
S R E W A R D J D Y D C
Z U E A N L L N D Q U E U N
H D A J M K T Z T A N X I O U S
L W O N O J L M O U N T A I N E N E
T I N L P I E S V A T M O T H O R N S U
H S G N U S C F R L U S T A O P E A R L S S
U T H E A V E N U U H L T N P E R F E C T M U
N O T A U X J M L A S P N E T R H H L L I L O
G V E O A P E A C E M A K E R S C H O O T A P
E N S M O U R N E E T D E N C E S V R T O M E
R N T E A R U K T S G N I R S C E E T H N D N
Y C R E M E S X U W S A T H T U H R A I N E S
E O M K U A A B L E S S E D K T T E T N I S R
S S E I L I L V F A C B K K A E M O D G N I K
U I G T R A E H O R I E C F A D U G H J A I A
O D G P C O M F O R T E D S L C E B I R D S U
H C R Y K E F A D R S I A O H S O L O M O N P
S A T I S F I E D X A T O M O R R O W S Y C T
Y S E P A R G A T E F F H N R H P W I S E T K

**Circle these words from the book of Matthew. They may run sideways, up, down, backwards, or diagonally in any direction.**

| | | | | |
|---|---|---|---|---|
| ALMS | FIG | KINGDOM | PEACEMAKERS | SAND |
| ANXIOUS | FIND | LIGHT | PEARLS | SATISFIED |
| ASK | FLOOD | LILIES | PERFECT | SOLOMON |
| BIRDS | FOOD | LOVE | PERSECUTED | SUN |
| BLESSED | FOOL | MASTER | POOR | SWEAR |
| CLOTHING | GATE | MEEK | PRAY | SWINE |
| COMFORTED | GRAPES | MERCY | PURE | TEMPTATION |
| EAT | HEART | MOUNTAIN | RAIN | THORNS |
| EYE | HEAVEN | MOURN | REJOICE | TOMORROW |
| FAST | HOUSE | NEIGHBOR | REWARD | TREASURE |
| FATHER | HUNGER | OPEN | ROCK | WISE |
| | JERUSALEM | | SALT | |

SEE INSIDE OF BACK COVER FOR ANSWERS.

# Who Am I?

Can you identify me? Read each clue and think carefully. If you guess my name after the first clue, give yourself a score of 100 points. If you know who I am only after the fifth clue, your score is 60, etc. When you are sure of my identity, look up the passages of scripture following each clue to verify the facts from God's word. I am good example to follow as a Christian.

1. **100** I lived during the first century A.D.
2. **90** I was a Jew, working in the city of Corinth. (Acts 18:1,2)
3. **80** My occupation: Tentmaker. (Acts 18:3)
4. **70** My wife's name was Priscilla.
5. **60** We were banished from Rome, along with other Jews, by order of Claudius.
6. **50** We became workers with the apostle Paul, as fellow-Christians. (Acts 18:1-3)
7. **40** When we returned to Rome, the church of our Lord assembled for worship in our house, as it had in Ephesus and other places. (Romans 16:3-5; 2 Timothy 4:19)
8. **30** In Ephesus we taught Apollos the truth more fully, and he became a powerful preacher of the gospel. (Acts 18:26)
9. **20** When Paul wrote his first letter to the church in Corinth, I sent greetings to those Christians, along with my wife, Priscilla. (I Corinthians 16:19)
10. **10** Paul said that we were such devoted Christians and helpers that we would have laid down our lives for him. (Romans 16:4)



## My Score

See answer on inside back cover.

# క్రైస్తవుడైన తండ్రి
## (A Christian Father Will.....)

## క్రైస్తవుడైన తండ్రి :

1. మొదట దేవుని రాజ్యమును నీతిని వెదకుతాడు. తన కుటుంబానికి దాన్ని గూర్చి బోధిస్తాడు (మత్త 6:33).

2. తన పిల్లలు తలిదండ్రులకు లోబడాలని, వారిని ప్రేమించి గౌరవించాలని వారికి నేర్పుతాడు.

3. తానే ప్రేమ ఆదరణ కలిగిన తండ్రిగా, భర్తగా యుంటాడు.

4. తన కుటుంబము యొక్క నైతిక ఆత్మీయ అవసరములు తీరుస్తాడు.

5. యితరులతో అన్నివిషయములలో నమ్మకముగా యుంటాడు.

6. తనకుటుంబముతో కలిసి ఆరాధనకు వెళ్లుటకు ఆదివార దినమును కేటాయించి యుంచుతాడు (హెబ్రీ 10:25).

7. తన కుటుంబాన్ని గొప్ప ప్రేమతో పాలిస్తాడు.

8. క్రైస్తవ తండ్రి పలుకకూడని, చేయకూడని వాటిని ఎన్నడుపలుకడు, చేయడు.

9. కుటుంబములోని ప్రతివారి అవసరములను గుర్తించి గౌరవించుతాడు.

# క్రొత్త నిబంధనలో హృదయము యొక్క సంక్షిప్త పఠనము
## (An abbreviated study of the New Testament Heart)

- Hollis Miller

అంతరంగిక పురుషుని గూర్చి చెబుతు క్రొత్త నిబంధన లేఖకులు తరచు హృదయాన్ని గూర్చి చెప్పేవారు. ఆమాటలో మానవుని భావాలు, కోరికలు, ఆశలు, తలంపులు వగయిరా ఇమిడి యున్నాయని చదు వరులు గ్రహించేవారు. దూరాలోచనలు, నరహత్యలు, వ్యభిచారములు వేశ్యాగమనములు, దొంగతనములు, అబద్ధ సాక్ష్యములుదేవదూషణలు హృదయములో నుండి యేవచ్చునని క్రీస్తు బోధించినప్పుడు, మానవుని యొక్క అంతర్యములో పాపము ఉద్భవించునని ఆయన వక్కాణించారు (మత్త యి 15:19). యిది యదార్థము గనుకక్రొత్తనిబంధనలో హృదయమును గూర్చిఎక్కువ బోధింపబడుట ఆశ్చర్యము కాదు.

క్రీస్తు సంఘ ఆవిష్కరణ దినమున అపొస్తులులు చేసిన మొదటి సువార్త ప్రసంగమును వినినవారు రక్షకుని తామే సిలువ వేసితిమని గ్రహించి తమ హృదయములో నొచ్చుకొన్నారు (అపొ.కా. 2:37). వారి హృద యము ఎవరికొరకు తృష్ణగొని యున్నదో, ఎదురు చూచుచున్నదో ఆయననే వారు నిరాకరించారు (యోహాను 1:11).

ఒకని విశ్వాసములో హృదయము యొక్క ముఖ్య పాత్రను పౌలు గమనించాడు. దానితో మానవుడు విశ్వాసిస్తాడని అతడు చెప్పాడు (రోమా 10:9-10). సువార్త హృదయములో ప్రవేశించక పోతే దాని ప్రయోజనము నెర వేర్చదు.

దేవుడు తన ధర్మశాస్త్రాన్ని, క్రొత్త నిబంధనను హృదయములో వ్రాయును (హెబ్రీ 8:8-12; యిర్మి 31:31-34).

ఒకడు దేవుని వాక్యాన్ని ఎరిగియుండవచ్చును గాని అతని హృదయము దానిలో యుండకపోవచ్చును. అట్టి సందర్భాలలో తండ్రి యొక్క ప్రేమ కృపలవలన అంతరంగిక పురుషునిలో మార్పుకనబడదు. మనసులో అంగీకరించినను, హృదయములో అంగీ కరించక పోయినయెడల అట్టివానిని దేవుని సేవకు ముందుకు నడిపించుట వీలుకాక పోవును. అందువలననే ఒకడు దేవుని పూర్ణ హృదయముతోను, పూర్ణ మనస్సుతోను పూర్ణ శక్తితోను పూర్ణ వివేకముతోను ప్రేమింపవలెనను మాటలతో యేసు ప్రభువు పూర్తిగా ఏకీభవించెను (లూకా 10:25-28).

-హోలిస్ మిల్లర్

# మట్టి మాట్లాడగలిగితే
## (If Dirt Could Talk)

- Owen Cosgrove



ప్రభువుచెప్పిన విత్తువాని ఉపమానము, ఆయానేలల ఉపమానమని కూడా పిలువ బడింది (మత్తయి 13:1; మార్కు 14:1; లూకా 8:1). ఈ నేలలు నాలుగురకములైన హృదయాలను సూచించును.

**త్రోవ ప్రక్కన పడిన హృదయము :**

ఇట్టి హృదయము దేవుని వాక్యానికి, ఆయన చిత్తానికీ గొప్ప ఉదాసీనత చూపించును. గర్వము, సంశయము, ఉదా సీనతల వలన విత్తబడిన వాక్యము ఇట్టివాని హృదయములో నుండి అపవాది ఎత్తుకొని పోవును. త్రోవ ప్రక్కన పడిన నేలవంటి హృదయము దేవుని గూర్చి తప్ప అన్నింటిని గూర్చి మాట్లాడును. ఆత్మీయ విషయాల్లో అతని హృదయంలో దేవునికి తావేలేదు. అందువలన అతనికి పరలోకంలో స్థానం వుండదు.

**ముండ్ల పొదల నడుమ హృదయము:**

ఇట్టి హృదయములో దేవుని వాక్యం త్వరలో మొలకెత్తును గాని ఏమాత్రం శోధనలు వచ్చిన, హింస కలిగినా అది త్వరలో వాడిపోవును. కొంత కాలము మట్టుకు నమ్మును అటు తరువాత తొలగిపోవును (లూకా 8:13). ఇట్టి హృదయంలో ఆత్మీయత లోతుగా వుండదు. యిట్టి హృదయం బలహీనమైనది, సంశయాత్మకమైనది, అనిశ్చలమైనది, ఈ హృదయంలో పడిన వాక్యానికి బలం వుండదు, వేళ్ళు నాటుకొనదు, అందువలన వాడిపోవును, ఎండిపోవును.

**రాతినేలను పోలిన హృదయం :**

ఈ హృద యం బాధ్యతలను గూర్చి, విధు లను గూర్చి, చేయవలసిన పనులను గూర్చి అస్తమానము మాట్లాడును. ఈ హృదయం ఐహిక విచారములను గూర్చి, ధన భోగముల ను గూర్చి తరుచు మాట్లాడును. అందువలన పరిపక్వముగా ఫలింపదు (లూకా 8:14). ఇట్టి హృదయం "ఆ పని ఇంకొకరికి చెప్పు; నేను చాల బిజీగా యున్నాను, దేవుని పనికి నాకు సమయంలేదు'' అని చెప్పును. యోగ్యమైన మంచి మనస్సు

ఈ హృదయం ఈ లోకంలో యున్న అందమైన పాఠాన్ని బోధించును; "మొదట ఆయన రాజ్యమును నీతిని వెదకుడి; అప్పుడ వన్నియు మీకనుగ్రహింపబడునని" అది బోధించును (మత్త 6:33). ఎంత మంచి వర్తమాన మో! ఏమి ప్రకటనయో! ఈ గొప్ప పాఠాన్ని మన హృదయాలు బోధిస్తూ ఓపికతో ఫలములు ఫలించుదుము గాక! (లూకా 8:15).

మన హృదయాలు మాట్లాడును, మన జీవితాలు మానవులకు దేవునికీ బాహాటముగా ఎరుకయే. దేవుని మహిమ కొరకు మన హృదయాలు మంచి ఫలములు ఫలించే నేలకావాలి. "యెహోవా, నా ఆశ్రయదుర్గమా, నా విమోచ కుడా, నానోటి మాటలును నాహృదయ ధ్యాన మును నీ దృష్టికి అంగీకారములగుగాక" (కీర్త 19:14).

-ఓవెన్ కాస్‌గ్రోవ్

# క్రైస్తవులు క్రైస్తవులుగా యుంటే
# (If Christians were Christians)

- W. Douglass Harris

బైబిలు బోధించు రీతిగా క్రైస్తవులందరు క్రైస్తవులుగానే యుంటే పరిస్థితులు ఎట్లుంటా యోయనేది మన ఆలోచన :

**1. జాతి విక్షత యుండదు :** యేసు, ఆయన అపొస్తలులందరు యూదులు. రక్షణ యూదులలో నుండియే కలుగును అని ఆయన చెప్పారు (యోహాను 4:22). యూదా జనాం గము ద్వారానే దేవుని రక్షణ సంకల్పము బయలు పర్చబడవలసి యున్నదని, వాగ్దా నము చేయబడిన క్రీస్తు యూదులలో నుండి యేవచ్చునని యేసుయొక్క భావము.

యూదులకును సమరయులకును మధ్య నున్న ద్వేష భావములను యేసు ఎరుగును. ఏలయనగా సమరయులు ఒక మిశ్రమజాతి వారు. యేసు దానిని ప్రక్కన బెట్టి సుఖారులో ఒక సమరయ స్త్రీ నుండి నీళ్లు అడిగెను, యేసు ఆమెను మార్చి, సమరయుల గ్రామములో యుండుటకు ఆ ప్రజల ఆహ్వానము నంగీక రించెను. యూదులకు సమరయులకు మధ్య నున్న పురాతన ద్వేషభావాలను, అడ్డును తొల గించుటకు యేసు ప్రభువు చేసిన పనిగొప్పది.

క్రీస్తు మరణానంతరం జాతి విక్షత అంటూ దేవుని సన్నిధానంలో యేమిలేదు (గలతీ 3:26-29).

**2. క్రైస్తవుల మధ్య యుద్ధం వుండదు :** క్రైస్తవుల మధ్యనున్న విభేదాలను వారు యుద్ధం చేసి పరిష్కరించుకోరు. మన సైన్యాధిపతియైన యేసు క్రీస్తు ఈలోక సంబంధమైన పోరాటములో ఎన్నడు ఒక సైన్యానికి నాయ కత్వం వహించలేదు. క్రైస్తవులమనుకొను వారం దరు క్రీస్తును రాజుగా తమ జీవితాల్లో ప్రతిష్టిం చితే, వారి మధ్య యుద్ధములుండవు.

**3. ఆత్మీయంగా నైతికంగా ఈ లోకము తలక్రిందులు చేయబడును :** ఆదిమ క్రైస్తవులు తమ బోధ ద్వారా, జీవితం ద్వారా చేసింది అదే (అపొ.కా. 17:6). వారి వలె క్రీస్తును గూర్చి, ఆయన సువార్తను గూర్చి రవులు కొనుచున్న ఆసక్తి మనకవుసరం. అయితే విచారం యేమంటే క్రైస్తవులమని చెప్పుకొనే వారి ఆసక్తి చల్లబడిపోయింది.

ఆత్మీయంగా క్రైస్తవులుగా యుంటే, అందరు మొదటి శతాబ్ధపు క్రైస్తవ్యము దగ్గరకు వెళ్ళుదురు. బైబిలును మాత్రమే వారు తమ మార్గదర్శిగా ఎంచుకొందురు, క్రొత్తనిబంధన సంఘము నొక్కదానినే ఎంచుకొందురు. క్రీస్తు యొక్క నిజ ఆత్మను నశించువారి ఆత్మలను రక్షించుటకు పూనుకొందురు. క్రైస్తవుల కొక ప్రయోజనం వుండును.

- డగ్లస్ హారిస్

# అబద్ధ సాక్ష్యము పలుకుట
## (Bearing false Witness)

**- John Gibson**

"నీ పొరుగువాని మీద అబద్ధసాక్ష్యము పలుకకూడదు" (నిర్గమ 20:16). యివి పది ఆజ్ఞలలోని మాటలు, అందరు ఎరిగినవే. ఒకని ప్రతిష్టకు భంగము కలిగించుట నిషేధింప బడినది. అట్టి విషాదము సంభవించకుండు నిమిత్తము దేవుడు ఇట్లు చెప్పారు; " ఒకడు చేయు సమస్త పాపములలో ఏ అపరాధమును గూర్చియేగాని, యేపావమును గూర్చియేగాని ఒక సాక్షియొక్క సాక్ష్యమును అంగీకరింప కూడదు. ఇద్దరు సాక్షుల మాట మీదనైనను ముగ్గురు సాక్షుల మాటమీద నైనను ప్రతీ సంగతి స్థిరపరచబడును" (ద్వితీ 19:15).

ఇట్టి షరతులున్నను ఇద్దరు ముగ్గురు సాక్షులు ఏకమై ఒక అమాయకుని నాశనం చేయవచ్చును. నాబోతు విషయం లోను, యేసు విషయంలోను అది సత్యమే. అబద్ధసాక్షులు యిచ్చిన అబద్ధ సాక్ష్యమును బట్టి ఆ యిద్దరును చంపబడిరి.

అబద్ధ సాక్షులు వలన కలుగు దుఃఖము, గాయము, పరువు నష్టము, చివరకు మరణమును కూడ మనం ఊహించు కొనవచ్చును, మోషే ధర్మశాస్త్ర ప్రకారము, "అన్యాయపు సాక్ష్యము ఒకని మీద చెప్పుటకు ఒకడునిలువబడి నేరము మోపుటకై అబద్ధమాడిన యెడల, ఆవివాదముగల ఇద్దరు మనుష్యులు యెహోవా సన్నిధిని అనగా ఆకాలములో యున్న యాజకుల యెదుటను న్యాయాధిపతుల యెదుటను నిలువవలెను. ఆ న్యాయాధిపతులు బాగుగా విమర్శించిన తరువాత వాని సాక్ష్యము అబద్ధ సాక్ష్యమై తన సహోదరుని మీద వాడు అబద్ధసాక్ష్యము చెప్పిన సంగతి వెల్లడియైన యెడల వాడు తన సహోదరునికి చేయతలంచినట్లే వానికి చేయవలెను. ఎవనిని కటాక్షింపకూడదు, ప్రాణమునకు ప్రాణము కంటికి కన్ను పంటికి పల్లు చేతికి చెయ్యి కాలికి కాలు విధి" (ద్వితీ 19:16-21).

మనుష్యులు చెప్పు అబద్ధములను మనం తెలిసి కొనలేకపోవచ్చును. విషపూరితమైన చాడీలు వాటి ధ్యేయమును నెరవేర్చవచ్చును. అయతే అట్టి దుర్మార్గత మీద దేవుని కోపము బయలు పరచబడును. ఒక సహోదరుని పేరు ప్రతిష్టలను హత్యచేయగోరుచు తమ మోసకరమైన నాలుకను వినియోగించువారు తప్పించుకొనలేరు. అపరాధులను దేవుడు తప్పక శిక్షించును.

- జాన్ గిబ్సన్.

# నిన్ను నీవే పరీక్షించుకో

## (EXAMINE YOURSELF) - Bill McFarland

ప్రభువు తన పండ్రెండు మంది అపొస్తలులతో పస్కాను భుజించుచు వారిలో ఒకడు ఆయనను అప్పగించునని చెప్పెను. ఆ మాటవినగానే ఆ పండెండు మంది విభ్రాంతి నొంది " ప్రభువా నేనా?" యని ఆయన నడుగ సాగారు (మత్త 26:22). వారు తమ్మును తామే పరీక్షించుకొను చుండిరి.

మనలో ప్రతివాడు కూడా అట్లే చేసుకొంటూ యుండాలనిలేఖనములు మనకు బయలు పరచుచున్నవి. అని మనం ప్రభురాత్రి భోజనంలో పాల్గొను నప్పుడెల్లా మనలో ప్రతి వాడు తన్ను తాను పరీక్షించుకొనవలెను (1కొరింథీ 11:28). మనం యితరులకు సహాయం చేయబూను కొన్నప్పుడు, తానును శోధింపబడుదునేమో అని మనలో ప్రతివాడు చూచుకొనవలెను. ప్రతివాడును తాను చేయు పనిని పరీక్షించి చూచుకొనవలెను (గలతీ 6:1,4), "మీరు విశ్వాసముగలవారై యున్నారోలేదో మిమ్మును మీరే శోధించుకొని చూచుకొనుడి; మిమ్మును మీరే పరీక్షించుకొనుడి" యని అపోస్తలులు వ్రాసారు (2 కొరింథీ 13:5).

ఈ హెచ్చరికలలోయున్న జ్ఞానమును అర్థంచేసికొనుట యేమీ కష్టం కాదు. ఒకడు తన్ను తాను పరీక్షించుకొంటేనేగాని, దేవుని యొద్దకురాలేడు. తన తప్పులను మినహాయించుకొని యితరులను నిందించు వాడు తనకు మారుమనస్సు అవసరమని గుర్తించలేడు. పెంతెకొస్తునాడు " అయ్యలారా మేమేమి చేతుము?" అని అడిగిన వారు మొదట హృదయములో నొచ్చుకొన్నారని జ్ఞాపకముంచుకొనుము.

ఒకని స్థితిని బాగుచేసుకొనడంలో తన్ను తాను పరీక్షించుకొనుట మొదటి మెట్టు అయ్యున్నది. నీ జీవితకాలమంతా పొరుగు వానిని విమర్శించుటలో గడిపితే నీకు కలిగే మేలు ఏది లేదు. అతడు ఏమి చేయవలెనో నీవు అదిచేయలేవు. గాని నిన్ను నీవే పరీక్షించు కొని కావలసిన మార్పులు చేసికోగలవు.

చివరిగా మనలను మనమే పరీక్షించి కొను నప్పుడు, యితరులకు సహాయం చేయడానికి ముందడుగు వేయగలము. తన కంటిలోని దూలమును తీసికొనగల మనుష్యుడు యితరుల కంటిలోని నలుసును తీయుటకుతేటగా చూడ గలడు (మత్త 7:5). తన్ను తాను పరీక్షించు కొనువాడు తప్పిదములో చిక్కుకొనిన మరియొక సహోదరునికి సహాయము చేయగలడు (గలతీ 6:1). మన యొక్కయు ఇతరుల యొక్కయు అతిక్రమములను నిర్లక్ష్యము చేయు హక్కు మనకు లేదు.

"మనలో ప్రతివాడు తన్నుగూర్చి దేవునికి లెక్క యొప్పగింపవలెను'' అని పౌలు చెప్పాడు (రోమా 14:12). మన మాటలకు చేష్టలకు యితరులను నిందించుట కంటే, మనలను మనమే ఇప్పుడు పరీక్షించుకొనుట ఉత్తమము.

- బిల్ మెక్‌ఫర్‌లేండ్

# సంతోషముగా యుండుు!
# (Cheer up!)

Dalton Key


మిత్రుడా, నీవు చిరునవ్వుతో యుండడం మరచిపోయావా? నీముఖం ఎప్పుడు కోపంతోను దు:ఖంతోను యున్నట్లే కనబడు చున్నదా? క్రొత్తవారి మీద కోపపడుచు మిత్రులతో కఠినంగా మాట్లాడు చున్నావా? ఇదే నీ పరిస్థితి అయితే, దయచేసి ముందు కు చదువు, లేదా అద్దంలో నీ ముఖం ఒక సారి చూచుకొని నిన్ను నీవే పరీక్షించుకో.

క్రైస్తవుడు ఈ లోకంలో సంతోషంగా యుండేకారణాలు బోలెడున్నాయి. అతడు దేవుని బిడ్డ, క్రైస్తవుడు క్రీస్తు రక్తముచే విమోచింపబడిన వాడు. అతడు నూతన సృష్టిగా మార్పు జెందినవాడు. అతడు దేవుని తండ్రిగాను, క్రీస్తును రక్షకుని గాను ఎంచి పరలోక విషయములలో ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదమును అనుభవించును (ఎఫెసీ 1:3). అతని నడిపించడానికి క్రైస్తవుడు క్రీస్తును, మార్గదర్శిగా వాక్యపు వెలుగును, ప్రోత్సహించడానికి తోటి సోదరులను, పరలోకంలో ఒక గృహమును కలిగి యున్నాడు. క్రైస్తవుడు క్రీస్తునుండి జీవమును, సమృద్ధియైన జీవమును కలిగి యున్నాడు (యోహాను 10:10). అందు వలన ఎల్లప్పుడును సంతోషించుడి, ప్రభువునందు ఆనందించుడియని క్రైస్తవులకు చెప్పబడినది (1 థెస్స 5:16; ఫిలిప్పీ 4:4).

ఆనందించడానికి అన్ని కారణాలుండగా, మనం ఎందుకు సంతోషంగా యుండుటలేదు? అస్తమానము మనలను గూర్చియే ఆలోచించుకొనుట వలనన? మనం దేవుని గూర్చి తోటి సహోదరుని గూర్చి ఆలోచించుట నిర్లక్ష్యము చేసినందునా? మనలను గూర్చియే ఆలోచించుకొనుచున్నందున మన పరిసర సంగతులను నిర్లక్ష్యము చేయుదుము. యితరుల కున్నది మనకు లేనిది గమనిస్తాము. మనలను ఈ లోకం సరిగా గుర్తించడంలేదని బాధ పడ్తాము.

దీనికి పరిష్కారము? పైకిచూడు! కొలత లేని రీతిగా దేవుడు మనలను ఆశీర్వదించారు. నీకున్న దానిని గూర్చి కృతజ్ఞత కలిగి యుండుము. దేవుని అనుగ్రహమును బట్టి ఆనందించుము, బయటికి చూడు, యితరుల అవసరాలను గుర్తించు, యేసు యొక్క మాదిరి ననుసరించుము. ఆయన ఇట్లు చెప్పారు: "మనుష్య కుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదుగాని పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చెను" (మత్త 20:28; యోహాను 13:4-17).

-డాల్టన్ కీ



# క్రైస్తవుడు కాకముందు, దాని తరువాత
## (BEFORE AND AFTER)

Bob Plunket

ఏదైనా వస్తువు చెలామణి అవ్వాలంటే దానిని వాడకముందు, వాడిన తరువాత కనబడే ఫలితాలను బట్టి యుంటాది. ఇట్టి సంబం ధమైన వ్యాపార ప్రకటనలను మనం టి.వీలోను, వార్త పత్రికలలోను తరచు చూస్తుంటాము. హెయిర్ ఆయిల్‌ను గూర్చి ప్రకటిస్తు వారు ముందు బట్టతల గలవానిని చూపిస్తారు. కొన్ని రోజులు ఆ నూనెను వాడిన తరువాత అతన్ని వెంట్రుకలు గలవానిగ చూపిస్తారు! ఈ రెండు ప్రకట నలలోను మనం అతని తలమీద వచ్చిన మార్పును గమనించగ గల్గుదుము.

అయితే దేవుని వాక్యములో యున్న శక్తిని గూర్చి మనం ఏరకమైన రుజువుగా యున్నాము? పౌలు క్రీస్తులో రాకముందు అతని జీవితాన్ని గూర్చి అటుతరువాత జీవితాన్ని గూర్చి ఇట్లు చెప్పాడు: "పూర్వము దూషకుడను, హింసకుడను, హానికరుడనైన నన్ను తన పరిచర్యకు నియమించి నమ్మక మైనవానిగా ఎంచి నందునకునన్ను బలపరి చిన మన ప్రభువైన క్రీస్తు యేసుకు కృతజ్ఞుడనై యున్నాను. తెలియక అవిశ్వా సము వలన చేసితిని గనుక కనికరింప బడితిని" (1 తిమో 1:12-13). పౌలులో కలిగిన మార్పుఎంత గొప్పదంటే, ప్రజలు నమ్మలేకపోయారు. అందువలన అతని గూర్చి పరిశోధించారు, ప్రశ్నించారు. తన జీవితం ఎట్లు మార్చబడిందో చెప్ప డానికి పౌలుకు కూడ తద్వారా తరుణం లభించింది. "శ్రమ కలుగక మునుపు నేను త్రోవవిడిచితిని, ఇప్పుడు నీవాక్యము నను సరించి నడుచుకొనుచున్నాను" అని దావీదు పలికాడు (కీర్త 119:67). దావీదు తన గత జీవితా నికి, ప్రస్తుత జీవితానికీ తేడా చూపిం చుచున్నాడు. సమాధులలో నివసించే వానినొకని గూర్చి మార్కు సువార్తలో వ్రాయ బడింది. అతనిని సంకెళ్లతో బంధిచేవారు గాని అతడు వాటిని విరు గగొట్టే వా డు. అత డు శరీరమును గాయ పర్చు కొనే వాడు. గాని అతడు క్రీస్తు నొద్దకు వచ్చిన తరు వాత వస్త్ర ములు ధరిం చు కొని, స్వస్థ చిత్తుడై యేసు పాద ములు యొద్దకూర్చుం డుట మనం చూస్తాము (మా ర్కు 5:1- 20).



మనందరి యొక్క గత జీవితం ప్రస్తుత జీవితం యొక్క చిత్రములు దేవుని యొద్ద వున్నాయి. నీ అభివృద్ధిని బట్టి ఆయన సంతో షించుచున్నాడా? క్రీస్తుకు నీవుమంచి శిఫారస్సు దారుడవా? క్రీస్తులోనికి వచ్చిన తరువాత పాడై పోయిన వారి గతిని పేతురు ఇట్లు వర్ణించాడు: "కుక్క తన వాంతికి తిరిగి నట్టును కడుగ బడిన పంది బురదలో దొర్లుటకు మళ్లి నట్లును అనునిజమైన సామితెచొప్పున వీరికి సంభవిం చెను" (2పేతురు 2:20-25).

నీకు ఎంత బైబిలు తెలుసో ఎన్నిసార్లు ఆరాధనకు వెళ్లావో ఎంతప్రార్ధన చేయుదువో అని గాక నీవు క్రీస్తువలెనుయున్నావో లేదో అను దానిని బట్టి నీ క్రైస్తవ జీవితరుజువు ఆధారపడి యుండును. ఆదిమ సంఘస్తుల ను గూర్చి చెబుతు "వారు యేసుతో కూడ యుండిన వారని గుర్తెరిగిరి" యని చెప్పబ డినది (అపో.కా 4:13).

- బాబ్ ప్లంకెట్


# శ్రమ వలన ఆశీర్వాదము
## (The Blessing of Affliction)

- Edwin White

"దేవునికి పాపములేని కుమారుడొకడు భూమిమీద నుండెను, గాని శ్రమలు లేనివాడొక్కడును లేకుండెనని" అగస్టీన్ అనునతడు ఒకమారు చెప్పెను. ఈ జీవితం మనలో ఎవనికినీ పూల బాటకాదు. "స్త్రీ కనిన నరుడు కొద్ది దినముల వాడై మిక్కిలి బాధ నొందును" అని యోబు వ్రాసాదు ( యోబు 14:1). మానవుని జీవితం ఎప్పుడు దాగలి మీదనే యుండును. దాని యొక్క శోధనలవలన బాధల వలన అతని జీవితం రూపము దాల్చును.

శ్రమల వలన ఒకడు బలవంతుడుగా గాని, బలహీనుడుగా గాని తయారవుతాడని నేను గమనించాను. వాతావరణం బాగుంటే బండమీద కట్టబడిన యింటివలెనే యిసుక మీద కట్టబడిన యిల్లుకూడా మంచిగానే యుండును. అయితే గాలి, వాన, వరదలు వచ్చిననప్పుడే వాటి తేడా తెలియును. ఏదైనా ఒక కర్ర బలమైనదో కాదో తెలిసి కోవాలంటే దానిమీద బరువు అనుకొని వంచిచూడాలి. కరెంటు తీగలవలె సాలెగూడు కూడ పరీక్షింప బడేవరకు బలముగానే కనబడును.

సద్గుణము గలవాడు మంచిలోహము వలెయుండును. పుటము వేయబడేకొలదీ అతడు పరిపూర్ణుడగును. తాను ప్రేమించే వజ్రాలను దేవుడు మెరుగుపెట్టును. తద్వారా వాటిని మరింత ప్రకాశమానముగా



చేయును. ఎక్కువ కత్తిరించబడిన వజ్రమే ఎక్కువ ప్రకాశించును, తళతళలాడును. శ్రమల కొలిమిలో పరిశోధించబడి, పుటము వేయబడిన కిరీటములే పరలోకంలో ఎక్కువ కాంతివంత ములగును.

క్రైస్తవుని ఆశీర్వాదములలో ప్రథమమైన దేమంటే-అతని హృదయం గాయపరచ బడుటయే. తన బిడ్డలకు శోధన సంభవించుటలో కలుగు ప్రయోజనాన్ని దేవుడు తెలియజేసి యున్నారు: "శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగజేయును" (రోమా 5:4). సిలువ మార్గములో యేసుకు రూపాంతరపు కొండ యుండెను. మనలో ప్రతివానికి రూపాంతరపుకొండ మార్గములో సిలువయున్నది. భూమిపై సిలువను మోసిన వాడే పరలోకంలో కిరీటమును ధరించును.

-ఎడ్విన్ వైట్.

# ఉన్నవాటినే వినియోగించుట
## (USING WHAT WE HAVE)

- C.W. BRADLEY

తమ ప్రాముఖ్యతను గూర్చి గట్టిగా తలచేవారిని మనందరం ఎరిగే యుంటాము. తమ సామర్థ్యములను వారు గొప్పగా అంచనా వేసుకొంటారు. వారికి అహంభావము, కోపము ఎక్కువ. అట్టి వారినిగూర్చి మనం విచారి స్తాము. వారు అణకువ గలవారివలె యుండ దానికి మనం సహాయం చేయగలిగితే మంచిద నుకొంటాము. "తన్నుతాను ఎంచుకొన దాని కంటే ఎక్కుగా ఎంచుకొనక తాను స్వస్థ బుద్ధిగలవాడుగుటకై తనగిన రీతిగా తన్న తాను ఎంచుకొనవలెనని" బైబిలు చెప్పుచు న్నది (రోమా 12:3).

అయితే తన్ను గూర్చి తాను తక్కువగా ఎంచుకొనుట వలన కూడ గొప్ప ప్రమాద మున్నది. అట్టివారు తమలో శక్తి సామర్థ్య ములను తక్కువగా ఎంచుకొనకూడదు. మనం ఏమి చేయాలని దేవుడు కోరుచున్నారో దాన్ని చేయడానికి దేవుడు మనకు సామర్థ్యమునను గ్రహించును.

అనుదినం మనకను గ్రహింపబడు తరుణాలను నిర్లక్ష్యం చేయడం మన పరిపాటి. ఏదో ఒక గొప్పసంగతిని సాధించే వరకు మన యెదుటనున్న తరుణాలను వదలుకొంటాము. మన యెదుట నున్న తరుణాలను సద్వినియో గం చేసికోకుండా ఏదో ఒక గొప్ప తరుణాన్ని దేవుడిస్తాడని ఎందుకు కనిపెట్టాలి? మిక్కిలి కొంచెములో నమ్మకముగా ఉండువాడు ఎక్కువలోను నమ్మకముగా ఉండును; మిక్కిలి కొంచెములో అన్యాయముగా ఉండువాడు ఎక్కువలోను అన్యాయముగా ఉండునని యేసు చెప్పెను (లూకా 16:10). స్వాభావికంగా సామర్థ్యం గలవారే గొప్ప విజయవంతులని చెప్పుకోడానికి ఆధారం లేదు. విజయం మన కెంత వున్న దో దానిమీద గాక, మన కున్న దానినే ఎట్లు వినియోగిం చావెూ అను దానిపై ఆధారపడియున్నది.

ప్రభువు సంఘమును బలపర్చుటలో మనలో ప్రతివాడు మనకున్న వాటినే తప్పక వినియోగించుదాం. మనకు లేని దానిని గూర్చి చింతించుచు సమయాన్ని వృధాచేయవద్దు, మనలో ప్రతివాడు తన స్థానంలో తన వెలుగును ప్రకాశింపజేద్దాం.

- సి. డబ్ల్యూ. బ్రాడ్లీ

# సంతోషించువారితో సంతోషించుడి
## ("REJOICE WITH THEM THAT REJOICE"

- G.F. Raines



"సంతోషించువారితో సంతోషించుడి; ఏడ్చు వారితో ఏడువుడి"యని అపొ. పౌలు చెప్పాడు (రోమా 12:15). "అయితే శరీరములో వివాదము లేక అవయవములు ఒకదానినొకటి యేకముగా పరామర్శించు లాగున దేవుడు తక్కువ దానికే యెక్కువ ఘనత కలుగజేసి శరీరమును అమర్చి యున్నాడు. కాగా ఒక అవయవము శ్రమపడున ప్పుడు అవయవ ములన్నియు దానితో శ్రమ పడును; ఒక అవయవము ఘనత పొందునప్పుడు అవయవము లన్నియు దానితో సంతోషించును. అటువలె మీరు క్రీస్తుయొక్క శరీరమైయుండి వేరువేరుగా అవయవములైయున్నారు" (1కొరింథీ 12:25-27).

అయితే అసూయగలవాడు సంతోషించు వారితో సంతోషించుట అసాధ్యము. అందువలన అసూయగల వాడెవడును క్రీస్తు రాజ్యములో నమ్మకమైన పౌరుడుకాడు. తన పొరుగువానిని గూర్చి మంచి వినగానే బాధపడువాడు, అతని గూర్చి చెడువినగానే సంతోషిస్తాడు. అసూయతో కుళ్ళుకొనువారు యితరులు కూడ తామున్న స్థాయికి దిగజారిపోతే సంతోషిస్తారని బెంజమిన్ ఫ్రాంక్లిన్ చెప్పాడు.

సాధారణంగా అనాయపరులే అసూయవలన నాశనమవుతారు. చిమ్మెట బట్టలను కొరికి వేయునట్లు అసూయ గలవారిని అది కొరికి వేయును. "సాత్వికమైన మనస్సు శరీరము నకు జీవము. మత్సరము ఎముకలకు కుళ్ళు" (సామె 14:30).

-జి.ఎఫ్. రైయిన్స్

# ప్రోత్సాహం అందరికీ అవుసరం

## (Every one needs Encouragement)

**Harvey Porter**

ఈ లోకంలో జీవించిన క్రైస్తవులందరిలో పౌలు చాల బలమైన క్రైస్తవుడని అందరు అంగీకరిస్తారు. యేసు క్రీస్తు దేవునికుమారుడనే సత్యాన్ని అతడు తెలిసికొన గానే హృదయ పూర్వకముగా ఆయనకు విధేయు డయ్యాడు. తన పాత జీవితంవైపు ఎన్నడుమరల అతడు చూడలేదు. క్రీస్తు నందతడు నూతన సృష్టి అయ్యాడు. క్రీస్తు కొరకు సమస్తాన్ని విడిచిపెట్టాడు.



అంతబలమైనవాడు నిరుత్సాహ పడ్డాడని మనం తలంచం గాని అతడు నిరుత్సాహము నెదుర్కొన్నాడు. మనం కూడా ఏదో సమ యంలో నిరుత్సాహ పడేయుంటాము. యేసు ప్రభువు కూడ తన శిష్యుల హృదయ కాఠిన్య మును బట్టి, అవిధేయతను బట్టి నిరుత్సాహ పడేవారు. అది నేటికినిసత్యమే. ఆయన మన అపనమ్మకమును బట్టి దుఃఖించుచున్నారు.

అపొ.కార్యముల గ్రంథము ఆఖరి భాగంలో లూకా ఇట్లు వ్రాసాడు: "అక్కడనుండి సహోదరులు మాసంగతివిని అప్పీయసంత పేటవరకును త్రిసత్రముల వరకును మమ్మును ఎదుర్కొనుటకు వచ్చిరి. పౌలు వారిని చూచి దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించి ధైర్యము తెచ్చుకొనెను" (అపొ.కా. 28:15). వారు దీర్ఘ ప్రయాణం చేసిరి. పౌలు అక్టోబరు మాసంలో కైసరయ విడిచి పెట్టెను. అతడు ఇప్పుడు రోమాలో కాలు పెట్టేసరికి ఫిబ్రువరి కావచ్చినది. భయంకరమైన తుఫానులో సముద్రముమీద అతడు రెండు వారాలు గడిపాడు, మాల్టా సముద్రపు ఒడ్డున వారి ఓడ బ్రద్దలైనది, చివరికి శీతాకాలమయ్యే సరికి రోమాకు చేరుకొనిరి.

ఆనాడు ప్రపంచములో పెద్దపట్టణమైన రోమాకు అతడు ఇంతకు ముందెన్నడు వెళ్ల లేదు, అతడక్కడికి వెళ్లి సంఘమును కలిసి

కోవాలని కాంక్షించేవాడు. ఇది జరుగక మూడు సంవత్సరముల ముందే అక్కడకు వెళ్ళాలను కొన్నాడు. తన స్వకీయులే అతనికి విరోధముగా మాట్లాడినందున అతడు రోమా ప్రభుత్వ బందీగా యున్నాడు. అతడు బందీగా యున్నట్లును విమర్శింపబడుటకు వెళ్లుచు న్నట్లును తోటి క్రైస్తవులకు తెలిసోలేదో, అతడెరుగడు..

రోమాలోయున్న క్రైస్తవులు పౌలు రోమాకు వచ్చుచున్నట్లు ఎరుగుదురు, నిజానికి వారిలో కొందరు అప్పీయ సంతపేటవరకు వచ్చి అతని కలసికొనుటకు ఇంచుమించు 73కిలోమీటర్లు ప్రయాణం చేసారు. యిది పౌలుకు ఆశ్చర్యం కలిగించింది. పౌలు వారిని చూచి ధైర్యము తెచ్చుకొనెను. వారిని చూడగానే పౌలుకు మరింత బలము చేకూరింది. వారిని బట్టి దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించాడు. వారికున్న విశ్వాసము ఒక్కటే, క్రీస్తును సంఘమును వారు కూడ ప్రేమించారు. మనవలెనే అమూల్యమైన విశ్వాసము గలవారి చుట్టుయుంటే గొప్పబలముంటాది.

పౌలు మహాసభయెదుట నిలబడి నప్పుడు గొప్ప గందరగోళం బయలుదేరెను. "కలహ మెక్కు వైనప్పుడు వారు పౌలును చీల్చివేయు దురేమో అని సహస్రాధిపతి భయపడి మీరు వెళ్ళి వారిమధ్యనుండి అతనిని బలవంతముగా పట్టుకొని కోటలోనికి రండని సైనికులకు ఆజ్ఞాపించెను" (అపొ.కా. 23:10). "ఆరాత్రి ప్రభువు అతని యొద్దనిలుచుండి ధైర్యముగా ఉండుము, యెరూషలేములో నన్ను గూర్చి నీవేలాగు సాక్ష్యమిచ్చితివో ఆలాగున రోమాలో కూడ సాక్ష్యమియ్యవలసి యున్నదని చెప్పెను" (23:11).

మనకు గొప్ప బలమును ప్రోత్సాహమును ఇచ్చువాడు ప్రభువే. పౌలు అటుతరువాత ఫిలిప్పీయులకు ఇట్లు వ్రాసాడు; "నన్ను బల పరచువానియందే నేనుసమస్తమును చేయ గలను" (ఫిలిప్పీ 4:13). యిది క్రైస్తవులందరి యెడల సత్యమే. యేసు ప్రభువు మనతో ఎల్లప్పుడు యుంటారు, మనకు ఎప్పుడు ఎంత సహాయం అవుసరమో ఆయన ఎరుగును, ఆయన యిచ్చు శక్తి దైవికం. అట్టి శక్తిని ఈ లోకం ఇయ్యలేదు, దైవిక బలము ఆత్మకు, మనస్సుకు, హృదయానికి బలము. మన జీవితాలకు కావలసిన సంతృప్తి అది కలుగ జేయును.

ప్రభువు వలనను, తోటి క్రైస్తవుల వలనను క్రైస్తవుడు గొప్పగా ప్రోత్సాహించ బడును. ఈ లోకం అట్టి దానిని మనకియ్య లేదు. అది యిచ్చునదంతా తాత్కాలికమే. ప్రభువు నుండి ఆయన ప్రజలనుండి ప్రోత్సాహము కొరకు ఎదురుచూడుము.

-హార్వే పోర్టర్

# నీవెవరి పక్షమున ఉన్నావు

## *(TAKING A STAND)*

Tom Kelton

మనం ఎవరి పక్షమున నున్నామో బహిరంగముగా తెలియజేయవలెనని దేవుడు కోరుచున్నారు. మన మొదటి తలిదండ్రులగు ఆదాము హవ్వలనుండి మనం ఎవరి పక్షమున నుండాలో నిశ్చయించుకోవలసినది మనవే. విధేయతా? లేక అవిధేయతా? నమ్మకమా లేక అపనమ్మకమా? ఏదో ఒకటి ఎంచుకోవాలి.

"మరియు దేవుడైన యెహోవా-ఈ తోటలో నున్న ప్రతి వృక్షఫలమును నీవు నిరభ్యంత రముగా తినవచ్చును; అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలమును తినకూడదు; నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను" (ఆది 2:16-17).

"నేడు జీవమును మరణమును, ఆశీర్వాదమును శాపమును నేను నీయెదుట ఉంచి భూమ్యాకాశములను మీ మీద సాక్షులుగా పిలుచున్నాను. కాబట్టి నీవును నీ సంతాన మును బ్రదుకుచు నీ ప్రాణమునకు మూలమైన నీదేవుడైన యెహోవాను ప్రేమించి ఆయన వాక్యమును విని ఆయనను హత్తుకొనునట్లును జీవమును కోరుకొనుడి" (ద్వితీ 30:19-20).

"మీరు ఎవరిని సేవించెదరో, నది అద్దరిని మీపితరులు సేవించిన దేవతలను సేవించెదరో, ఆమోరీయుల దేశమున మీరు నివసించుచున్నారే వారిదేవతలను సేవించెదరో నేడు మీరు కోరుకొనుడి; మీరెవరిని సేవింప కోరుకొనినను నేనును నాయింటి వారును యెహోవాను సేవించెదము అని యెహోవా ఇశ్రాయేలీయులకు చెప్పెను (యెహోషువ 24:15).

ప్రవక్తయైన ఏలియా జనులందరి దగ్గరకు వచ్చి - "యెన్నాళ్లమట్టుకు మీరు రెండు తలంపుల మధ్యను తడబడు చుందురు? యెహోవా దేవుడైతే ఆయనను అనుసరించుడి, బయలు దేవుడైతే వానిననుసరించుడని" ప్రకటన చేసెను (1రాజులు 18:21).

"ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా ఉండనేరడు; అతడు ఒకని ద్వేషించి ఒకని ప్రేమించును, లేదా యొకని పక్షమున నుండి యొకని తృణీకరించును. మీరు దేవునికిని సిరికిని దాసులుగా యుండనేరరని" యేసు చెప్పెను (మత్తయి 6:24).

"యేసు-నాగటి మీద చేయిపెట్టి వెనుక

తట్టు చూచు వాడెవడును దేవుని రాజ్యమునకు పాత్రుడు కాదని" చెప్పెను (లూకా 9:62).

"నీవు వెచ్చగానైనను చల్లగానైనను ఉండక నులివెచ్చనగా ఉన్నావు గనుక నేను నిన్ను నా నోటనుండి ఉమ్మివేయనుద్దేశించుచున్నాను" (ప్రకటన 3:16).

ఆదికాండము నుండి ప్రకటన గ్రంథమువరకు వున్న సవాలు ఒక్కటే, ఎవరి పక్షమున నుండాలో ఎంచుకో? సమర్పించుకో, బహిరంగముగా నీస్థానమును తెలియజేయి. నిన్ను నీవే ప్రకటించుకో.

**దానికి కారణములు?**

ఏపక్షమున నుండాలో తెలియజేయుటకు కొన్ని బలమైన కారణాలున్నాయి.

1. యదార్ధతవలన మనం ఏ పక్షమున నున్నామో తెలియజేయాలి. యేసు ప్రభువే రైటు - ఎవడు ఇద్దరు యజమానులకు దాసుడుగా ఉండనేరడు.
2. విధేయత మనలను బలవంతము చేయును. క్రీస్తు యొక్క బోధకు ఒకడు హృదయ పూర్వకముగా విధేయత చూపినప్పుడు పాప విముక్తుడై స్వతంత్రుడగును. మన జీవి తాంతము వరకు క్రీస్తుతో యుందు మని నిర్ధారించుకొనియుందుము. అందు నిమిత్తమై పరిశుద్ధులకు ఒక్కమారే అప్పగింపబడిన బోధకొరకు మనం పోరాడాలి.
3. ప్రేమ మనస్థానాన్ని ప్రకటింపజేయాలని బలవంతపెట్టును. "క్రీస్తు ప్రేమ మమ్మును బలవంతము చేయుచున్నది (2 కొరింథీ 5:14). సువార్తను సంపూర్తిగా పరిరక్షించుట కొరకు మనం సమర్పించుకోవాలి. ప్రేమలేకుండా ఒకడు ఇయ్యవచ్చునుగాని ఇయ్యకుండా ప్రేమచూపలేడు, దేవుడు మనలను ఎంతో ప్రేమించిన యెడల మనంకూడా మన జీవితాన్ని సమయాన్ని, ధనాన్ని తలాంతును, సమస్తాన్ని ఆయనకు యిస్తాము. అట్లుచేసినప్పుడు ఎవరిపక్షమున నున్నామో ఈ లోకము, దేవుడు కూడ ఎరుగును.

-టామ్ కెల్టాన్

**TIME IS**

Too slow for those who wait
Too swift for those who fear
Too long for those who grieve
Too short for those who rejoice
But for those who love the Lord
Time is Eternity !

# పౌలు యొక్క ఆత్మవిశ్వాసము
## (Confidence of Paul)

"నన్ను బలపరుచువానియందే నేను సమస్తమును చేయగలను" ఫిలిప్పి 4:13

"సువార్తను గూర్చి నేను సిగ్గుపడు వాడనుకాను, ఏలయనగా నమ్ము ప్రతివానికి రక్షణ కలుగ జేయుటకు అది దేవుని శక్తియైయున్నది" రోమా 1:16

"నన్ను బలపరచిన మన ప్రభువైన క్రీస్తు యేసుకు కృతజ్ఞుడనైయున్నాను". 1తిమోతి1:2

"నేను సువార్త పక్షమున వాదించుటకు నియమింప బడియున్నాను". ఫిలిప్పీ 1:17

"మంచిపోరాటము పోరాడితిని, నాపరుగు కడ ముట్టించితిని, విశ్వాసము కాపాడు కొంటిని". 2 తిమోతి 4:7

"సహోదరులారా, నేను నేటివరకు కేవలము మంచి మనస్సాక్షి గలవాడనై దేవుని యెదుట నడుచుకొంటిని". అపొ.కా. 23:1

"నావలననైనంత మట్టుకు రోమాలోని మీకును సువార్త ప్రకటించుటకు సిద్ధముగా యున్నాను". రోమా 1:15

"నేను నమ్మినవాని ఎరుగుదును గనుక సిగ్గుపడను; నేను ఆయనకు అప్పగించిన దానిని రాబోవుచున్న ఆదినము వరకు ఆయన కాపాడగలడని రూఢిగా నమ్ము కొనుచున్నాను". 2 తిమో 1:12

"నేనిప్పుడే పానార్పణముగ పోయబడుచున్నాను, నేను వెడలిపోవుకాలము సమీపమైయున్నది". 2తిమో 4:6

"దేవుడు మనకు శక్తియు ప్రేమయు ఇంద్రియనిగ్రహముగల ఆత్మనే యిచ్చెను గాని పిరికి తనముగల ఆత్మను ఇయ్యలేదు".

2 తిమో 1:7.

# యేసు మానేయలేదు
## ( JESUS DID NOT QUIT)

- *Raymond C.Kelcy*



పేతురు దుడుకువాడైనందునను, ఇస్కరి యోతు దొంగయైనందునను యేసు తన శిష్యులను కలసి కొనుటమాని వేయలేదు. తన సహోదరులు క్షమాగుణములేనివారును, కాఠిన్యముగల వారైనందున యేసు బోధించు టమానేయలేదు, సత్‌శీలుడుగ యుండక మాన లేదు. ఆయున యెదుట వ్యభి చారములో పట్టుబడ్డ స్త్రీ, పరిసయ్యులగుంపు, సంకుచిత భావము గల అపవిత్రాత్మగల వారున్నందున యేసు తన నాయకత్వపు బాధ్యత విసర్జించలేదు.

అంతావదులుకొనేలాగున నీవు శోధింప బడ్డావా? నీవు వదలేశావా? అయితే ఎందుకు మానేసావు? నీవు ఏకారణం చెప్పినా, యేసు కూడా దానినే చెప్పగలిగి యుండును. ఆయన నిరుత్సాహ పడాలంటే బోలెడు కారణాలు న్నాయి. ఆయన శిష్యులే నేర్చుకొనందంలో మందమతులు, ఆయన శత్రువులు ఆయనను నాశనం చేయడానికి కంకణం కట్టుకొన్నారు. అయినా, ఆయన ఆగిపోలేదు. "నేను నాతండ్రిపనుల మీద నుండవలెనని మీరెరుగరా?" అని ఆయన అన్నారు (లూకా 2:49).

ఈ లోకంలో ఆయన యాత్రముగియు సమయం వచ్చేసరికి, "చేయుటకు నీవు నాకిచ్చిన పని నేను సంపూర్ణముగా నెరవేర్చిభూమి మీద నేను నిన్ను మహిమ పరచితినియని" తండ్రియైన దేవునితో ఆయన పలికెను (యోహాను 17:4).

ఆయన పని మానివేయలేదు. దాన్ని ముగించారు.

నీ జీవితాంతమునకు వచ్చేసరికి, "దేవుడు నాకిచ్చిన పనిని నేను నెరవేర్చితినని చెప్ప గలవా?" లేదా, నేను ప్రారంభించాను గాని ముగించలేకపోయానని చెబుదువా? దేవుని న్యాయ సింహాసనము యెదుట నిలబడినేను చేయ లేని వాడనందువా?

అంతము వరకు సహించిన వానికే నిత్యజీవము వాగ్దానము చేయబడినది. (మత్త 10:22). నేను బాప్తిస్మము పొందితినని చెప్పడం కంటే, అటుతరువాత మరణమువరకు నమ్మకముగా కూడా జీవించినవాడనని తీర్పునాడు చెప్పగలిగితే ఆదరణ లభించును.

-రేమాండ్ కెల్సీ

# విశ్వాసుల యాజకత్వము
## (Priesthood of Believers)

David Deffenbaugh

"యేసు క్రీస్తుదారా దేవునికి అనుకూల ులగు ఆత్మ సంబంధమైన బలుల ర్పించుటకు పరిశుద్ధ యాజకులుగా ండునట్లును మీరు సజీవమైన రాళ్లవలె ండి ఆత్మ సంబంధమైన మందిరముగా ట్టబడుచున్నారు" (1పేతురు 2:5).

ప్రతిమతములోను యాజకులు, ూజకుల పాత్ర పోషించేవారు లేకపోలేదు. రు దేవునికి మానవునికి మధ్యవర్తులుగా ్యవహరిస్తారు, వారు తమ మతమును డుపుతారు. క్రైస్తవ్యములో ఇవ్విధమైన ూజకులులేరు. అంటే మానవుడు తమ ్వారా దేవుని యొద్దకు చేరుటకు లేక ర్పించబడే ప్రత్యేక యాజకధర్మము ందులో లేదు. ఏలయనగా ప్రతిక్రైస్తవుడు ుమయోచితమైన సహాయము కొరకు ృపపొందునట్లు ధైర్యముతో కృపాసన ునొద్దకు "చేరుకొనగలడు. అందు లననే క్రైస్తవులందరు యాజకులేయని తురు చెప్పుచున్నాడు. ఈ వాస్తవాన్ని తిక్రైస్తవుడు అర్థం చేసికొనాలి, ంగీకరించాలి.

యాజకునిగా క్రైస్తవుడు గొప్ప ఆధిక్యతను కలిగియున్నాడు. దేవుని సేవ నిమిత్తము అహరోను, అతని సంతతి ఏలాగు ప్రత్యేకింప బడిరో అలాగే క్రైస్తవుడును (నిర్గమ 28:1-2). హింసలు, బాధలు ఎదుర్కొను చున్న క్రైస్తవులకు పేతురు వ్రాసాడు (1 పేతురు 4:4;12-16). ఈలోకము క్రైస్తవులను ఎట్లు గుర్తించినా క్రైస్తవులు యాజకులు గనుకదేవుని దృష్టిలో వారు ప్రత్యేకస్థానమును పొందిన వారని పేతురు తెలియజేసెను.

ప్రతి ఆధిక్యతతోను బాధ్యతలు కూడ కలసి యుంటాయి. అహరోను అతని కుమారులు యాజకులుగా అభిషేకించ బడ్డారు (నిర్గమ 28:41). అంటే వారికొక ప్రత్యేక పని అప్పగించబడినదని యర్థము. అట్లే క్రైస్తవ యాజకుడు కూడాను. "యేసు క్రీస్తు ద్వారా దేవునికి అనుకూల ములగు ఆత్మ సంబంధమైన బలులు అర్పించుటకు" అని పేతురు చెప్పాడు. ఇది స్వల్ప బాధ్యతేమికాదు. క్రొత్త నిబంధనలో వేరొకచోటకూడ ఆత్మసంబంధ మైన బలులను గూర్చి చెప్పబడింది: " కాబట్టి ఆయన ద్వారా మనము దేవునికి ఎల్లప్పుడు

స్తుతియాగము చేయుటదము, ఉపకార ధర్మమును ఒప్పుకొనుచు జిహ్వా ఫలము అర్పించుదము. ఉపకార ధర్మమును చేయ మరచిపోకుడి, అట్టి యాగములు దేవుని కిష్టమైనవి" (హెబ్రీ 13:16). "కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించు కొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది" (రోమా 12:1). ఆరాధనలోను పరిచర్యలోను జీవితములోను యాజకులుగా క్రైస్తవులు దేవునికి ఆత్మీయ బలులు అర్పింతురు.

ఈ బలులు క్రీస్తు యేసు ద్వారా అర్పించబడాలని చెప్పబడుటలో గొప్ప ప్రాముఖ్యతయున్నది. యేసు ఆజ్ఞాపించిన దానితోను పౌలు బోధించిన దానితోను యిది ఏకీభవించుచున్నది (యోహాను 14:6; కొలస్స 3:17). క్రీస్తు ద్వారా అర్పించబడిన బలులు మాత్రమే అంగీకరించబడును. ఆ బలులు విశ్వాసముద్వారా (హెబ్రీ 11:6), ఆత్మతో సత్యముతో (యోహాను 4:23-24) ఆయన చిత్త ప్రకారము జరిగించవలెను (మత్తయి 7:21). దేవునికి అనుకూల ములగు బలులు అర్పించుట గొప్ప బాధ్యత. దానిని ఎన్నడుచులకనగా చూడరాదు.

యాజకత్వం అంటే గొప్ప ఆధిక్యత మాత్రమే కాదు, బాధ్యత కూడాను. ప్రతి క్రైస్తవుడు యాజకుడుగనుక, క్రైస్తవ్యం గొప్ప ఆధిక్యత గలది. అట్లేగొప్ప బాధ్యతకూడా కలది. సర్వశక్తుడైన దేవుని యెదుట తమస్థానమును క్రైస్తవులు ఎన్నడు నిర్లక్ష్యము చేయరాదు.

*- డేవిడ్ డిఫెన్‌బాగ్*

> **" మన ప్రధాన యాజకుడు మన బలహీనతల యందు మనతో సహాను భవము లేని వాడు కాడు గాని, సమస్త విషయములలోను మన వలెనే శోధింపబడినను, ఆయన పాపము లేని వాడుగా ఉండెను. గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయము కొరకు కృప పొందు నట్లు ధైర్యముతో కృపాసనము నొద్దకు చేరుదుము. "**
>
> **హెబ్రీ 4:15-16.**

# స్త్రీ యొక్క విలువ

## The Worth of a Woman Within Herself

Betty Burton Choate



"దేవుడైన యెహోవా ప్రతి భూ జంతువును ప్రతి ఆకాశ పక్షిని నేల నుండినిర్మించి ఆదామువాటికి ఏపేరుపెట్టునో చూచుటకు అతని యొద్దకు వాటిని రప్పించెను. జీవముగల ప్రతిదానికి ఆదాము ఏ పేరుపెట్టెనో ఆపేరు దానికి కలిగెను. అప్పుడు ఆదాము సమస్త పశువులకును ఆకాశ పక్షులకును సమస్త భూజంతువులకును పేరులు పెట్టెను. అయి నను ఆదాముకు సాటియైన సహాయము అతనికి దొరుకకపోయెను" (ఆది 2:19-20).

"మరియు దేవుడైన యెహోవా-నరుడు ఒంటరిగా నుండుట మంచిదికాదు; వానికి సాటియైన సహాయమును వానికొరకు చేయుదు నను కొనెను (ఆది 2:18).

''అప్పుడు దేవుడైన యెహోవా ఆదామునకు గాఢ నిద్రకలుగజేసి అతడు నిద్రించినప్పుడు అతని ప్రక్కటెముకలలో ఒకదానిని తీసి ఆచోటును మాంసముతో పూడ్చివేసెను. తరువాత దేవుడైన యెహోవా తాను ఆదాము నుండి తీసిన ప్రక్కటెముకను స్త్రీనిగా నిర్మించి ఆమెను ఆదామునొద్దకు తీసికొనివచ్చెను. అప్పుడు ఆదాము ఇట్ల నెను- నాయెముకలలో ఒక యెముక నా మాంసములో మాంసము. ఇది నరుని లోనుండి తీయబడెను గనుక నారి యన బడును" (ఆది 2:21-23).

"ఆదాము తన భార్యకు హవ్వ అని పేరు పెట్టెను; ఏలయనగా ఆమె జీవముగల ప్రతివానికి తల్లి" (ఆది 3:20).

మనము శతాబ్ధముల తరబడి వెనుకకు తిరిగి మొదటి దంపతులను ఒకసారి ఆలో చించ గలమా? వారి సంబంధమెట్లున్నది? ఆదాము యొక్క అవుసరములను తీర్చు నిమిత్తము స్త్రీ ఒక సేవకురాలు మాత్రమేనా? కొన్ని జనాంగములలో స్త్రీ యొక్క పాత్ర అట్లే యున్నది. అయితే దేవుడు దానిని అట్లు ఉద్దేశించెనా?

దేవుడు చేసిన సృష్టి అంతటిలో జీవముగల దానిలో నుండి ఏదైనా తీసికొని మరొక దాని సృష్టి జరిగించలేదు. గాని హవ్వమాత్రం సాటిలేనిది. మానవుని సృజించేటప్పుడు దేవుడు ''మన

స్వరూపమందు మనపోలిక చొప్పున నరులను చేయుదము" అని తలంచెను (ఆది 1:26). గనుక ఆదాము నేలమంటితో చేయబడెను గాని దేవుని స్వరూపమందు చేయుబడెను. మానవుడు జీవించు ఆత్మయగు నట్లు దేవుడతని నాసికారంధ్రములలో తన జీవపు ఊపిరిని ఊదెను.

గాని స్త్రీ అయితే మానవునిప్రక్కటెముక నుండి చేయబడెను. అందువలన సృష్టి యంతటిలోను ఆమె సాటిలేనిది: జీవించు ఆత్మగా దేవుని స్వరూపమందు చేయుబడింది, అయినను ఆదాముతో ఏకశరీరము గలది.

హవ్వయొక్క పాత్రయేమిటి? ఆమె పురుషునితో సాటియైనదని దేవుడు పలికెను. ఆమె ఆదాము యొక్క సంపూర్ణ తయై యుండెను. భౌతికంగా సంతానోత్పత్తి కొరకు సగం పురు షునిలోను సగం స్త్రీలోను దేవుడు ఎట్లు ఉంచెనో, అట్లే స్త్రీ పురుషులి ద్దరు అన్ని విషయములలో ఒండొరుల సంపూర్ణతయై యున్నారు. స్త్రీ యొక్క మృదుత్వము, గృహనిర్వాహక లక్షణములు పురుషుని బలముతోను, సంపాదన లక్షణములతోను చక్కగా మిళితమవుచున్నవి. పురుషుడు సమాజములో సంఘీభావము కొరకు పాటుపడ్తాడు; స్త్రీ బలమైన కుటుంబ బంధ ములను పెంపొరు చేస్తాది. భావపూరి తమైన కుటుంబాలు సమాజంలో ఏర్పడ తాయి. ఆత్మీయ విషయాల్లో ఆరాధనలో పురుషుడు నాయకత్వం వహిస్తాడు. స్త్రీ గృహంలో తన బిడ్డలకు దేవుని గూర్చి, భక్తి మర్యాదలను గూర్చి దినదినం నేర్పుతాది.

స్త్రీ పాత్రను వర్ణించుచు బైబిలు ఆమెను సహాయము సహాయకురాలు అని పిలిచింది. మానవుని సంపూర్ణునిగా చేయ శక్తిగలది గనుక, తనకు సాధ్యమైనంత మట్టుకు ఆమె పురుషునితో భాగస్వామి కావలెనని దేవుడు ఉద్దేశించెను. ఈ లక్షణములను స్త్రీలు నేడు కూడ అలవర్చుకొంటే అనేక కుటుంబ సమ స్యలు తలెత్తవు. మన గృహాలు దేవుడుద్దేశిం చినట్లు శాంతి స్థాపములై యుంటాయి.

అదే సమయమందుతాను దేవునితో ప్రత్యక్ష సంబంధముగలదై స్వతంత్ర ఆత్మయై యున్నట్లు హవ్వ కూడ గ్రహించు కొన్నది. ఆమె కయీనను కనినప్పుడు, "యెహోవా దయ వలన నేనొక మనుష్యుని సంపాదించు కొన్నాననెను" (ఆది 4:1). ఆమాటలలో అన్నికాలము లందుండు స్త్రీలందరికీ ఒకమాదిరి యున్నది. దేవుడే తన కొకబహు మానము (కుమారుని) యిచ్చెనని, దానిని తాను సంపాదించుకొనెనని ఆమె పలికింది. ఇచ్చేవానిలోను పుచ్చుకొనే వానిలోను ఒక గుర్తింపు వున్నది. దేవునితో తన సంబంధమును, ఆమెవిలువను హవ్వ గుర్తించింది. సరిగదా గృహనిర్మాణములోను, గృహములోను ఆమె పాత్రను గుర్తించింది. మన ఆది తల్లి నుండి నేటి స్త్రీలు నేర్చుకొని ఆమె మాదిరిననుసరించుట యుక్తము.

- బెట్టీ బర్టన్ ఛోట్

# శిశువు యొక్క సొగసు

## Beauty of a Child

*Frank Chesser*



శిశువు యొక్క మాధుర్యాన్ని అమాయకత్వాన్ని సొగసును ఎవరు వర్ణించగలరు? సూర్యాస్తమయంలో వెదజల్లబడు వినీలాకాశము కంటె శిశువు యొక్క సొగసు గొప్పది. ఉదయకాలపు మంచులో తడిసిన ఎర్రటి గులాబీపూవుకంటె శిశువు యొక్క సౌందర్యము గొప్పది.

యేసు చిన్నబిడ్డలను ప్రేమించారు. "చిన్న పిల్లలను ఆటంకపరచక వారిని నాయొద్దకు రానీయుడి; పరలోక రాజ్యము ఈ లాటివారిదని" ఆయన చెప్పెను (మత్త 19:14). యేసు చుట్టూ చిన్నపిల్లలు గుమిగూడి యుండుట చూడుము. నవ్వుతూ, ఆడుతూ, పాడుచు యున్నవారిని ఆయన కౌగలించు కొంటూ కనబడ్డారు.

చిన్నబిడ్డలతో దీవించబడిన గృహము ధన్యకరమైనది. వారి ఆటపాటలతో కూడిన సంతోషముతో ఇల్లంతా నిండి యుంటాది. పిల్లలను పెంచడంలో కొన్ని నిరాశపరచే క్షణాలుంటాయి. నిజమే. గాని వారుపెరిగి పెద్దవారైన తరువాత వారి జీవన విధానంలో మీ జీవితం ఫలిస్తాది. సమయం ఎంతో త్వరి తంగా గతించిపోతాది. వారు త్వరలో పెద్దవార వుతారు. ప్రాకుతూ, నడుస్తు పరుగెత్తుచు, స్కూలుకు వెళ్లుచు, కాలేజీ ముగించుకొంటు ఎంతో త్వరలో వారు పెద్దవారై తమ గూడును విడిచి పెడ్తారు. వాళ్ల ఆటవస్తువులు నేలమీద వుండవు, ఆడుకొందాం వస్తారా? అని అడుగరు. కాబట్టి ఈ రోజే వారికి మీ ప్రేమను, సమయాన్ని మీ తోడును ఇయ్యాలి. రేపటి వరకు కనిపెడితే ఆలస్య మైపోతాది.

ఈ జీవితం నేతగానివాడికంటె వడిగా గతించును, పువ్వు వికసించినట్లు పెరిగి వాడిపోవును. నీడ కనబడక పోవునట్లు నిలువక పారిపోవును (యోబు 7:6; 14:2). పసితనమనే వసంతము త్వరలో మగతనమనే వేసవికి నడిపించును. "బాలుడు క్షేమమేనా?" (2 రాజు 4:26). ప్రతి తలిదండ్రుల హృదయంలో ఈ ప్రశ్నకు జవాబు దాగియున్నది

\- ఫ్రేంక్ చెస్సర్.

# బాలుని క్రమశిక్షణ

## The Training of a Child

Joe Rowe

"బాలుడు నడువ వలసిన త్రోవను వానికి నేర్పుము. వాడు పెద్దవాడైనప్పుడు దానినుండి తొలగిపోడు" (సామె 22:6). యిది బరువైన బాధ్యతయని నేను భావిస్తాను. మీరు కూడ అట్లే భావించు దురని నా విశ్వాసము. ఈ బాధ్యత ఎంత గొప్పదంటే, దానిని మనం అనుదినం అనుసరించాలి, నెరవేర్చాలి. అట్లు చేయడంలో ఆనందమునను‌భవించాలి. పిల్లలకు సరియైన క్రమశిక్షణ నిచ్చుట వలన మన బిడ్డలు మంచి పౌరులుగ, ప్రేమించు భర్తగా, భార్యగ బాధ్యతగల వ్యక్తులుగ, జాగ్రత్తగల తలిదండ్రులుగ, మన ప్రభువుకు విధేయత చూపు సేవకులుగా యుందురు.

బాలుని కంట్రోలు చేయడం వేరు. క్రమశిక్షణ ద్వారా బాలుడు తనకు తానే కంట్రోలు చేసికొనడం వేరు. దానిని ప్రార్థన పూర్వకమైన పద్ధతిలో అమలు పర్చాలి. నీకుమారునిలో ఏయే లక్షణాలను నెలకొల్పాలని కోరుదువో వాటన్నిటి విషయంలో ముందు నీ జీవితంలో నీకు క్రమశిక్షణ యుండాలి. అప్పుడు మాత్రమే నీ బిడ్డల సుఖజీవితానికి అడ్డుగాయున్న వాటిని వారు తొలగించుకొనులాగున ఆత్మ నిగ్రహము, ఆశానిగ్రహము మొదలగు లక్షణాలను నీవు పెంపారు చేయగలవు. శ్రేష్టమైన సంగతులనే నీబిడ్డలు ఎంచుకొనే లాగున వారిని తయారు చేయలేనంతవరకు



ఆ క్రమశిక్షణ సంపూర్తి కాదు, మరియు వారు ఎంచుకొనిన వాటికి బాధ్యతను కూడా వారే అంగీకరించు లాగున శిక్షణ ఇయ్యాలి.

జ్ఞానముగల తండ్రి తన బిడ్డలు సరియైన రీతిగ ఆలోచించులాగున ప్రోత్సహిస్తాడు. వారి ఆలోచన సరళిని ఆరీతిలో నడిపిస్తాడు. బాలుడు క్రైస్తవ విలువలకు తగిన రీతిగా తనకు తానే ఆలోచించుకొనే స్థితికి వచ్చువరకు శిక్షణ సంపూర్తికాదు. బాలుడు నీతిగల నిర్ణయాలు గైకొని వాటి ప్రకారము జీవింప మొదలిడిన తరువాత తలిదండ్రులు వారి బాధ్యతను అతనికి అప్పగించిన వారవుతారు. బాలుడు వృద్ధుడైనను నీతిమార్గము నుండి తొలగిపోడు అనే నిర్ధారణ వారికుండును. తలిదండ్రులుగా యుండుట కంటే శ్రేష్టమైన దీవెన మరొకటి యుండదు.

- జో రోవే

# బిడ్డలు విధేయత

## Children and Obedience

*Milton Caraway*

మన ప్రభువు యువకులను గూర్చి వారి క్షేమమును గూర్చి ఎంతో ఆసక్తి గలిగి యున్నారు. లేఖనాల్లో యౌవనమును గూర్చి అంత ఎక్కువ చెప్పబడలేదని మనం ఒక్కోసారి అనుకోవచ్చునుగాని ఎఫెసీ 6:1-3, కొలస్స 3:20 లాంటి లేఖన భాగాలను చూచినప్పుడు పరిశుద్ధాత్ముడు యౌవన బిడ్డలను గూర్చి ఎంతో చెప్పినట్లు మనం గ్రహించుకోగలము: "పిల్ల లారా, ప్రభువునందు మీ తలిదండ్రులకు విధే యులైయుండుడి; ఇది ధర్మమే, నీకు మేలుకలుగునట్లు నీ తండ్రిని తల్లిని సన్మానింపుము, అప్పుడు నీవు భూమి మీద దీర్ఘాయుష్మంతుడవ గుదువు. ఇది వాగ్దాన ముతో కూడిన ఆజ్ఞలలో మొదటిది (ఎఫెసీ 6:1-3)". దీనిని పౌలుకు పరిశుద్ధాత్ముడు ఎందుకు బయలు పరచెను? అది మంచిది గనుక బయలుపరచెను! మనకు మేలుచేయని దానిని దేనిని దేవుడు మనపై బంధించరు. పిల్లలకు దేవుడే ఆజ్ఞయిస్తు ఒక వాగ్ధానాన్ని కూడా దానికి జతపర్చారు: "నీకు మేలు కలుగునట్లు నీ తండ్రిని తల్లిని సన్మానింపుము; అప్పుడు నీవు భూమిమీద దీర్ఘాయుష్మంతు దవగుదువు".

పిల్లలు రెండు ప్రాధమిక కారణాలను బట్టి తలిదండ్రులకు విధేయులై యుండాలని దేవుడు కోరుచున్నారు; మొదటిగా తలిదండ్రులు బిడ్డల యొక్క సంరక్షకులు, మార్గదర్శకులు. రెండవదిగా బిడ్డలయెడల తలిదండ్రులకున్న ప్రేమ.

ప్రభువునందున్న తలిదండ్రులు తమ పిల్లల క్షేమమును గూర్చి ఆసక్తి కలిగిన వారు. వారికేది శ్రేష్టమో దానినే తలిదండ్రులు కోరుదురు, పిల్లలకు తలిదండ్రులను దేవుడే యిచ్చారు. వారి వయస్సు, అనుభవము, జ్ఞానాన్ని బట్టి పిల్లలకేది శ్రేష్టమో తగురీతిగ తలిదండ్రులు నిర్ణయించగలరు. అందువలన పిల్లలు తలిదం డ్రులకు లోబడియుండాలని దేవుడు కోరు చున్నారు. తలిదండ్రులకు విధేయత చూపువాడు సంతోషముతో యుంటాడు. సమతుల్యంకలిగి యుంటాడు, నేటి జీవితం కొరకు భావిజీవితం కొరకు సరియైన రీతిలో సిద్ధపడి యుంటాడు. నిత్యత్వంలో ప్రవేశిస్తాడు.

దేవుడిచ్చిన ఈ ఆజ్ఞను పిల్లలు తలిదండ్రులు ఎట్లు నెరవేరుస్తారో దానిపై భావిగృహములు సంఘములు, సమాజ ములు, స్థానిక సార్వజనిక సంఘములు మనదేశములో ఆధారపడి యుంటాయి. ఎందువలనంటే నైతిక సద్వర్తనముగల గృహములుంటే, దేశము బాగుపడ్తాది. ఒక దానితో ఒకటి ముడివడియున్న ఆయన సృష్టిని గూర్చి దేవుడు గొప్ప ఆసక్తిని కలిగియున్నారు.

- మిల్టన్ కారవే

# Verse Search

**Supply the missing information from the gospel of John.**

1. In the beginning was the Word, and the Word was with God, and the Word was God. (verse) ________________.

2. **John 1:3.** _____ _______ were made through Him, and _______ _____ nothing ___ _____that ___ _____.

3. **John 1:14.** And the _____ became ______ and dwelt among us, and we beheld His glory, the glory as of ____ ______ ________ of the ________, ____ of _______ and _________.

4. **John 1:19,23.** Who cried in the wilderness? ________ ___ __________.

5. **John 1:34.** What did John call Christ? _____ _____ ____ _____.

6. _________ first found his own brother _________, and said to him, "We have found _____ _________ "(which is translated, _____ ________). **(John 1:41)**

7. _________(verse). The ______ was given through ________, but _______ and __________ came through ________ __________.

8. **John 1:4.** In Him was ________.

9. Name 5 men mentioned in John 1.

   1. __________________ (v. 6)  2. __________________ (v. 40)

   3. __________________ (v. 43)  4. __________________ (v. 45)

   5. __________________

10. **John 1:1,3.** Where was Jesus "in the beginning"? __________________

    Was He created? _____

    What was made through His power? _____ ___________

The Gospel of John

**Writer:** Through inspiration of the Holy Spirit, **John, the apostle,** the brother of James, beloved of the Lord, wrote the book.

**Time:** Late in the first century.

**Purpose:** "...these are written that you may believe that Jesus is the Christ, the Son of God, and that believing you may have life in His name." (John 20:21)

This rendering of the gospel was intended for all readers, not a particular group. Instead of emphasizing miracles and parables, the Holy Spirit directed John to cover some of Jesus' great spiritual discourses. ***[See inside of back cover for answers.]***

# మండుచున్న పొద

## The Burning Bush

*T. Pierce Brown*



నిర్గమకాండము 3వ అధ్యాయము లో మండు చున్న పొదలో నుండి దేవుడు మోషే కుదర్శన మివ్వడంమనం చూస్తాము. ఆపొద మండుచుండెను గాని కాలిపోలేదు. ఆ సంఘటన నుండి మోషే నేర్చుకొనిన దాని నంతటిని గూర్చిమనకు తెలియదు, గాని మనం కొన్ని పాఠాలు దానినుండి నేర్చుకొనవచ్చును.

మొదటిగా, మన దైనందిన జీవితసరళిలో దేవుని వాక్యమును వినడానికి సరిపడినంత ఆసక్తి ఆలోచన మనం కలిగి యుండాలి. అప్పుడు దేవుడు మోషేకప్పగిం చిన దాని కంటే ఎక్కువ పనిని దేవుడు మనకు కేటాయించినట్లు కనుగొన గలము. మోషే ఐగుప్తులో ఫరో రాజు యొక్క బానిసత్వములో యున్న ఇశ్రాయేలు ప్రజలను బానిసత్వమునుండి విడిపించాలి. మనం ఈ లోకమంతటిలోను పాపమునకు బానిసలైనవారి నివిడిపించాలి. అనేకులు మత్తయి 28:18 -20 రెండువేల సంవత్సరముల క్రితము చెప్ప బడిన మాటలే అని తలస్తారు. గాని నీవైతే ప్రక్కకు తిరిగి మండు చున్న పొదను గ్రహించు, ప్రభువు మాటలను ఆలకించు!

రెండదిగా, మనం ఆపనిలో ప్రవేశింప కముందు దేవుని యొక్క శక్తిని పవిత్రతను

గుర్తించాలి. "నీ పాదములనుండి నీ చెప్పులువిడువుము. నీవునిలిచియున్నస్థలము పరిశుద్ధస్థలము"(నిర్గ 3:5). "మిమ్మును పిలిచినవాడు పరిశుద్ధుడై యున్న ప్రకారము మీరును పరిశుద్ధులై యుండుడి" యని పేతురుచెప్పుచున్నాడు(1 పేతురు 1:16).

మనము ధైర్యముతో కృపాసనమునొద్దకు చేరుకొనుచున్నా మంటే దేవుని మనము భయముతోను వణకుతోను సేవించాలని యర్థము (హెబ్రీ 4:16; 12:28).

మన మాటలు చేష్టలు కూడ భక్తిని సూచిస్తాయి, భయ భక్తులు సృష్టిస్తాయని జ్ఞాపకముంచుకోవాలి. ప్రార్థన చేయుచున ప్పుడు మనం పలికే మాటలు, మన శరీరభంగిమ (సాగిలపడి, మోకాళ్లాని మొ॥నవి) భక్తి భావములు నెలకొల్పుతాయి. దేవుని యెడల భయంలేకపోతే భక్తి కూడా వుండదు. ఆయన మాటలకు లోబడకపోతే పాపము, అవిధేయతయే ఫలితము.

మూడవదిగా, పొదమండుచున్నదిగాని అదికాలిపోలేదని మోషే గుర్తించినప్పుడు దేవుడున్నచోట నిలకడ, శాశ్వతనిశ్చయత యున్నదని గుర్తించాడు. ప్రభుత్వములు అవినీతిని బట్టి కూలిపోతుంటాయి. అయితే మనము "నిశ్చలమైన రాజ్యమును పొంది యున్నాము" అని గ్రహించాలి (హెబ్రీ 12: 28) మిగతా పొదలన్నీ కాలిపోవు చుండగా, మోషేకు కాలిపోని మండుచున్న పొదయుండెను.

నాల్గవదిగా, చులకనగా కనబడుపొద లేక ఒక చేతికర్ర ద్వారా దేవుడు తన గొప్ప శక్తిని ప్రదర్శించగలడని మోషే ఎట్లు నేర్చుకొన్నాడో అట్లే మనము కూడా గ్రహించాలి. దేవుడు సూక్ష్మమైన సంగతుల నుండి ఆశ్చర్యకార్మములు చేయగలడు. అయిదు రొట్టెలు రెండు చిన్న చేపలుగల చిన్న వాడు, రెండు కాసులు మాత్రమే ఇయ్య గలిగియున్న బీద విధవరాలు, గాడిద దవడ యెముక మాత్రమే చేతపట్టుకొన్న బలవంతు డైన యొకడు, మరియు వడిసెల గులక రాళ్ళు గలిగిన యొకబాలుడు మొదలగు నవన్ని దేవుని ఆశ్చర్య కార్యములకు ఉదాహరణలే. నీవెక్కడయున్నావు? నీకున్న వాటిని, అవి స్వల్పమైనను సరే దేవునికి అప్పగిస్తే దేవుడు గొప్పకార్యములు చేయ గలడు.

అయిదవదిగా, మన బలహీనతలేమి యున్నను, క్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను నెరవేర్చక పోవడానికి వాటిని సాకులుగా వినియోగించ రాదు అని మనం నేర్చుకోవాలి. "వారు నామాట వినరు" "నేను నోటిమాంద్యము గలవాడను" "నాకుచేతకాదు" అనే సాకులు పనికిరావు, ఉండువాడన నబడువాడైన ఏదేవుడు మోషేను పంపెనో అదే దేవుడు "ఇదిగో యుగ సమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని" మనతో చెప్పుచున్నారు (మత్తయి 28:20). గనుక నీ చెప్పులు తొడుగుకో, నీ కర్రచేత బట్టుకో, బయలుదేరు!.

- టి. పియర్స్ బ్రౌన్.

# జన్మనిచ్చుటకు జన్మించాము
## Born to Reproduce
Lewis G. Hale

దేవుడు సమస్తాన్ని అద్భుత రీతిగా సృజించారు. దేవుడు అన్నిరకాల చెట్లు మొక్కలు వగయిరాలను చేసినప్పుడు వాటి విత్తనములతో చేసారు. ప్రతీది వాటి వాటి జాతి ప్రకారము అభివృద్ధి జెందాలని ఆయన నిర్ధేశించారు.

సృష్టింపబడిన ఈ జీవరాసులు వాటి జాతి ప్రకారము అభివృద్ధి చెందక **పోతే** అవి శాశ్వతంగా నిర్మూలమై (Extinct) పోతాయి. యిట్టిది సంభవించింది.

కొన్ని శతాబ్దా లుగా కొన్ని మతముల వారు బ్రహ్మచర్యమును బోధించారు, అమలు వర్చారు. అయితే ఒకవేళ మానవులంతా ఆ మతాలను అనుసరిస్తే ఈ పాటికి మానవజాతి అంతా నిర్మూలమై పోయి ఉండును.

ఇదే సూత్రము ఆత్మీయవిషయంలో కూడ సత్యమని నీవు ఎన్నడైనా ఆలోచించావా? మనము జన్మనిచ్చుటకు తిరిగి జన్మించాము! యితరులను రక్షించునట్లు మనం రక్షింపబడ్డాము. ఎవరైతే సువార్తను విశ్వసించి దానికి లోబడతారో వారు యితరులకు దానిని



బోధించుట ద్వారానే సువార్త వ్యాపిస్తాది మేలు సమకూడితే, దాన్ని గూర్చి తప్ప కుండా ఇతరులకు చెప్పుదుము గదా!.

శిశువు జన్మించినపుడు ప్రతి కుటుంబము లోను గొప్ప సంతోషము, ఆనందము నిండి యుండును. ఆలాగే ఒక పాపి దేవుని కుటుంబములో తిరిగి జన్మించినపుడు ఆయన ఆత్మీయ కుటుంబములో ఇంకెంత సంతోషము యుండునో ఆలోచించుకొనుము!.

- లూయిస్ జి.హేల్

# గొప్ప ఆజ్ఞ

## The Great Commission

Bill Keele

క్రీస్తు యిచ్చిన గొప్ప ఆజ్ఞను ఎందుకు అట్లు పిలవడం జరిగింది? దిగువ అంశములను గమనించుము:

మొదటిగా, పరము నుండి దేవుని కుమారుడు యేమి తీసికొని వచ్చినా అది గొప్పదే. మానవుడు ఈ భూమిపై సమయానికీ స్థలానికీ పరిమితి చేయబడ్డాడు, గాని పరలోకమునుండే ఈ గొప్ప ఆజ్ఞ వెలువడింది.

రెండవది. అది లోకమున కంతటకీ వర్తిం చును గనుక గొప్ప ఆజ్ఞయనబడింది. అందరికీ వర్తించే సంగతులు చాల తక్కువే. పురాతన గ్రీకు, రోమా ప్రజల దేవుళ్ళు ప్రాంతీయ దేవుళ్లే. భౌగోళికంగా సాంఘికంగా వాటి ప్రభావము సంకుచితమే. అయితే ఒక వర్తమానము సర్వజనాంగములకు, సర్వసృష్టికీ వర్తింప జేయబడుట గొప్పసంగతే!

మూడవదిగా, అది పాపక్షమాపణను, అపరాధ పరిహారార్థమును, పరలోకనిరీక్షణను అనుగ్రహించు చున్నది గనుక అది గొప్ప ఆజ్ఞ అనబడింది. ద్రవ్య లాభమును భౌతిక ఆరోగ్యమును అది వాగ్దానము చేయకపోయినను, అంతకంటే శ్రేష్టమైనదానిని అది యిచ్చు చున్నది. మానవుని ఆత్మకు పాపము నుండి నిత్య రక్షణను వాగ్దానము చేయుచున్నది.

నాల్గవదిగా, దానిని ప్రకటించుటకు దానికి లోబడుటకు సామన్య ప్రజలకే అప్పగించ బడినది గనుక అది గొప్ప ఆజ్ఞయైనది. అది విద్యావంతులకే, లేక విద్యలేనివారికే పరిమితం చేయడబడలేదు. జనాంగమును బట్టిగాని లింగభేదమును బట్టి గాని పరిమితం చేయ బడలేదు. ప్రతి క్రైస్తవుడు యితరులకు సువార్త బోధించే అవకాశము కల్పించుచున్నది గనుక అది గొప్ప ఆజ్ఞయైనది.

అది ఉన్న అధికారముల కంటే ఉత్కృష్టమైన అధికారము మీద ఆధారపడి యున్నది గనుక గొప్ప ఆజ్ఞయైయున్నది ఆజ్ఞను మత్తయి 28:18 లో యేసు క్రీస్తు ఆ యాజ్ఞను జారీచేయకముందు ఇహమందును పరమందును ఆయనకు సర్వాధికారమీయబడినదని చెప్పారు. ఆ మాటలు చెప్పి గొప్ప ఆజ్ఞను జారీ చేసారు.

ఈ రీతిగా మనం ఎన్నో సంగతులు చెప్పుకోవచ్చును. అయితే ఒక ప్రశ్న : గొప్ప ఆజ్ఞలో యున్న పాపక్షమాపణ తరుణాన్ని వినియోగించుకొన్న తరువాత, ఆ సువార్తను యితరులకు బోధించుటకు అది ప్రోత్సహించు చున్నది గనుక అది గొప్ప ఆజ్ఞయైనదా?.

-బిల్ కీల్

# సువార్తను గూర్చిన ఆసక్తి

## Evangelistic Fervor

**Tony W. Boyd**

యేసు నశించి పోయిన వారిని ప్రేమించారు. వారి రక్షణను ఎంత గాఢంగా కాంక్షించారంటే ఆయన పరలోకమును వీడి ఈ లోకంలో మానవునిగా జన్మించారు (ఫిలిప్పీ 2:1-11). పాపమునకు మరణశిక్ష విధించ బడాలని దేవుని శాసనము కోరుచున్నది (రోమా 6:23). యేసు తన్నుతాను సిలువపై అర్పించు కొని మన శిక్షను తానే భరించెను (హెబ్రీ 9:12-28). ఆయన "నశించిన దానిని వెదకి రక్షించుటకు" ఈ లోకమునకు వచ్చితినని తనపనిని గూర్చి చెప్పెను (లూకా 19:10) మానవుల రక్షణను కొనదానికి ఆయన ఈ లోకములో జన్మించెను, మరణించి తిరిగి లేచెను.

అపొ. పౌలు ఇట్లు చెప్పాడు: "నాకు బహు దుఃఖమును, నాహృదయములో మానని వేదన యుకలవు.. సాధ్యమైన యెడల దేహ సంబంధు లైన నా సహోదరుల కొరకు నేను క్రీస్తు నుండి వేరై శాపగ్రస్థుడనై యుండ గోరుదును" (రోమా 9:1-3). మరియు "సహోదరులారా, ఇశ్రాయేలీయులు రక్షణ పొందవలెనని నాహృదయాభిలాషయు, వారి విషయమై నేను దేవునికి చేయు ప్రార్థనయునై యున్నవి" (రోమా 10:1). పౌలు కేవలం కోరడం మాత్రమే కాదు, ఆభారాన్ని వ్యక్తిగతంగా తానే భరించాడు: "సువార్తను ప్రకటింపవలసిన భారము నామీద మోపడి యున్నది, అయ్యో నేను సువార్తను ప్రకటింపకపోయిన యెడల నాకు శ్రమ.... ఏ విధము చేతనైనను కొందరిని రక్షింపవలెనని అందరికి అన్ని విధముల వాడనై యున్నాను" (1 కొరింథీ 9:16-22). నేనైతే ప్రభువైన యేసునామము నిమిత్తము యెరూషలేములో బంధింపబడుటకు మాత్రమే గాక చనిపోవు టకును సిద్ధముగా ఉన్నానని అతడు చెప్పెను" (అపొ.కా. 23:13; 2 తిమోతి 4:6).

నిత్య జీవితం కొరకు ప్రతి క్రైస్తవుడు - పరలోకాన్ని అందించిన క్రీస్తుకు, పరలోక మార్గాన్ని బోధించి లిఖించిన అపొస్తలులకు ఋణపడియున్నాడు. పాపము వలన కలిగే భయంకర మరణాన్ని గూర్చి కూడ వారు మనలను హెచ్చరించారు. వారి జీవితాలను మనం అనుసరించుట ద్వారా వారి ఋణాన్ని మనం కొంత మట్టుకు తీర్చుకోగలం. మన చుట్టు యున్న వారిని ప్రేమిస్తు వారికి యేసును గూర్చి మనం బోధించాలి. అగ్నిలోనుండి లాగినట్టు కొందరిని రక్షించాలి. శరీర సంబంధమైన వారి అపవిత్ర ప్రవర్తనకు ఏమాత్రము ఒప్పుకొనక దానిని అసహ్యించు కొనుచు భయముతో వారిని కరుణించాలి (యూదా:3).


సువార్త బోధించు విషయంలో బహుశ మనలో ఎవరు ప్రాణాలు అర్పించవలసిన పనిరాదు. సువార్త కొరకు చెరసాలలో వేయబడే అవకాశములు కూడ మనకు బహు అరుదు. అయినను ప్రతివాడు పాపములోపడి నశించి పోవుచున్న వారిని ప్రేమించి వారికి యేసునందున్న రక్షణను గూర్చి బోధించాలి. నశించిన వారు రక్షింపబడాలనే కోరిక నీలో ఎంత బలముగా యున్నది?

- టోనీ డబ్ల్యు. బోయేడ్

# దేవుని శక్తి - మానవజ్ఞానము

***The Power of God Vs The Wisdom of Man***

Avon Malone



పాపములో యున్న మానవులను రక్షించడానికి పౌలు సువార్త ప్రకటించాడు (రోమా 1:16; 2 థెస్స 1:8,9; 1 కొరింథీ 9:16,22). మానవుని వేదాంతము, మానసిక శాస్త్రము, తత్సబంధమైన వైద్యము మొదలగు వాటికుండవలసిన స్థానమున్నది. అయితే ఆత్మను పాపమునుండి దాని అపరాధమునుండి రక్షించే శక్తి వాటిలో దేనిలోను లేదు. వాటిలో దేనిని పౌలు బోధించలేదు, అతడు సిలువలో మునిగిపోయాడు. ప్రకటించడం అతనికి ప్రాముఖ్యం దాని వర్తమానం అత్యవసరం. "సిలువ వేయ బడిన క్రీస్తును" అతడు ప్రకటించాడు. విశ్వాస సంబంధమైన గొప్ప క్రియయగు బాప్తిస్మము ముఖ్యమైనది. అది ఆయన మరణములోనికి పొందే బాప్తిస్మము (రోమా 6:3; అపొ.కా. 2:38; 22:16).

పాపులకు ప్రకటించినా, పరిశుద్ధులకు బోధించినా, పౌలు యొక్క వర్తమానము ఎల్లప్పుడు సిలువపైనే కేంద్రీకృతమయ్యేది. బల వంతుడైన సహోదరుడు బలహీనుడైన సహోదరుని అభ్యంతరపరచునేమోనని చింతిస్తు పౌలు ఆ బలహీనుని కొరకు కూడ క్రీస్తు చనిపోయెనని హెచ్చరించెను (1 కొరింథీ 8:11). లైంగిక సంబంధమైన అపవిత్రతను గూర్చి పౌలు క్రైస్తవులను హెచ్చరిస్తు "మీరు మీ సొత్తుకారు, విలువపెట్టి కొనబడిన వారు" అని వారికి జ్ఞాపకంచేసాడు(1కొరింథీ 6:19,20). క్రమశిక్షణను అమలు పర్చాలని చెబుతు, "మీరు పులిపిండి లేని వారు గనుక క్రొత్త ముద్ద అవుటకై ఆ పాతదైన పులిపిండిని తీసిపారవేయుడి. ఇంతేగాక క్రీస్తు అను మన పస్కా పశువు వధింపబడెను" యని చెప్పెను (1 కొరింథీ 5:7,8). "నా ప్రియులారా, విగ్రహారాధనకు దూరముగా పారి పొండి''యని వారిని హెచ్చరించాడు (1కొరింథీ 10:14). "మనము దీవించు ఆశీర్వచనపు పాత్రలోనిది త్రాగుట క్రీస్తు రక్తములో పాలుపుచ్చుకొనుటయే గదా?" యని అతడడుగుచున్నాడు (1 కొరింథీ 10 :16). క్రైస్తవుడు ప్రభురాత్రి భోజనములో పాలుపొందుట ద్వారా "ప్రభువు వచ్చువరకు ఆయన మరణమును ప్రచురించుచును'' (1కొరింథీ 11:26).

సిలువ వర్తమానము రక్షించునను గనుకను (1కొరింథీ 1:18), లేఖనములు దైవ ప్రేరితములు గనుకను (2తిమో 3:16), బోధకుడు లేఖనములను మాత్రమే అనుసరింప వలయును (2తిమో 4:2). ప్రకటిం చువాడు సిలువ వేయబడిన క్రీస్తును మాత్రమే ఎరిగియుండాలి. బోధించాలి. మరియు దైవ ప్రేరిత లేఖనములు మాత్రమే అతని ఆధారమై యుండాలి.

-ఏవన్ మెలోన్.


# సజీవ యాగములు
# Living Sacrifices

Wayne Barrier

సజీవ యాగములు అనే మాట వినే వరకి మన హృదయాల్లో రకరకాలు తలంపులు ఉద్భవిస్తాయి మత సంబంధ విషయాల్లో ఈ మార్గమును అపార్థము చేసికొనుటవలన కొన్ని అవివేక నమ్మకములేర్పడ్డాయి. క్రైస్తవుడు తన్ను తాను సజీవయాగముగా దేవుని కర్పించుకోవాలని బైబిలు బోధించుచున్నది.

రోమీయులకు వ్రాసిన పత్రిక 12:1-2లో అపొ. పౌలు, "సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించు కొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బ్రతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది. మీరు ఈ లోకమర్యాదను అనుసరింపక ఉత్తమమును, అనుకూలమును సంపూర్ణమునైయున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొను నట్లు మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి" యని చెప్పాడు.

క్రైస్తవుని నుండి ఎవ్విధమైన సమర్పణను దేవుడు కోరుచున్నారో ఈ లేఖన భాగము మనకు విశదపర్చుచున్నది. క్రైస్తవుడు సంపూర్ణముగా (శరీరము, మనస్సు ఆత్మ) దేవుని సేవకు సమర్పించుకోవాలి. అట్లు చేయుటలో ఈ లోకమును బట్టి గాక దేవుని



చిత్తమును బట్టి అంగీకరింపబడులాగున మనము రూపాంతరము పొందాలి. ఈ సజీవ యాగమును గూర్చిన సరియైన హెచ్చరికలు రోమా 12:2 నుండి 13:7 వరకు ఈయబడి యున్నవి. మొదటిగా, క్రైస్తవుడు తన్నుగూర్చి సరియైన అవగాహన కలిగి యుండాలి. (రోమా 12:3-8). ప్రతివాడు తన్ను ఎంచుకొనతగిన దానికంటె ఎక్కువగా ఎంచుకొనకూడదని చెప్పబడింది. స్వస్థబుద్ధి గలవాడగునట్లు తగు రీతిగా తన్ను తాను ఎంచుకొనవలెను. దేవుడు ఒక్కొక్కనికి కృపావరములననుగ్రహించి యు న్నారు. యితరుల వరములతో కలసి పని చేయుటవలన దేవుడు కోరునట్టి ఫలములు మనలో కనబడ్తాయి. క్రీస్తు యొక్క శరీరములో వివిధ అవయవములుగానున్న మనము ఎన్ని తలాంతులున్నా ఏకాకిగా దేవుని సంతోష పరచే లేము. అయితే కలిసి పనిచేయుటవలన దేవుని పని కార్యసాధకమగును.

రెండవదిగా, క్రైస్తవుడు సంఘములో యున్న సహోదరుల యెడలను, సమాజములో నున్నవారి యెడలను సరియైన స్వభావము కలిగియుండవలెను (రోమా 12:9-21). యితరుల యెడల మనకుండవలసిన లక్షణాలు యేమనగా: 1) నిష్కపటమైనప్రేమ 2) అవినీతిని ద్వేషించుట 3) సహోదర ప్రేమ 4) శ్రద్ధ 5) నిరీక్షణలో ఆనందము 6)శ్రమలలో సహనము 7) ఎడతెగని ప్రార్థన 8) అవసరములలో యున్న సహోదరులను ఆదుకొనుట 9) ఆతిథ్యము 10) క్షమా గుణము 11) వినయము 12)దయ 13)శాంతి స్వభావము 14) పగతీర్చుకొనే పని దేవునికే విడిచి పెట్టుట. ఈలక్షణములను అలవర్చు కొనడానికి గొప్పత్యాగం అవసరం

తరువాత మన త్యాగపూరిత జీవితంలో ప్రభుత్వము యెడల కూడ సరియైన స్వభావము నలవరుచుకోవాలి (రోమా 13:1-7). ప్రతి వాడును పై అధికారులకు లోబడియుండ వలెను; ఏలయనగా దేవుని వలన కలిగినది తప్ప మరి ఏ అధికారమును లేదు; ఉన్న అధికారములు దేవునివలననే నియమింపబడి యున్నవి" యని రోమా 13:1లో చెప్పబడినది. అధికారులు, ప్రభుత్వములు వగయిరా దేవుని వలననే నియమింపబడియున్నవి. మనం వారికి లోబడాలని దేవుని వాక్యం హెచ్చరించు చున్నది. క్రీస్తు రాజ్యము ఈ లోక సంబంధ మైనది కాదు. అది ముఖ్యముగా మానవుల ఆత్మీయావు సరములకు సంబంధించినది. మానవ ప్రభుత్వ ములు ఒక ప్రయోజనము కొరకు ఉన్నవి. మనం వారికిలోబడాలి. పన్నులు చెల్లించాలి. వారిని గౌరవించాలి. ఇందులో గొప్పత్యాగం కూడ ఇమిడి యుంటాది. మొదటి శతాబ్ధపు క్రైస్తవులు ఆనాటి ప్రభుత్వము చేతిలో హత్య చేయబడ్డారు. అట్టి ప్రభుత్వములపై దేవుడే చర్య తీసికొంటారు.

సువార్త అందరికీ వెదజల్లబడేలాగున మనం సజీవయాగంగా యుండాలి. మనం దేవుని వారము, ఆయన సేవకై వినియో గించబడాలి.

-వెయిన్ బేంయర్

# బుద్ధి పూర్వక పాపమా?

## Wilful Sin?

**Ray Hawk**

"మనము సత్యమును గూర్చిన అనుభవ జ్ఞాన ము పొందిన తరువాత బుద్ధిపూర్వక ముగా పాపము చేసిన యెడల పాపములకు బలి యిక ఉండదు" (హెబ్రీ 10:26).

బుద్ధిపూర్వకముగా పాపంచేయడం తీవ్రమైనది. పితరుల కాలములోను మోషే యుగములోను ఒక్క పాపమే మరణానికి గురిచేసింది (హెబ్రీ 2:14,15; 2 కొరింథీ 3:7,9). అయితే మానవుడు సువార్తకు లోబడినప్పుడు అతడు దాని భయం నుండి బయటపడ్డాడు (రోమా 8:1). అయితే ఈ వచనమును బట్టి కొన్ని అసత్య భావము లేర్పడ్డాయి. ఒకడు బుద్ధి పూర్వకముగా పాపము చేస్తే అతడు ఎంత ప్రయత్నం చేసినను క్షమాపణ పొందలేడని కొందరు చెబుతారు. ఈ అసత్య భావాన్ని బలపర్చు టకు గాను వారు ఈ లేఖన భాగాన్ని విని యోగిస్తారు; "ఒక పూట కూటి కొరకు తన జ్యేష్టత్వపు హక్కును అమ్మివేసిన ఏశావు వంటి భ్రష్టుడైనను, వ్యభిచారియైనను ఉండునేమో అనియు జాగ్రత్తగ చూచు కొనుడి. ఏశావు ఆ తరువాత ఆశీర్వాదము పొందగోరి కన్నీళ్లు విడుచుచు దాని కోస రము శ్రద్ధతో వెదకినను మారు మనస్సు పొందనవకాశము దొరుకక విసర్జింపబ డెనని మీరెరుగుదురు' (హెబ్రీ 12:16, 17).

ఏశావు తన జ్యేష్ఠత్వాన్ని అమ్మివేశాడు గనుక దాన్ని తిరిగి పొందలేక పోయాడు, ఇక అది తనదికాదు.

మనందరం బుద్ధిపూర్వకంగా పాపము చేసిన అపరాధులమే. బుద్ధి పూర్వకపాపము నకు మనకు క్షమాపణ దొరుకకపోతే, అట్టిపాపము లన్నియు క్షమాపణలేనివే (మత్త 12:32).

యూదా మతాన్ని విడనాడినవారు, పాపము లను తీసివేయలేని జంతుబలుల పద్ధతినుండి వైదొలిగారు (హెబ్రీ 10:4). వారు క్రీస్తు సువార్తకు లోబడ్డారు (రోమా 6:16-20). యేసు యొక్క రక్తము వారిని శుద్ధి చేసింది (హెబ్రీ 10:10-18). అయితే ఏ కారణము చేతనో వారు క్రీస్తు రక్తమును తిరస్కరించి, ఆ జంతుబలుల రక్తము దగ్గరకు తిరిగి వెళ్లారు. వారు క్రీస్తు దగ్గరకు తిరిగి వస్తేనే వారి పాపములు ఆయన రక్తము వలన క్షమించబడును.

ఎవడైనను బుద్ధిపూర్వకముగా ఏపాపము చేసినా, అతడు దానిని గూర్చి మారుమనస్సు పొందకుండా మరణిస్తే అది అతనిని శిక్షించును. ఎవడైనా బుద్ధి పూర్వ కముగా పాపములోనే కొనసాగితే వాడెట్లు క్షమించ బడ్తాడు? క్షమించబడలేదు. అతడు పాపము చేసినను మారు మనస్సుపొందితే క్షమించ బడునా? అవును. అతడు మారుమనస్సు పొంది, దానిని ఒప్పుకొన్నప్పుడు! (1 యోహాను 1:7-9)

-రే హాక్

# దేవుని ఎందుకు ఆరాధించాలి ?
# Why Worship God?

**కీర్తనలు 95**

**పరిచయము :**

మానవుడు ఆది నుండీ ఆరాధించేవాడే
ఆదాము హవ్వలు, కయీను హేబేలులు ఉదాహరణలు,
మనం దేవుని ఆరాధించాలని ఆజ్ఞాపింపబడితిమి
(ప్రకటన 22:9; అపో.కా. 14:15; యోహాను 9:31)
మూడు రకములైన ఆరాధనలను గూర్చి క్రొత్త నిబంధన చెప్పుచున్నది :

1. [illegible]ారాధన : మత్తయి 15:9
2. అజ్ఞానుని ఆరాధన : అపో.కా. 17:23
3. సత్యారాధన యోహాను : 4:24

**మనం దేవుని ఆరాధించడానికి 4 కారణాలు : కీర్తన 95**

**ఎ) ఆయన దేవతలందరికి పైన మహాత్యము గలవాడు : (95:3)**

1. ఆయన మానవుని కంటే ఉన్నతుడు
అపో.కా. 10:25,26,34,35; యెషయా 55:7-9
2. ఆయన దూతల కంటే ఉన్నతుడు. ప్రక 22:9
3. దేవుడొక్కడు మాత్రమే ఆరధనీయుడు.

**బి) ఆయన సమస్తానికి సృష్టికర్త (95:4-5)**

1. దేవుడు లోకాన్నంతటినీ సృజించెను(ఆది.కా. 1:2); (యోహాను 1:1-3).
2. దేవుడు ఈలోకాన్ని 6 రోజులలో సృజించెను (నిర్గ 20:11).
3. ఆయన సమస్తమును సృష్టించిన దేవుడు (ప్రక 4:11).
4. ఆయన అందరికి జీవమును ఊపిరిని సమస్తమును దయచేయువాడు
(అపో.కా. 17:25)
5. ఆయన నమ్మకమైన సృష్టికర్త (1పేతురు 4:19).

**సి) ఆయన మంచి కాపరి (95:6-7)**

1. యెహోవా నాకాపరి (కీర్తన 23).
2. ఆయన మంచి గొర్రెల గొప్పకాపరి యని వర్ణించబడెను (యోహాను 10:1-18)
3. ఆయన గొర్రెల కాపరి యని చెప్పబడెను (హెబ్రీ 13:20).
4. ఆయన మన ఆత్మల కాపరి, అధ్యక్షుడు (1పేతురు 2:25).

**డి) దేవుని వాక్యమును నిర్లక్ష్యము చేసినందున ఒక తరము వారంతా కానాను కోల్పోయిరి (95:8-11).**

1. యూదులు అరణ్యములో 40 సంవత్సరములు ప్రయాణము చేసిరి. మొదట బయలు దేరిన వారిలో ఇద్దరు తప్ప అందరు మరణించిరి.
2. సంఖ్యాకాండము 14:29-34 చదువుము
3. దీనిని పౌలు మనకొక ఉదాహరణగా చూపించెను (1కొరింథీ 10:1-12).

**ముగింపు :**

పైన చెప్పబడిన కారణములను బట్టి మనందరం యెహోవా దేవుని ఆరాధింప బాధ్యులం.
ఆయనను విడిచి పెట్టి వేరే దేవుండ్లను, దేవతలను ఆరాధింపరాదు.
ఆయనే నిజదేవుడు.

- మేక్స్ పేటర్సన్

# యేసు ఏడ్చెను
# Jesus Wept

J.C.Choate

**పరిచయము:**

1. బైబిలులో యున్న అతి చిన్న వచనమును గూర్చి మనందరం ఎరిగి యున్నాము "యేసు ఏడ్చెను" (యోహాను 11: 35 )
2. ఏడ్చుట బలహీనతకు గుర్తుకాదు.
3. ఏడ్చుటలో చాల సంగతులు ఇమిడి యున్నాయి.
   a. ఆ వ్యక్తి భావ పూరితడు.
   b. గంభీరముగా దు:ఖించువాడు.
   c. బాధ నొందు చున్నాడు.
   d. దు:ఖములో యున్నాడు.
   e. వ్యక్తి గత ఆందోళన
   f. ఆత్మవిశ్వాసము
   g. జాలి
   h. నిష్కాపట్యము

**వర్ణనీయాంశము:**

1. యేసు ఒక వ్యక్తిని గూర్చి ఏడ్చారు (యోహాను 11: 1-46)
2. యేసు ఒక పట్టణాన్ని గూర్చి దుఃఖించారు (మత్తయి 23: 37; లూకా 13:34; 19:41-48).
3. యేసు ఒక జనాంగాన్ని గూర్చి దుఃఖించారు (లూకా 7:31-35; యెహాను 1:11)
4. యేసు ఈలోకాన్ని గూర్చి చింతించారు (మత్తయి 23:36-46; లూకా 23:46; 1పేతురు 2:21; 3: 14-18

**ముగింపు:**

1. యేసు మనలో ప్రతి వ్యక్తిని గూర్చి ఆసక్తి కలిగి యున్నారు
2. తన స్వకీయులే ఆయనను తిరస్కరించుటయే గాక ఆయనను సిలువ కూడా వేసారు. యిది మిక్కిలి బాధకరము.
3. ఈలోకం అంతా పాపములో బడి నశించుపోవు చున్నదని ఆయన బహుగా దు:ఖించారు. దీనిని రక్షించుటకే ఈలోకానికి ఆయన వచ్చారు.
4. సర్వ సృష్టికి సువార్తను ప్రకటించుడి యనే ఆజ్ఞను మనం పాటించుక పోతే ఆయన ఎంత దుఃఖించునో ఆలోచించు.
5. మనందరం ఆయనకు సమర్పించుకొని, ఆయన దు:ఖమునకు కారకులము కాకుందునట్లు దేవుడు మనకు సహాయం చేయును గాక !

జె. సి. ఛోట్.

# IF

If Christ is the Door, you are the doorkeeper to open or close it for others.

If He is the Light of the world, you are the bearer of that light to the end of the earth.

If He is the Vine, you are the fruit-bearing branch that draws life from that vine.

If He is the Bread of life, you are to break it to feed those who hunger.

If He is Truth, you are the truth-bearer, the interpreter of the truth.

If He is the Bright and Morning Star, you are to brush aside the clouds that veil His beauty from the world, that humanity may see and live forever.

Oh glorious truth, that We are an indispensable part of the great plan and program of the Father.

## WHO SHOULD READ THE BIBLE?

**The young:** to learn how to live.
**The old:** to know how to die.
**The ignorant:** for wisdom.
**The learned:** for humility.
**The rich:** for compassion.
**The poor:** for comfort.
**The dreamer:** for enchantment.
**The practical:** for counsel.
**The weak:** for strength.
**The strong:** for direction.
**The haughty:** for warning.
**The humble:** for exaltation.
**The troubled:** for peace.
**The weary:** for rest.
**The sinner:** for salvation.
**The doubting:** for assurance.
**All Christians:** for guidance.

***"Thy word is a lamp unto my feet, and a light unto my path."***

***(Psalm 119:105)***

# HEAR THE VOICE OF TRUTH ON RADIO SRILANKA

| | | |
|---|---|---|
| TELUGU | : | Sunday, Monday, Wednesday & Thursday, **2:00 P.M. - 2:15 P.M.** |
| T.V. | : | Every Saturday 6:30 a.m. on Teja Channel.<br>Every Tuesday at 6:30 a.m. on MAA Channel<br>Speaker : **Joshua Gootam,**<br>P.O.Box 80, **Kakinada**-533001. |
| HINDI | : | Sunday 6:45 p.m. 7:00 p.m. and<br>Thursday, 6:45 p.m. 7:00 p.m. |
| T.V. | : | Every Sunday at 6:30 a.m. on ETC Channel<br>Speaker: **Sunny David,** P.O.Box 3815,<br>New Delhi-110049. |
| TAMIL | : | Monday, Tuesday, Wednesday, Thursday and Friday 5:30 p.m. to 5:45 p.m.<br>Speaker: **P.R. Swamy,**<br>P.O. Box 8405, Bangalore-560084. |
| MALAYALAM | : | Friday, 3:45 p.m.. - 4.00 p.m.<br>Speaker : **P.K. Varghese,** P.O.Box 5540<br>Thrivandrum-695043 (Kerala). |


Please write to these addresses for Bible correspondence courses, Magazines, and other Christian literature in your language.

*ALL OF THESE PROGRAMMES ARE SPONSORED BY CHURCHES OF CHRIST*

- Second Printing

## ANSWERS TO PUZZLES

### The Book of Matthew for adults



### Who Am I?

(from page 55)



Aquila

### *Verse Search* (from page 80)

1. John 1:1.
2. All things; without Him; was made; was made.
3. Word; flesh; the only Begotten; Father; full; grace; truth.
4. John the Baptist.
5. The Son of God.
6. Simon; The Messiah; the Christ.
7. John 1:17; law; Moses; grace; truth; Jesus Christ.
8. Life.
9. John the Baptist; Andrew; Simon Peter; Philip; Nathanael.
10. With God; No; by Him all things were made.

### The Bible

- God inspired about 40 men to pen the words of the Bible.
- They wrote during a period of about 1500 years.
- Many of these men never met each other, and did not have access to all of the other writings.
- 66 individual books or "letters" were compiled to form the entire text of Holy Scripture.
- The Bible is divided into two main portions: the Old Testament and the New Testament.
- The New Testament is the binding law for the world today.